బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

క్రమశిక్షణకు మారుపేరు రామోజీరావు

సిసిఎస్‌లో 12 మంది సిఐలపై బదిలీ వేటు

హైదరాబాద్‌లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు లోపలి పేజీల్లో...

సంపుటి 27, సంచిక: 03 | సోమవారం | 17-06-2024 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

'నీట్' మోసాలపై నోరు మెదపరేం?

24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

మోసాలపై దర్యాప్తునకు ఆదేశాలివ్వరెందుకు?

కేంద్రాన్ని నిలదీసిన విపక్షాలు

సుప్రీం పర్యవేక్షణలో విచారణకు డిమాండ్

న్యూఢిల్లీ: నీట్ పరీక్షలో అక్రమాలు దుమారం రేపాయి. వైద్య విద్యలో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్షలో అక్రమాపై విచారణ జరిపించకుండా, సమర్థించుకునేందుకు కేంద్రం యత్నిస్తోందని ప్రతిపక్షాలు విమర్శించాయి. నీట్ మోసాపై ప్రధాని మౌనం వీడాలని, సుప్రీం పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశాయి. నీట్ పరీక్షను సమర్థించుకునేందుకు ప్రయత్నాలను మానుకోవాలని కాంగ్రెస్, డీఎంకే, ఆర్‌ఎల్‌డీ సహా విపక్ష పార్టీలు సూచించాయి. పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విఫలమైందని విమర్శించాయి. ఈ పరీక్ష నిర్వహణలో లోపాలపై విద్యార్థి సంఘాలు దేశవ్యాప్త ఆందోళనకు దిగిన విషయం విదితమే. ఇది నీట్ కాదు చీట్ (మోసం) అంటూ కాంగ్రెస్ దుయ్యబట్టింది. నీట్ అక్రమాలపై సుప్రీం పర్యవేక్షణలో విచారణకు తరువాయి 2లో

టిడిపి పోటీ చేస్తే 'ఇండియా' మద్దతు

లోక్‌సభ స్పీకర్ ఎన్నికపై సంజయ్ రౌత్

ముంబై/పాట్నా : లోక్‌సభ స్పీకర్ ఎన్నికకు అధికార మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ (టిడిపి) అభ్యర్థిని నిలబెడితే, ప్రతిపక్ష ఇండియా ఐక్య సంఘటనలోని భాగస్వాములందరూ ఆ పార్టీకి మద్దతునిచ్చేలా చూస్తారని శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ ఆదివారం అన్నారు. ఇక్కడ విలేకరులతో మాట్లాడిన రౌత్, లోక్‌సభ స్పీకర్ ఎన్నిక కీలకం కానుండగా, బిజెపికి ఆ పదవి వస్తే, అది ప్రభుత్వ మద్దతు ఉన్న టిడిపి, జెడి(యు) వంటి పార్టీలు, చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరి వంటి రాజకీయ పార్టీలను విచ్ఛిన్నం చేస్తుందని పేర్కొన్నారు. 'తమకు మద్దతిచ్చే ప్రజలకు బిజెపి ద్రోహం చేస్తుందన్న అనుభవం మాకు ఉంది' అని తరువాయి 2లో

కొత్త స్పీకర్‌ను నిర్ణయించేది నేను కాదు : ఓం బిర్లా

న్యూఢిల్లీ : కొత్తగా కొలువుదీరనున్న 18వ లోక్‌సభకు స్పీకర్ ఎవరో నిర్ణయించేది తాను కాదని 17వ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అన్నారు. లోక్‌సభ నూతన స్పీకర్‌గా, డిప్యూటీ స్పీకర్‌గా ఎవరిని నియమించబోతున్నారన్న మీడియా ప్రశ్నకు ఓం బిర్లా పైవిధంగా సమాధానం ఇచ్చారు. స్పీకర్ నియామకానికి, డిప్యూటీ స్పీకర్ నియమకానికి సంబంధించి అన్ని నిర్ణయాలు తీసుకునేది రాజకీయ పార్టీలని, ఆ నిర్ణయాలు తాను తీసుకునేవి కావని ఓం బిర్లా చెప్పారు.

ఇవిఎంలు హ్యాక్ చేసే ప్రమాదం

'ఎక్స్' అకౌంట్ వేదికగా ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు

హ్యాక్ చేయడం అసంభవం : కేంద్ర మాజీమంత్రి రాజీవ్ చంద్రశేఖర్

ఇవిఎంలు బ్లాక్‌బాక్స్‌లుగా మారాయి : 'ఎక్స్' వేదికగా రాహుల్ స్పందన

న్యూఢిల్లీ : ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఇవిఎం)ల వినియోగం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇవిఎంలను హ్యాకింగ్ చేసే ప్రమాదం ఉందని, వాటి స్థానంలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని తిరిగి తీసుకురావాలని సాంకేతిక దిగ్గజం, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తన 'ఎక్స్' అకౌంట్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిని కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఖండించారు. ఇవిఎంలను హ్యాక్ చేయడం అసంభవమని అన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కూడా ఇవిఎంలపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారత్‌లో తరువాయి 2లో

ముంబైలో మొబైల్ ఫోన్‌తో తెరుచుకున్న ఇవిఎం?

48 ఓట్లతో గెలిచిన ఎంపి బామ్మర్థిపై కేసు

వాయువ్య ముంబై లోక్‌సభ స్థానం నుండి దేశంలోనే అతి తక్కువగా 48 ఓట్ల మెజారిటీతో శివసేన ఎంపి రవీంద్ర వాయ్‌కర్ సాధించిన విజయం వివాదాస్పదంగా మారింది. జూన్ 4న కౌంటింగ్ జరుగుతున్న సమయంలో ఆయన బావమరిది మంగేశ్ పండిల్కర్ తన మొబైల్ ఫోన్ సాయంతో ఒటిపి జనరేట్ చేసి, ఇవిఎం తెరిచాడని ఒక పత్రికలో సంచలన కథనం ప్రచురితమైంది. అప్పటి వరకు ప్రత్యర్థి ఆధిక్యంలోఉండగా, మొబైల్‌తో ఇవిఎం తెరిచాక ఫలితం తారుమారైందని అందులో పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా కౌంటింగ్ కేంద్రంలో మొబైల్ ఫోన్ తీసుకురావడంపై రవీంద్ర వాయ్‌కర్‌పై పోలీసులు కేసు బుక్ చేశారు. మంగేశ్ పాండికర్ మొబైల్ ఫోన్‌ను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పోలీసులు పంపించారు.

'నీట్' పరీక్షలపై సమగ్ర విచారణ చేపట్టండి

ఎన్‌డిఎ ప్రభుత్వానికి కెటిఆర్ లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్

నీట్ యూజీ పరీక్షల వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టి, వెంటనే బాధ్యులను శిక్షించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని,కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మేరకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి కెటిఆర్ ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఒక వైపు గ్రేస్ మార్కుల గందరగోళం, మరోవైపు పేపర్ తరువాయి 2లో

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి భారతీయ రైల్వేలు

ప్రజాపక్షం / హైదరాబాద్

భారతీయ రైల్వేలు అత్యధిక మంది ప్రజా సేవా కార్యక్రమంలో పాల్గొన్నందుకు గాను ప్రఖ్యాత లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి తమ పేరును నమోదు చేసుకున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ 26 ఫిబ్రవరి 2024న ఒక కార్యక్రమాన్ని నిర్వహించగా 2,140 ప్రదేశాలలో మొత్తం 40,19,516 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం రోడ్ ఓవర్ , రోడ్ అండర్ రైల్వే వంతెనల ప్రారంభోత్సవంతో పాటు రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ప్రధాని మోడీ చేత పునాది రాళ్లను వేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ రైల్వేలు చేసిన ఉన్నత కృషికి గుర్తింపుగా ప్రఖ్యాత లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరును భారతీయ రైల్వే శాఖ నమోదు చేసుకో గలిగింది.

న్యాయ సలహాతో ముందుకు ...

అంతరాష్ట్ర నదీజలాల సమస్యపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ -II ముందుకు మరోసారి వెళ్దామని సూచన

ప్రజాపక్షం / హైదరాబాద్

కృష్ణా బేసిన్ పై న్యాయ సలహా తీసుకుని అంతరాష్ట్ర జల వివాదాల విషయంలో ముందుకెళ్దామని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. అంతరాష్ట్ర నదీ జలాల వివాదం విషయంలో తెలంగాణకు ఇప్పటికీ అన్యాయం జరుగుతోందని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జల వివాదాల తరువాయి 8లో

కరెంటుపై గ్రామ సభలు కక్ష సాధింపు కాదు

మాజీమంత్రి కోరిక మేరకే న్యాయ విచారణ

రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

ఖమ్మం పర్యటనలో మల్లు భట్టివిక్రమార్క

ప్రజాపక్షం/ ఖమ్మం

విద్యుత్ సరఫరా అంశాలకు సంబంధించి వివరాలు తెలుసుకునేందుకు గ్రామ స్థాయి సభలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోళ్లు ఇతర అంశాలకు సంబంధించి న్యాయ విచారణ కక్ష సాధింపు కాదని గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి అసెంబ్లీలో కోరిన మేరకే న్యాయ విచారణకు ఆదేశించామని ఆయన తెలిపారు. ఆదివారం భట్టి విక్రమార్క ఖమ్మంజిల్లా బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో లోపం ఉంటే 1912 నెంబరుకు ఉచితంగా ఫోన్ తరువాయి 8లో

సంక్షేమ శాఖ పోస్టులకు 24 నుంచి పరీక్షలు

షెడ్యూల్ విడుదల చేసిన టిజిపిఎస్‌సి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని గురుకులాల్లో పలు పోస్టుల భర్తీకి టిజిపిఎస్‌సి పరీక్షల షెడ్యూల్‌ను ఆదివారం విడుదల చేసింది. ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మహిళా శిశు సంక్షేమ శాఖల పరిధిలోని వసతి గృహాల్లో 581 పోస్టులకు ఈ నెల 24 నుంచి 29 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రెండు సెషన్లచొప్పున ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు పరీక్షలను నిర్వహించనున్నారు.ఈ మేరకు ఈ మేరకు టిజిపిఎస్‌సి కార్యదర్శి డాక్టర్ ఇ. నవీన్ నికోలాస్ ఆదివారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. అభ్యర్థులు మూడు నెలల లోపు దిగిన ఫోటోను హాల్‌టికెట్‌పైన జతపర్చాలని టిజిపిఎస్‌సి సూచించింది. అలాగే తమ వెంట ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఓరిజినల్ గుర్తింపు కార్డును(పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్, ఓటర్, ఆధార్ కార్డ్,ప్రభుత్వ ఉద్యోగులైతే గుర్తింపు కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్) తెచ్చుకోవాలని స్పష్టం చేసింది. అభ్యర్థులు పరీక్షకు మూడు రోజులముందు వెబ్ సైట్ నుంచి హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. పిల్లల సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టులకు 2022 డిసెంబర్లో నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. కంప్యూటర్ ఆధారిత (సిఆర్‌బిటి)విధానంలో పరీక్షలను నిర్వహించనున్నారు. గిరిజన సంక్షేమ వసతిగృహ అధికారులు గ్రేడ్1,గ్రేడ్2 , ఎస్‌సిసంక్షేమ వసతి గృహ అధికారులు గ్రేడ్2 (మహిళ),గ్రేడ్2 (పురుషులు),బిసి సంక్షేమ వసతి గృహ అధికారులు గ్రేడ్2, దివ్యాంగుల సంక్షేమశాఖలో వార్డెన్ గ్రేడ్ 1, గ్రేడ్ 2,దివ్యాంగుల సంక్షేమశాఖలో మాట్రన్ గ్రేడ్1, మాట్రన్ గ్రేడ్2,చిన్నారుల సంరక్షణ గృహాల్లో లేడీ సూపరింటెండెంట్లు మొత్తం కలిపి 581 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు.

పరీక్ష షెడ్యూల్ : ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 10గంటల నుంచి 12:30గంటల వరకు పేపర్ 1 జనరల్ స్టడీస్, మధ్యాహ్నం 2:30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పేపర్2 ఎడ్యుకేషన్ (బ్యాచిలర్ ఇన్ ఎడ్యుకేషన్ లెవెల్) పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఈ నెల 29న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు పేపర్ 1 జనరల్ స్టడీస్, మధ్యాహ్నం 2:30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పేపర్ 2 ఎడ్యుకేషన్ (బ్యాచిలర్ ఇన్ ఎడ్యుకేషన్ లెవెల్)/డిప్లోమా ఇన్ స్పెషల్ ఎడ్యుకేషన్ లెవెల్) ఉంటుంది.



ఇజ్రాయెల్‌కు ఎదురుదెబ్బ

దక్షిణ గాజాలో 8 మంది ఇజ్రాయెల్ సైనికుల హతం ఇజ్రాయిల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రఫా మీదుగా ఇజ్రాయిల్ సైన్యం ప్రయాణం చేస్తున్న మిలిటరీ వాహనాలపై రాకెట్ ప్రొపెల్డ్ గ్రేనేడ్‌లను హమస్ బలగాలు పేల్చాయి. దక్షిణ గాజాలో నెలు తరబడి ఆక్రమణకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ సైన్యంపై అత్యంత భారీ దాడి ఇదేనని భావిస్తున్నారు. 'శత్రువు వాహనాలపై తమ సైన్యం క్లిష్టమైన ఆంబుష్ దాడులకు పాల్పడిందని హమాస్ ఆర్మీ విభాగం కాస్సం బ్రిగేడ్స్ తెలియజేసింది. ఇజ్రాయిల్ సైనికులు ప్రయాణం చేస్తున్న మిలిటరీ బుల్డోజర్‌పై తమ సాయుధ బలగాలు యాసిన్ 105 ఆర్‌పిబి లను పేల్చిందని, ఇందులో అనేక మంది ఇజ్రాయిలీ సైనికులు గాయపడ్డారని తెలిపింది. వారిని కాపాడేందుకు వచ్చిన మరొక ఇజ్రాయిలీ వాహనంపై కూడా దాడి చేయడంతో అందులో ఉన్న వారంతా చనిపోయారని చెప్పింది. అయితే ఇజ్రాయిల్ మాత్రం దక్షిణ గాజాలో ఎనిమిది మంది తమ సైనికులు మరణించారని ధృవీకరించింది. ఇటీవల కాలంలో ఇంత మంది ఇజ్రాయెల్ సైనికులపై జరిగిన అత్యంత భారీ దాడి. శనివారం నాడు దక్షిణ నగరంలోని రఫాలోని తల్ అల్ సుల్తాన్ ప్రాంతంలో ఉదయం ఐదు గంటల సమయంలో ఈ పేలుడు సంభవించింది. ఇది హమాస్ ఏర్పాటు చేసిన పేలుడు ద్వారానైనా లేదా యాంటీ ట్యాంక్ మిస్సైల్ ద్వారానైనా జరిగి ఉండొచ్చని ఇజ్రాయిల్ మిలిటరీ అధికార ప్రతినిధి రేర్ అడ్మిన్ డేనియల్ హగారి తెలిపారు. రఫా సైన్యాన్ని ఓడించడమే తమ లక్ష్యమని, అత్యంత కృత నిశ్చయతంతో ఈ పని చేస్తున్నామని చెప్పారు.

జనవరి మాసంలో గాజాలో పాలస్తీనా సాయుధులు జరిపిన కాల్పుల్లో 21 మంది ఇజ్రాయిల్ బలగాలు హతమయ్యాయి. ఆ తరువాత ఇంత పెద్ద సంఖ్యలో వారి సైన్యం చనిపోవడం ఇదే. గత అక్టోబర్ 27 నుండి గాజాపై జరుపుతున్న దాడుల్లో 37,296 పాలస్తీనీయులు మరణించగా, 307 మంది ఇజ్రాయిల్ సైనికులు హతమయ్యారు. కాగా శనివారం నాడు ఇజ్రాయిల్ సైన్యం దాడిలో కనీసం 19 మంది పాలస్తీనా వాసులు హతమయ్యారు.

హౌతీల రాడార్‌లను ధ్వంసం చేసిన అమెరికా

ఎర్రసముద్రంలో యెమెన్‌కు చెందిన హైతీ తిరుగుబాటుదారులు లక్ష్యంగా అమెరికా వరుస దాడులను ప్రారంభించింది. శనివారం తెల్లవారుజామున అమెరికా మర్చెంట్ నావికుడు కనపడకుండపోయిన తరువాత ఈ దాడులు మొదలు పెట్టింది. గాజాపై ఇజ్రాయిల్, హమాస్ యుద్ధాన్ని నిలిపివేయాలంటూ హైతీ తిరుగుబాటుదారులు ఇటీవల అమెరికా నౌకలపై దాడులు జరుపుతున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అమెరికన్ నేవీ ఎదుర్కొంటున్న తీవ్రమైన పోరు ఇదేనని ఆ దేశవర్గాలు చెబుతున్నాయి. అమెరికా దాడులలో హైతీల నియంత్రిత ప్రాంతంలోని ఏడు రాడార్‌లు ధ్వంసం అయ్యాయి. అయితే, దాడుల ఏ విధంగా జరిగాయి, ఏ ప్రాంతాలో జరిగాయే చెప్పేందుకు అమెరికా సిద్ధపడలేదు. ధ్వంసమైన రాడార్ల ఆధారంగానే నౌకలపై హతీలు దాడులు చేస్తున్నారని అమెరికా సెంట్రల్ కమాండ్ ఒక ప్రకటనలో తెలిపింది. వీటితో పాటు ఎర్ర సముద్రంలో బాంబులతో కూడిన రెండు డ్రోన్ బోట్‌లను కూడా అమెరికా ధ్వంసం చేసింది. అలాగే నీటి ఉపరితలంపై వదిలిన డ్రోన్‌ను కూడా ఈ దాడులలో విడిచిపెట్టలేదు. అయితే, యెమెన్ రాజధాని సనాను 2014 నుండి తమ ఆధీనంలో తీసుకున్న హౌతీలు మాత్రం అమెరికా దాడి చేసినట్లు గాని, మిలిటరీ నష్టాలు జరిగినట్లు గాని తెలియజేయలేదు.

రష్యా జైలులో సిబ్బందిని బందీలు చేసిన నేరస్తుల మతం

రష్యాలోని ఒక నిర్బంధ కేంద్రంలో ఇద్దరు సిబ్బందిని బందీలుగా చేసిన నేరస్తులను భద్రతా బలగాలు హతమార్చాయి. వారికి ఇస్లామిక్ ఉగ్రవాద సెల్స్‌తో సంబంధాలు ఉన్నట్లు భావిస్తున్నట్లు రష్యా టుడే టివి తెలిపింది. రోస్తోవ్— ఆన్–డాన్ విచారణ పూర్వ నిర్బంధ కేంద్రంలో ఉన్న ఈ నేరస్తులు కరాచేయి–చెర్కెస్సియాలోని సుప్రీం కోర్టు భవనాన్ని పేల్చేందుకు సిద్ధపడగా, పట్టుబడ్డారు. వారికి గత డిసెంబర్‌లో 18 సంవత్సరాల జైలు శిక్ష పడింది. వారిని రోస్తోవ్ నిర్బంధ కేంద్రంలో ఉంచగా, అక్కడ పని చేసే ఇద్దరు సిబ్బందిని బందీలుగా తీసుకున్నారు. నేరస్తులు కత్తులతో వారిని బందీలుగా చేసుకున్నారు. చర్చలకు అనేక సార్లు ప్రయత్నించినా సఫలం కాకపోవడంతో, ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. వారిని రష్యన్ భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్ ద్వారా మట్టుబెట్టి సిబ్బందికి విముక్తి కలిగించింది. ఈ ఆపరేషన్‌లో ఎంత మంది నేరస్తులు హతమయ్యారో వెల్లడించలేదు

ఆడిలైడ్ చేరిన చైనా ప్రధాని...

ఏడేళ్ల విరామం తరువాత చైనా ప్రధాన మంత్రి తొలిసారిగా ఆస్ట్రేలియా దేశంలో పర్యటిస్తున్నారు. చైనా ప్రధానమంత్రి లీ క్వియాంగ్ శనివారం నాడు ఆడిలైడ్ నగరం చేరుకున్నారు. అంతకుముందు ఆయన న్యూజీల్యాండ్‌లో పర్యటించారు. ఆస్ట్రేలియాలో అడుగుపెట్టిన అనంతరం చైనా ప్రధాని లీ మాట్లాడుతూ చైనా, ఆస్ట్రేలియా దేశాల మధ్య దీర్ఘకాలిక చరిత్ర ఉన్నదని, ఇరు దేశాల మధ్య స్నేహబంధం ఎన్నో ఏళ్ళుగా కొనసాగుతోందన్నారు.ఆస్ట్రేలియాలో నాలుగు రోజుల పర్యటన సందర్భంగా లీ, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథొని అల్బనీస్‌తో కలిసి చైనా – ఆస్ట్రేలియా తొమ్మిద వార్షిక నాయకత్వ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. ఇరువురు సంయుక్తంగా ఇరు దేశాల సిఇఒ రౌండ్ టేబుల్ మీటింగ్‌లో పాల్గొంటారు. చైనాను కట్టడి చేసేందుకు అమెరికా ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా సహా ఆకస్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో చైనా ప్రధాని ఆ దేశాన్ని పర్యటించడం ఆసక్తిని రేపుతుంది.

ఆస్ట్రేలియాకు మరిన్ని పాండాలు ఇస్తాం

లీ తన పర్యటనలో భాగంగా ఆదివారం నాడు ఆడిలైడ్ జూను సందర్శించారు. అక్కడ రెండు భారీ చైనా పాండాలు ఉన్నాయి. త్వరలోనే మరో జత పాండాలను ఈ జూకు ఇస్తామని లీ ఈ సందర్భంగా ప్రకటించారు. జూలో పర్యటిస్తున్నప్పుడు తనను పట్టించుకోకుండా చైనా పాండా ఆహారం తినడంలో నిమగ్నమైందని, తన స్వంత భూమి నుండి వచ్చిన వారిపై కూడా దృష్టి పెట్టలేదని ఆయన నవ్వుతూ అన్నారు. గత నవంబర్‌లో ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ పర్యటించారు. అనేక మలుపులు తరువాత చైనా– ఆస్ట్రేలియా సంబంధాలు తిరిగి పట్టాలెక్కాయని లీ చెప్పారు. ఆయన జూను సందర్శిస్తుండగా వందలాది మంది చైనా అనుకూల ప్రదర్శకులు బైట నిలబడి ఉన్నారు.

అమెరికాలో మరోసారి కాల్పుల మోత

ఇద్దరు మృతి

అమెరికాలో మరోసారి కాల్పుల మోత మోగింది. టెక్సాస్‌లో రెండు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ కాల్పులకు దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. స్థానిక కాలమానం ప్రకారం శనివారం రాత్రి రౌండ్ రాక్‌లోని పార్కులో ఓ ఈవెంట్ జరిగింది. స్థానికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఈవెంట్‌కు సమీపంలో రెండు గ్రూప్‌ల మధ్య వివాదం చోటు చేసుకొంది. దీంతో ఓ వర్గం మరో వర్గంపై కాల్పులకు పాల్పడింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. అప్పటికే నిందితులు పరారయ్యారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

'కెసిఆర్ లేఖ'ను పరిశీలించిన జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన లేఖను పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి ఆదివారం పరిశీలించినట్టు తెలిసింది. ఆ లేఖలో కెసిఆర్ ప్రస్తావించిన పలు అంశాలు, విచారణ బాధ్యతల నుంచి ఛైర్మన్ వైదొలగాలనేందుకు పొందపర్చిన కారణాలను కమిషన్ పరిశీలిస్తోంది. ఈ లేఖలోని అన్ని అంశాలను పరిశీలిస్తున్న నరసింహారెడ్డి కమిషన్ త్వరలోనే దీనిపై స్పందించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. రాజకీయ కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసిందని, తనను అప్పటి మా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిందంటూ కెసిఆర్ 12 పేజీలతో సుదీర్ఘ లేఖను రాసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా కెసిఆర్ రాసిన లేఖలోని పలు సాంకేతిక అంశాలపైనా పవర్ కమిషన్ సభ్యులు పరిశీలిస్తున్నారు. లేఖలోని పలు అంశాలన పరిశీలించాలని లీగల్ టీమును ఆయన సూచించినట్టు తెలిసింది.

భార్యతో కలిసి రైల్లో కేంద్ర మంత్రి ప్రయాణం

న్యూదిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దిల్లీ నుంచి భోపాల్‌కు వెళ్లారు. నిరాడంబర నేతగా ప్రజల్లో గుర్తింపు పొందిన ఆయన తన సతీమణితో కలిసి శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. తమతో కలిసి ప్రయాణిస్తున్న కేంద్ర మంత్రిని చూడగానే ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కొందరు ఆయనతో సెల్ఫీలు దిగారు. తన రైలు ప్రయాణ అనుభవాలను, ఆ ఫొటోలను చౌహాన్ ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

ఇవిఎంలు హ్యాక్ చేసే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఇవిఎంలు బ్లాక్ బాక్స్‌లుగా మారాయని, వాటిని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదని ఆయన అన్నారు. అమెరికాలోని ప్యూర్టోరికో ప్రైమరీలో ఇవిఎంలో వందలాది ఓట్లకు సంబంధించి అవకతవకలు జరిగాయని రాబర్ట్ ఎఫ్.కెనెడీ 'ఎక్స్'లో చేసిన పోస్టింగ్‌పై ఎలాన్ మాస్క్ మాస్క్ స్పందించారు. ఎన్నికల ప్రక్రియలో ఇవిఎంలను తొలగిస్తే హ్యాకింగ్‌ను నివారించొచ్చని ఆయన సూచించారు. ఇవిఎంలను వ్యక్తులు లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో హ్యాక్ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రమాదం తక్కువ స్థాయిలో అయినా ప్రభావం పెద్దగానే ఉంటుందన్నారు.

ఎన్నికల ప్రక్రియపై ఆందోళన : రాహుల్ గాంధీ

ఇవిఎంలపై ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాలలో దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కూడా ఈ చర్చలో జత కలిసారు. ఇవిఎంలు బ్లాక్ బాక్స్‌లుగా మారాయని, వాటిని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదని విమర్శించారు. భారత ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై అనేక ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తన వ్యాఖ్యలతో పాటు మహారాష్ట్రలో ఒక ఎన్నికల ఫలితాల తారుమారుపై వచ్చిన వార్తను ఎక్స్‌లో పోస్ట్ చేశశారు. దీనిని ఎలాన్ మస్క్‌కు ట్యాగ్ చేశారు. వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఈ మేరకు రాహుల్. సామాజిక మాధ్యమం ఎక్సో పోస్టు చేశారు. ఎలాన్ మస్క్ పోస్టును సైతం రాహుల్ ట్యాగ్ చేశారు.

హ్యాకింగ్‌పై ఆధారాలు లేవు : రాజవ్ చంద్రశేఖర్

ఇవిఎంల హ్యాకింగ్ పై ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ, ఎలాన్ మస్క్ చాలా తేలిగ్గా ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. అనుసంధానత, బ్లూటూత్ వైఫై, ఇంటర్నెట్ లేకుండా హ్యాకింగ్ చేయడం అసంభవమని అన్నారు. ఫ్యాక్టరీ ప్రోగ్రామ్ కంట్రోలర్‌లను ఎవరూ రీప్రోగ్రామ్ చేయలేరని , ఇవిఎంలను తయారు చేయడం సహా సరిగ్గా ఉపయోగించడం ఎలాగో భారత్ నిరూపించిందని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఎలాన్ మస్క్‌కు అవసరమైతే శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమని ఆయన అన్నారు. మూడు ఐఐటీలకు చెందిన నిష్ణాతులైన ప్రొఫెసర్ల బృందం ఇవిఎంలను ఆధునికీకరించిందని గుర్తుచేశారు.

సిపిఐకి వేల్పుల బాలమల్లు సేవలు మరవలేనివి

మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

ప్రజాపక్షం/కొహెడ: జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల బాలమల్లు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, పార్టీకి నిబద్ధతతో పని చేసారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కొహెడ మండలం సముద్రాల గ్రామంలో బాలమల్లు దశదినకర్మ నిర్వహించిన సందర్భంగా సిపిఐ పార్టీ కళాకారుల బృందంచే పాటలు పాడి, వేల్పుల బాలమల్లుకు ఘనంగా నివాళులర్పించారు.సీపీఐ పార్టీ నాయకత్వం ఆయన కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నీతితో, నిజాయితీతో, నిబద్ధతతో, క్రమశిక్షణతో ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా ప్రజల కొరకు, ప్రజా సంక్షేమం కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తారని ఆ క్రమంలో బాలమల్లు కమ్యూనిస్టు పార్టీ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి విధేయతతో నిబద్ధతతో అహర్నిశలు కృషిచేసిన బాలమల్లు లేక పోవడం బాధాకరమని, ప్రజల కోసం ఆయన పడిన తపన మామూలుది కాదని, ఆయన కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, సీపీఐ నాయకులు బోయిని అశోక్, కనుకుంట్ల శంకర్, ఎడల వనేష్ ముంజ గోపి, గూడెం లక్ష్మీ, పిల్లి రజిని, వేల్పుల శ్రీనివాస్, జనార్ధన్, రూపేష్, సదాశివ, మహేందర్, నరేష్, ప్రసన్నకుమార్,శేఖర్, ఐలయ్య, లక్ష్మణ్, ఎల్లయ్య, పోచయ్య, పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోరు మెదపరేం?

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేసింది. పార్లమెంటు కొత్త స్థాయి సంఘాల ఏర్పాటు తర్వాత నీట్, ఎన్‌టీఏ, ఎన్‌సీఈఆర్‌టీపై లోతుగా సమీక్షను కోరింది. కేంద్రం కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తూ కోచింగ్ కేంద్రాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నదని డీఎంకే విమర్శించింది. నీట్ వివాదంపై కేంద్రాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. గ్రేస్ మార్కులు ఇవ్వడం ఒక్కటే సమస్య కాదన్నారు. రిగ్గింగ్, పేపర్ లీకేజి, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో మోదీ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ కాకపోతే బీహార్‌లో అరెస్టులు ఎందుకు జరిగాయని ఖర్గే ప్రశ్నించారు. గుజరాత్‌లోని గోద్రాలో నీట్ ముఠా గుట్టు రట్టు కాలేదా? దేశ ప్రజలను మభ్యపెట్టేందుకు మోదీ ప్రభుత్వం యత్నిస్తోందా? అని నిలదీశారు. 24 లక్షల మంది యువతీయువకుల ఆశలు, ఆకాంక్షలను మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఖర్గే మండిపడ్డారు. నీట్ మోసాలతో 24లక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి నిర్లక్ష్యంగా, దురహంకారంగా వ్యవహరించడాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పందిస్తూ నీట్ నిర్వహించిన తీరుతో ఎన్‌టీఏ సమగ్రత ప్రశ్నార్థకమైందన్నారు. 201419లో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘ సభ్యునిగా నీట్‌కు మద్దతివ్వడాన్ని గుర్తుచేశారు. తమిళనాడు ఎంపీలతో పాటు మరికొందరు నీట్ వల్ల సీబీఎస్ఈ విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందన్నారని, దీనిపై సరైన విశ్లేషణ అవసరమన్నది తన అభిప్రాయమని చెప్పారు. 'నీట్ వివక్షపూరితమా? పేద కుటుంబాల పిల్లలకు అవకాశాలు నిరాకరిస్తున్నారా? మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు సైతం నీట్‌పై సందేహాలు వ్యక్తంచేశాయి. గత దశాబ్దంగా ఎన్‌సీఈఆర్‌టీ స్థాయి దిగజారింది. కొత్త స్థాయి సంఘాలు ఏర్పాటైన తర్వాత నీట్, ఎన్‌టీఏ, ఎన్‌సీఈఆర్‌టీపై లోతైన సమీక్ష నిర్వహించడానికి అత్యధిక ప్రాధాన్య ఇవ్వాలి' అని జైరాం రమేశ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. చాలా ఏళ్లుగా విద్యకు దూరమైన అణగారిన వర్గాలకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉండగా, నీట్ వల్ల అందుకు ఆటంకం కలుగుతోందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అన్నారు. ఎన్‌టీఏను కేంద్ర విద్యా మంత్రి సమర్థన... వాస్తవ పరిస్థితులకు పూర్తి వ్యతిరేకమన్నారు. 'డబ్బుకు ఆశ పడిన కొందరు ఇన్విజిలేటర్లు ఓఎంఆర్ షీట్ల ట్యాంపరింగ్‌కు పాల్పడినట్లు గుజరాత్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కోట్లాది రూపాయలు విలువ చేసే చెక్కులు, ఎనిమిది బ్లాంకు చెక్కులు లభ్యమైనట్లు తెలిపారు. ఈ కుట్ర వెనుక స్కూలు ప్రిన్సిపల్, ఫిజిక్స్ టీచర్‌తో పాటు అనేక నీట్ కోచింగ్ కేంద్రాలు ఉన్నాయి. దీనిని బట్టి వ్యావస్థాగత మార్పులు తక్షణావశ్యమనే చెప్పాలి' అని స్టాలిన్ అన్నారు. నీట్ కారణంగా అనేక మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడాన్ని గుర్తుచేశారు. విద్యార్థులకు, సామాజిక న్యాయానికి, పేదలకు వ్యతిరేకమైన నీట్ వ్యవస్థను సమర్థించుకోవడాన్ని కేంద్రప్రభుత్వం ఆపేయాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్ఎల్‌డీ) నేత తేజస్వీ యాదవ్ స్పందిస్తూ బీజేపీ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అది కేంద్రమైనా... రాష్ట్రమైనా పేపర్ లీక్ అనివార్యమని వ్యాఖ్యానించారు. పారదర్శకత కల్ల అని దుయ్యబట్టారు. తృణమూల్ కాంగ్రెస్ నేత, పశ్చిమ బెంగాల్ విద్యా మంత్రి బ్రత్యాబసు స్పందిస్తూ నీట్‌లో అక్రమాలపై దర్యాప్తు విషయంలో ప్రధాని మౌనం వహించడాన్ని విమర్శించారు. వైద్యులు కావాలనుకునే లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు. కాగా, వైద్య కళాశాలల్లో సీట్ల కోసం కౌన్సెలింగ్ జులై 6న... సుప్రీం విచారణ జులై 8న మొదలవుతాయి.

'నీట్' పరీక్షలపై సమగ్ర విచారణ చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

లీకేజీల వ్యవహారంతో తల్లిదండ్రుల్లో ఆందోళన చెందుతున్నారని, కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. బీహార్ లో 30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయనే వార్తలొస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. మొదటి నుంచి కూడా నీట్ ప్రవేశ పరీక్ష వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. అనేక ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోదీ ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమన్నారు. నీట్ ఎగ్జామ్ లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఒకే సెంటర్ లో ఇంతమంది విద్యార్థులకు పెద్దమొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా స్వయంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం విడ్డూరమన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా నీట్ ఎగ్జామ్ ను పెద్దసంఖ్యలో విద్యార్థులు రాశారని, నీట్ లో జరిగిన గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా తెలంగాణ విద్యార్థులు కూడా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి అన్యాయం జరగకుండా ఉండేలా మన రాష్ట్ర ఎంపిలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించేలా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, ఎంపిలు ఎన్‌డిఎ ప్రభుత్వంపైన ఒత్తిడి తేవాలని కోరారు. తెలంగాణ విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, వారి తరఫున బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని కెటిఆర్ స్పష్టంచేశారు.

కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

కోటా: రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటీజేఈఈకి సిద్ధమవుతున్న ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఏడాది ఇది 11వ మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిహార్‌లోని మోతీహారీకి చెందిన ఆయుష్ జైస్వాల్ (17) గత రెండేళ్లుగా సాంప్రూట్ చౌక్ ప్రాంతంలో ఉంటూ.. ఐఐటీజేఈఈకి సిద్ధమవుతున్నాడు. శనివారం రాత్రి అతడు గది బయటకు రాకపోవడంతో స్నేహితులు అద్దె ఇంటి యజమానికి తెలియజేశారు. ఎన్ని సార్లు పిలిచినా ఆయుష్ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన యజమాని పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని తలుపులు పగలగొట్టి చూడగా గదిలో ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులు ఆ విద్యార్థిని వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రక

'ఇండియా' మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన అన్నారు. 'టిడిపి తన అభ్యర్థిని నిలబెట్టాలని అనుకుంటున్నట్లు నేను వింటున్నాను. అలా జరిగితే, ఇండియా ఐక్య సంఘటన భాగస్వాములు ఈ అంశంపై చర్చించి, అన్ని 'ఇండియా' భాగస్వాములు టిడిపికి మద్దతు ఇచ్చేలా చూసేందుకు ప్రయత్నిస్తుంది' అని ఆయన చెప్పారు. నిబంధనల ప్రకారం ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ పదవి దక్కాలని రాజ్యసభ సభ్యుడు అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం సుస్థిర పాలన కాదని ఆయన అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బిజెపిపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేతలు ఇటీవల చేసిన ప్రకటనల గురించి అడిగిన ప్రశ్నకు రౌత్ సమాధానమిస్తూ, ఆర్ఎస్ఎస్ గతంలోని 'తప్పులను' సరిదిద్దాలనుకుంటే మంచిదని, జరుగుతున్న పరిణామాలను గమనిస్తూనే ఉన్నామన్నారు. ఇదిలాఉండగా, జూన్ 7న పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీని ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నుకున్నారు. దీనిపై రౌత్ మాట్లాడుతూ మోదీని ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో నాయకుడిగా ఎన్నుకున్నారని, బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కాదని అన్నారు. 'బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగలేదు. బిజెపి పార్లమెంటరీ సమావేశంలో నాయకత్వ అంశం వచ్చి ఉంటే ఫలితం మరోలా ఉండేది. అందుకే ఎన్డీయే పార్లమెంటరీ సమావేశంలో మోదీని నాయకుడిగా ఎన్నుకున్నారు. ఇది తీవ్రమైన విషయం' అని అన్నారు.

స్పీకర్ పదవిపై అధికార పార్టీకే తొలిహక్కు : జెడి(యు) నేత కేసీ త్యాగి

సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై నితీశ్ కుమార్ పార్టీ జనతాదళ్ (యునైటెడ్) స్పందిస్తూ, పార్లమెంటు దిగువ సభ స్పీకర్‌ను నామినేట్ చేసే హక్కు బిజెపికి ఉందని పేర్కొంది. 'లోక్‌సభ స్పీకర్ పదవి సభకు అత్యంత గౌరవప్రదమైన పదవి. ఆ స్థానంపై అధికార పార్టీకే మొదటి హక్కు ఉంటుంది. ఇండియా ఐక్య సంఘటన కూటమి డిమాండ్లు, ప్రకటనలు అభ్యంతరకరం. ఆ పదవిపై బీజేపీ లేదా ఎన్డీయేకు మొద

ఫారెస్ట్ సిబ్బందికి రక్షణ కల్పిస్తాం

మంత్రి కొండా సురేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్: అటవీ భూముల రక్షణలో భాగంగా నిర్వర్తిస్తున్న విధులకు భంగం కలిగిస్తూ, తమపై దాడులకు దిగుతున్న వారి పై లా అండ్ ఆర్డర్ ప్రకారం చర్యలు చేపట్టి, తమకు భరోసా కలిగించాలని కోరుతూ తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు అటవీశాఖ మంత్రి కొండా సురేఖను సచివాలయంలోని కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. తమ ప్రాణాలకు రక్షణ కల్పించి, తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు మంత్రి సురేఖన కోరారు. ఈ దిశగా కట్టుదిట్టమైన చర్యలు చేపడాతమని, అటవీ అధికారులు, సిబ్బందికి ఏ సాయం కావాలన్నా సిద్ధంగా ఉంటామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. మంత్రి గారిని కలిసిన వారిలో తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ నాగేందర్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బి. సాంబు, సెక్రటరీ ప్రశాంత్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. శ్రీనివాస్ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ పి.సుకన్య, కోశాధికారి బి. కోటేశ్వర్ రావు తదితరులున్నారు.

ప్రశాంతంగా సివిల్ సర్వీసెస్ ప్రాథమిక పరీక్ష

ప్రజాపక్షం/హైదరాబాద్: సివిల్ సర్వీసెస్ 2024 ప్రాథమిక పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఒక నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించలేదు. దీంతో కొందరు అభ్యర్థులు తీవ్ర నిరాశతో వెనుదిరుగక, మరి కొందరు అక్కడే కన్నీటి పర్వంతమయ్యారు. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డలోని శాంతినికేతన్ ఉమెన్స్ కళాశాలలో యుపిపిఎస్‌సి ప్రిలిమ్స్ కేంద్రానికి ఒక నిమిషం ఆలస్యంగా రావడంతో వెనక్కి పంపించారు. రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్ లోని పలు ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలవద్ద సివిల్ సర్వీస్ ప్రాథమిక పరీక్ష రాసేందుకు అభ్యర్థులు బారులు దీరారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పేపర్1, మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు పేపర్2 పరీక్షను నిర్వహించారు. పరీక్ష ప్రారంభానికి అర గంట ముందుగానే అన్ని కేంద్రాల గేట్లు మూసివేశారు. ఈ పరీక్షకు తెలంగాణ రాష్ట్రం నుంచి 49,883 దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌లో 45,153 మందికి 99 పరీక్ష కేంద్రాలను, వరంగల్‌లో 4,730 అభ్యర్థులకు 11 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే బదిలీ

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌హేమంత్ బోర్కడేను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ లోటస్‌పాండ్ లోని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నివాసం వద్ద అక్రమ నిర్మాణాల కూల్చివేతపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకుండనే జగన్ ఇంటి వద్ద కూల్చివేతలను చేపట్టడంతో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఆయనను బాధ్యతలను నుంచి తొలగిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన జిఎడిలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

గంజాయి చాక్లెట్ల పట్టివేత

ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న ఓ ముఠా గుట్టును ఎక్సైజ్ పోలీసులు రట్టు చేశారు. ఈ మేరకు రూ.7 లక్షల విలువ చేసే 165 కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి శనివారం రాత్రిపూట శంషాబాద్ ప్రాంతాల్లో జరిగే పార్టీలు, ఈవెంట్లపై ఎక్సైజ్ పోలీసులతో పాటు డిటిఎఫ్ ఫోర్స్ తనిఖీలు నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి చాక్లెట్ల దందా బయట పడింది. ఇందులో భాగంగా రూ. 7 లక్షల విలువం చేసే 1.65 కేజీల గంజాయి చాక్లెట్ల ప్యాకెట్లు పట్టుడ్డాయి. ఈ దాడుల్లో శేరిలింగంపల్లి ఎక్సైజ్ సిఐ లక్ష్మణ్ గౌడ్, ఎస్ఐ సాయి కిరణ్, డిటిఎఫ్ ఫోర్స్ సీఐ ప్రవీణ్, ఎస్ఐ శ్రీకాంత్‌తోపాటు సిబ్బంది కలిసి రెండు ,మూడు చోట్ల పార్టీలపై తనిఖీలు నిర్వహించారు. ఇదే క్రమంలో ద్విచక్ర వాహనంపై నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన బియాస్ గుప్త అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఈ చాక్లెట్లను తరలిస్తుండగా పట్టుబడ్డాడు. వాహనంతోపాటు ఆతడి వద్దఉన్న చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. గంజాయి చాక్లెట్లు పట్టుకున్న సిబ్బందిని రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ దశరథ్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియలు అభినందించారు. ఈ గంజాయి చాక్లెట్లు ఉత్తర ప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా దిగుమతి అయినట్లు నిందితుడు వెల్లడించాడు.

6.5 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాపక్షం/హైదరాబాద్:గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు మహిళలతో పాటు ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి 6.5 కిలలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెడెంట్ అంజిరెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హయత్‌నగర్, దూల్‌పేటలో గంజాయిని విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో సిఐ శ్రీధర్, ఎస్ఐ జ్యోతి, హెడ్‌కానిస్టేబుల్ సింగ్, కానిస్టేబుల్స్ వికాస్, రాంచందర్లు వారి ఇండ్లపై ఆదివారం దాడి చేశారు. హయత్‌నగర్‌లోని ఇంట్లో సోదాలు నిర్వహించగా 5.7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీటిని విక్రయిస్తున్న నిందితులు ఆర్.సాయి కిరణ్ లతో పాటు గణేష్ , మురలీలను అరెస్టు చేశారు. అలాగే దూల్‌పేట్‌లోని బలరామ్‌గల్లీలో దాడులు నిర్వహించగా గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు మహిళలు శాలిని, రిషిసింగ్లను అరెస్టు చేశారు. వీరిద్దరి నుంచి 1.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వరుస దాడులు నిర్వహించి గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి తిరుపతి అభినందించారు.

నూతన పాలక వర్గం నియామకం

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రభుత్వం ఒక్కొకటిగా వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలక వర్గం ఏర్పాటు చేస్తోంది. ఆదివారం మరో రెండు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు సంబంధించి నూతన పాలక వర్గాలను నియమించింది. వరంగల్ జిల్లా నెక్కొండతో పాటు వికారాబాద్ జిల్లాలోని కోటిపల్లి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలక సభ్యులతో పాటు చైర్మన్ లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. నెక్కొండ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా రావుల హరీష్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా ఎ.నరేశ్‌రెడ్డిలతో పాటు మొత్తం 18 మందితో నూతన పాలక వర్గాన్ని నియమించింది. అదేవిధంగా కోటిపల్లి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా గడ్డకింది అంజయ్య, వైస్ ఛైర్మన్ ఎస్.నారాయణరెడ్డితో పాటు 16 మంది పాలక మండలి సభ్యులను నియమించింది.

నూతన పాలకవర్గానికి మంత్రి తుమ్మల శుభాకాంక్షలు

నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం రైతుల కోసమే పనిచేయాలని సూచించారు. అదేవిధంగా మార్కెట్లో రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

క్రమశిక్షణకు మారుపేరు రామోజీరావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : క్రమశిక్షణకు మారుపేరు రామోజీ రావు అని పలువురు వ్యక్తులు అభివర్ణించారు. రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు సంతాప సభ సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కె. రామచంద్రమూర్తి, నమస్తే తెలంగాణ సంపాదకుడు కృష్ణమూర్తి, తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు అల్లం నారాయణ, ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ నాగేశ్వర రావు, ఈనాడు తెలంగాణ ఎడిటర్ డిఎన్ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనుకున్నది సాధించేందుకు ఎంతైనా కష్టపడే తత్వం రామోజీరావు సొంతమని కొనియాడారు. తెలుగు పత్రికకు జాతీయ స్థానం కల్పించడంలో రామోజీ రావు కీలక పాత్ర పోషించారని, పబ్లిసిటీ కోసం ఆయన ఎప్పుడూ తహతహలాడలేదని అన్నారు. తెలుగు జర్నలిజానికి దేశ, విదేశాల్లో పేరు రావడానికి ఎంతో కృషి చేశారని, పూర్తి అవగాహన తెచ్చుకునే తర్వాతే ఆ రంగంలో రామోజీరావు అడుగుపెట్టేవారన్నారు. రామోజీ రావు వ్యక్తిత్వం ఎంతో ఉన్నతమైందని శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కఠినమైన క్రమశిక్షణ రామోజీరావు మొదటి లక్షణమని, కలలో కూడా ఇలాంటి రోజు వస్తుందనుకోలేదన్నారు. 39 ఏళ్ల పాటు తాను చైర్మన్‌తో కలిసి ప్రయాణించానని, విశిష్ట గుణాల మేలు కలయికనే రామోజీరావు అని అన్నారు. డిఎన్ ప్రసాద్ మాట్లాడుతూ రామోజీరావు ప్రతి ఆలోచనకు పక్కా ప్రణాళిక ఉండేదని, ఏ వ్యాపారమైనా కొత్తగా ఆలోచించేవారన్నారు. యువతపై రామోజీరావుకు ఎనలేని విశ్వాసం ఉండేదని, సిబ్బంది పైన ఏమైనా అక్రమ కేసులు నమోదవుతే రామోజీ రావు వారి కి పూర్తి అండగా నిలిచేవారని గుర్తు చేశారు. అల్లం నారాయణ మాట్లాడు తూ తాను ఈనాడులో పనిచేయకపోయినా తనపై రామోజీరావు ప్రభావం ఉందని, జర్నలిజం మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లిన ఘనత ఆయన సొంతమని అన్నారు. ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీధర్ మాట్లాడుతూ రామోజీరావు కళాకారులను ఎంతో ఆదరించేవారన్నారు.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రవక్త ల అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్) పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి, తన కుమారున్ని కూడా బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని సిఎం అన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతుందని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

సిసిఎస్‌లో 12 మంది సిఐలపై బదిలీ వేటు

ప్రజాపక్షం/హైదరాబాద్: సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్)లో వెలుగు చూస్తున్న వరుస అవినీతి అధికారుల భాగోతంపై 'మసక బారుతున్న సిసిఎస్' అనే శీర్షికతో శనివారం ప్రజాపక్షం దిన పత్రికలో వెలువడిన కథనంపై హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సిసిఎస్ డిసిపి ఎన్.శ్వేత తీవ్రంగా స్పందించారు. సిసిఎస్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలనె ఉద్దేశ్యంతో ఆదివారం 12 మంది ఇన్‌స్పెక్టర్లపై వారు బదిలీ వేటు వేశారు. బదిలీ వేటు పడిన వీరు వెంటనే సిసిఎస్ నుంచి రిలీవు అయ్యి హైదరాబాద్ మల్టీజోన్2 ఐజి వద్ద రిపోర్టు చేయాలని సిసిఎస్ డిసిపి శ్వేత ఉత్తర్వులు జారీ చేశారు. నెల రోజుల వ్యవధిలోనే సిసిఎస్‌లో ఎసిపి ఉమామహేశ్వర్‌రావు, ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌లు అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడి జైలు పాలు కావడంతో సిసిఎస్ పరువుకాస్త పోయింది. తెలంగాణ పోలీసు శాఖకు తలమానికం..నేరస్తులకు సిసిఎస్ అనే మూడు పదా లు వింటేనే గుండెల్లో రైలు పరుగెడతం ఖాయం.అలాంటి సిసిఎస్‌లో అధికారుల తీరు మసకబారుతుందనే కథనం వెలువడడంతో పోలీసు ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు సిసిఎస్‌పై దృష్టి సారించారు. సిసిఎస్‌లో ఇలాంటి అధికారులు ఎవరు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రక్షాళన చర్యలకు పూనుకున్నారు.ఇందులో భాగంగానే ఈ 12 మంది ఇన్‌స్పెక్టర్లపై బదిలీ వేటు పడింది.

బదిలీ వేటు పడింది వీరిపైనే

శివ గౌని శివ శంకర్, రఘు బాబు కోలమల, అప్పల నాయుడు మీసాల, బుక్యా రాజేష్, సీతా రాములు, హుస్సేన్ దీరవత్, గుమ్మడి దత సత్యం, నాగేశ్వర్‌రెడ్డి చీపుర్ల, దరావత్ కృష్ణా, కొత్త సత్యనారాయణ, ఎస్ఎ ఇమాన్యూల్, బిట్టు క్రిష్ణకుమార్.

నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు

మంత్రులు శ్రీధర్ బాబు, దనసరి అనసూయ (సీతక్క)

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్‌లో జరిగినసంఘటన అమానుషమని, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో మమత ఇండస్ట్రీస్ వద్ద ఇటీవల 6 ఏళ్ళ పసిపాపపై జరిగిన సంఘటన ప్రదేశాన్ని మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, దనసరి అనసూయ (సీతక్క) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, చింతకుంట విజయ రమణారావులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుల్తానాబాద్‌లో మీడియా ప్రతినిధులతో రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ పసిపాప తల్లిదండ్రులు నిద్రపోయే సమయంలో రైస్ మిల్లులో పని చేసే బీహార్‌కు చెందిన వ్యక్తి తల్లిదండ్రుల దగ్గర నుంచి పాపను ఎత్తుకు వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ మరింత భద్రత కల్పన, నిఘా పెంపు, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి దురలవాట్లకు గురైన వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేరం చేసిన వ్యక్తులకు సరైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. చిన్నారి బాలికను ఆ కిరాతకుడు దారుణంగా హత్య చేయడమనేది ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని, ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరిత గతిన శిక్ష పడే టట్లు చేసి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు. అనంతరం పెద్దపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ఈ సంఘటనపై మంత్రుల బృందం ఎంపీ., ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నారని, ప్రతి ఇంటిలో పనిచేసే డొమెస్టిక్ హెల్పర్, ప్రతి పరిశ్రమలో పనిచేసే వర్కర్ల బ్యాక్ గ్రౌండ్ చెక్ చేసిన తర్వాతే వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని, ఇది ప్రత్యేకంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేరని, ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ తో చర్చించి ఉద్యోగం కల్పించనున్నట్లు, వారికి సొంత ఇంటి మంజూరు, ఆ తల్లిదండ్రుల వద్ద ఉన్న మరో పాప చదువు బాధ్యతలను సైతం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్ లో జరిగిన చిన్నారి సంఘటన పట్ల యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతికి గురైందని, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ ఘటన జరగడం దురదృష్టకరమని, బాధిత కుటుంబానికి సంబంధిత రైస్ మిల్ నుంచి ఐదున్నర లక్షల రూపాయల పరిహారం, అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిని కలిసి చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తరపున మరో రెండున్నర లక్షల పరిహారం అందించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ పర్యటనలో మంత్రుల వెంట డిసిపి ఎం.చేతన, ఏసిపిలు గజ్జి క్రిష్ణ, రమేష్, సిఐ క్రిష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పండగకు సర్వం సిద్ధం

ప్రజాపక్షం/హైదరాబాద్: బక్రీద్ పండగకు అధికారులు సర్వ సిద్ధంచేశారు. సోమవారం బక్రీద్ పండుగ నేపథ్యంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ఖుర్బానీ నిర్వహించనుండంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు రహదారులపై మేకల సందడి కనిపించింది. గడిచిన రెండు,మూడు రోజులుగా మేకల ధరలు విపరీతంగా పెరిగాయి. బక్రీద్ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మేకలను హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. ఇందులో కొన్ని మేకలు, గొర్రెలకు పెద్ద ఎత్తున ధర పలికింది. కొన్ని రకాల ప్రత్యేక మేకలు లక్ష రూపాయల వరకు పలుకగా, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన మేకలను, గొర్రెలు రూ. 50 వేల మొదలు, రూ. 8 లక్షల వరకు ధరలు పలికాయి. ముఖ్యంగా మధ్య ప్రదేశ్ నుంచి వచ్చిన 155 కిలోల మేకలకు రూ.7.50లక్షల ధర పలికింది. బక్రీద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మసీదులు, ఈద్గాలకు దారితీసే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. మరోవైపు బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ ఇచ్చేందుకు గొర్రెలు మేకల కొనుగోళ్లతో మార్కెట్లన్ని సందడిగా మారాయి. గత మూడు రోజుల నుంచి గొర్రెలు, మేకలు అమ్మకాలు కొనసాగుతున్నప్పటికీ ఆదివారం మార్కెట్లన్ని మరింత కిట కిటలాడాయి. మేకలు, గొర్రెల కొనుగోళ్లకు ముస్లిం సోదరులు పొటేత్తడంతో ధరలు ఆకాశాన్నంటాయి. మేకలు, గొర్రెల ధరలు రెట్టింపు ధరలు పలికాయి.

జిహెచ్ఎంసి ప్రత్యేక ఏర్పాట్లు

బక్రీద్ పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసి ప్రత్యేక ఏర్పాట్లను చేసింది. పండుగ సందర్భంగా ఓల్డ్ సిటీలో పెద్ద ఎత్తున ఖుర్బానీ జరగనుండడంతో వెలువడే వ్యర్థాల ద్వారా దుర్వాసన రాకుండా ప్రత్యేక ఏర్పాటు చేసింది. ఖుర్బానీ తర్వాత వ్యర్థాలు వేసేందుకు ఇంటింటికి ప్రత్యేకంగా ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేశారు. అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చేందుకు పారిశుద్ధ కార్మికులను నియమించారు.వ్యర్థాలను తరలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారు.

బెల్ట్‌షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ పోలీస్‌ల దాడులు

ఏడుగురి అరెస్టు

ప్రజాపక్షం/హైదరాబాద్: అక్రమంగా మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న బెల్ట్‌షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం వరుస దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1.12 లక్షల విలువైన 96 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బషీర్‌బాగ్‌లోని సిసిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబందించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి ఎస్.రష్మిపెరుమాల్ వెల్లడించారు. కార్వన్‌కు చెందిన వినీత్‌సింగ్ (21), ఫూల్‌బాగ్‌చమన్‌కు చెందిన కురాడి సచిన్ (24), అలియాబాద్‌కు చెందిన దుర్గం చంద్రశేఖర్ (18), ఫూల్‌బాగ్ చమన్‌కు చెందిన రవికుమార్ (28), వారాసిగూడకు చెందిన రత్నాల రాజారావు (25)లతో పాటు మరో ఇద్దరు అక్రమంగా వినియోగదారులకు మద్యం బాటిళ్లను విక్రయిస్తున్నారు. వీరు వైన్ షాప్‌లలో మద్యం బాటిల్స్ కొనుగోలు చేసి రాత్రి సమయాల్లో అధిక ధరుకు విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఈ మేరకు విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి ఎ.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు ఎస్.బాలస్వామి, డి.వెంకట్‌రెడ్డి, ఎ.నాగార్జున, షేక్ జకీర్ హుస్సేన్‌లు ఆయ బెల్ట్‌షాప్‌లపై వరుస దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 96 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిపై ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. అరెస్టైన వారిని ఛత్రినాక, కుల్సుంపురా, ముషీరాబాద్, కాచిగూడ పోలీసులకు కేసు దర్యాప్తు నిమిత్తం అప్పగించారు.

హైదరాబాద్‌లో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

ప్రజాపక్షం/హదరాబాద్: బక్రీద్ పండుగ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్ పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలిపారు. ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ సందర్భంగా అధికారులు పలు ఏర్పాట్లు చేశారు. నగరంలోని ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు వివిధ ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రార్థనలు జరిగే పరిసర ప్రాంతాల్లో వాహనాలను దారి మళ్ళి ఇస్తామన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా హైదరాబాద్లోని పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధిం చనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే మీరాలం ఈద్గా పరిసర ప్రాంతాల్లో వాహనా లను దారి మళ్లిస్తామని పోలీసులు వివరించారు. పాతబస్తీలోని పలు రహదా రులపై రాకపోకలు నిలిపివే స్తున్నట్లు, పోలీసులు తెలుపగా..పురానాపూల్, కమాటిపురా మరియు కిషన్బాగ్ వైపు నుండి ఈద్గా ప్రార్థనల కోసం వచ్చే వారిని మాత్రమే బహదూర్ పురా క్రాస్ రోడ్ మీదుగా ఉదయం 8:00 నుండి 11:30 వరకు అనుమతి స్తామని పోలీసులు తెలిపారు. ప్రార్థనలకు వచ్చే వారికి పార్కింగ్ సౌకర్యం కోసం జూ పార్క్, మసీదు అల్హా హో అక్బర్ ముందు ఏర్పా ట్లు చేసినట్లు వివరించారు. సోమవారం జూన్ 17,న ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. సోమవారం పాత బస్తీలో సుమారు 1000 మంది పోలీసులను మోహరి స్తున్నట్లు వారు తెలిపారు. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్న మ

సాహితీ విహారి

దేవనూరు మహదేవ : దేశంలో ఒక సంచలనం!

డాక్టర్ దేవరాజు మహారాజు

'కన్నడ దళిత బందయ' ఉద్యమానికి ఊపిరులూదిన ప్రఖ్యాత కన్నడ రచయిత దేవనూరు మహదేవ, ఇప్పుడు కర్నాటక రాష్ట్రానికి, కన్నడ భాషకూ పరిమితమైన రచయిత కాదు. ఆయన రచనలకు వెంట వెంటనే వచ్చిన అనువాదాల వల్ల ఆయన ఇప్పుడు భారతీయ రచయితల జాబితాలో చేరిపోయారు. పద్మశ్రీ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు స్వీకరించడం వల్ల కూడా ఆయన గురించి ఇతర రాష్ట్రాలలో తెలిసింది. అంతకంటే ముఖ్యంగా 2010లో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 'నృపతుంగ అవార్డు'ను తిరస్కరించడం వల్ల కూడా ఈ రచయిత పేరు భారతీయ సాహిత్య జగత్తులో మారుమ్రోగింది. 'ఓదలాల' 'కుసుమ బాలె', 'ఇద గబిద్ద అక్షర' వంటివి ఈయన ప్రసిద్ధ రచనలు. మైసూరు జిల్లా, నంజన్ గుడ్ తాలూకా దేవనూరు గ్రామంలో 10 జూన్ 1948న జన్మించిన దేవనూరు మహదేవ, వృత్తిరీత్యా కన్నడ ఉపాధ్యాయుడు. సాదాసీదా జీవితం గడుపుతున్న దశలో నృపతుంగ అవార్డు ద్వారా లభించే ఐదులక్షల ఒక వెయ్యి నగదును వదుకోవడం గొప్ప విషయమే! అందుకు ఆయన చెప్పిన బలమైన కారణం ఏమిటంటే – కర్నాటకలో కన్నడం అధికార భాష అయినా, అక్కడి పాఠశాలల్లో ఆ మాధ్యమంలో బోధన జరగక పోవడం! దాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆ అవార్డును తిరస్కరించారు. పిల్లలకు మాతృభాషలో బోధించడం అత్యవసరమని –చెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళాశాల స్థాయి వరకు కన్నడ మాధ్యమంలో బోధన చేపట్టాలనీ కోరారు. కొన్ని విలువలకు కట్టుబడి సాహిత్యోద్యమకారుడిగా ఎప్పుడూ ముందుండే దేవనూరు మహదేవ ఇటీవల కాలంలో కూడా మరిన్ని సంచలనాలకు కారణమయ్యారు. 'ఆర్ఎస్ఎస్–దాని మూలం, దాని శ్వాస (ఆర్ఎస్ఎస్ ఆలమట్టు అగల) శీర్షికతో 64 పేజీల ఒక చిన్న పుస్తకం ప్రకటించారు. అది దేశంలోని అధికార పార్టీ బిజెపికి మూల గురువైన ఆర్ఎస్ఎస్ నిజస్వరూపాన్ని – ఉద్దేశాలను చాలా లోతుగా పరిశీలించి, వాటిని ఈ దేశ ప్రజల ముందుకు తెచ్చింది. మన జానపదకథ, 'బాల నాగమ్మ' కథలో – 'మాయల ఫకీరు ప్రాణం చిలకలోన ఉన్నదీ అన్నట్లు ..ఇక్కడ పరిపాలన సాగిస్తున్న అధికార పార్టీ ప్రాణం ఆరెస్సెస్ అరచేతిలో ఉందని ఈ దేశ ప్రజలకు తెలుసు.. అందుకే ఈ రచయిత నేరుగా ఆరెస్సెస్ విధానాలు, ఆలోచనా ధోరణి ఎలాంటిదో విశ్లేషిస్తూ ఆ పుస్తకం రాశారు. ఆర్ఎస్ఎస్ ఈ దేశాన్ని ఎటు ఈడ్చుకు వెళ్లాలని చూస్తూ ఉందో అందులో విడమరచి చెప్పారు. సంఘ్ పరివార్ గురించి ప్రచారంలో ఉన్న అభిప్రాయాలేమిటీ? వాస్తవానికి దాని అసలు రంగేమిటీ? అనే విషయం స్పష్టంగా ప్రజల ముందుకు తెచ్చారు రచయిత. ఈ చిన్న కన్నడ పుస్తకం మార్కెట్లోకి రాగానే లక్ష కాపీలు అమ్ముడయ్యాయి. ఆ డిమాండ్‌ను తట్టుకునే విధంగా మరో డెబ్బయి వేల కాపీలు ముద్రిస్తున్నారు. అంతే కాదు, తెలుగు, తమిళం, మళియాళం, హిందీ , ఇంగ్లీష్ వంటి ఇతర భారతీయ భాషల్లో కూడా అనువాదాలు అచ్చవుతున్నాయి. ''ఆర్ఎస్ఎస్–లోతుపాతులు'' శీర్షికతో తెలుగులో కూడా వచ్చింది. అజయ్ వర్మ వల్లూరి అనే యువరచయిత దీన్ని తెలుగులోకి అనువదించాడు. ఈయన ఇటీవల కాలంలో మన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి యం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. అసలైతే ఈయన కూడా కర్నాటక వాడే! రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రచురణ సంస్థలన్నీ ఈ తెలుగు అనువాదాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చాయి. తెలుగు అనువాదం మొదటిసారి సెప్టెంబర్ 2022లో అచ్చయ్యింది. ప్రతి ఒక్కరూ ఈ పుస్తకం చదివి విషయం వివరంగా తెలుసుకోవల్సిందే! ఆర్ఎస్ఎస్‌కున్న నిగూఢమైన, ఎజెండా ఏమిటో? అది ఈ దేశాన్ని ఎంత ప్రమాదకర స్థితిలోకి నెట్టి వేస్తోందో ప్రతి భారతీయుడు తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఎక్కడకక్కడ తిప్పి కొట్టడానికి సిద్ధపడాలి. రచయిత దేవనూరు మహదేవ తన పుస్తకంలో చెప్పిన అంశాలు టూకీగా చెప్పుకోవాలంటే ..అవి ఇలా ఉంటాయి.

1. భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని నెలకొల్పాలని ఆర్ఎస్ఎస్ ఆరాటపడుతుంది.

2. కుల మతాల ప్రసక్తి పక్కన పెట్టి మనుస్సులంతా ఒక్కటే అనే అభిప్రాయం దేశ పౌరుల్లో కలగకుండా చేయాలని ప్రయత్నిస్తోంది. నిచ్చెనమెట్ల కుల సంస్మృతిని పునరుద్ధరించాలని ఆరాటపడుతూ ఉంది.

3.స్త్రీలను దళితుల జాబితాలో చేర్చి, వారి హక్కుల్ని కాలరాయాలని చూస్తోంది.

4.అభివృద్ధి నిరోధకంగా, ఆధునిక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా హిందూ ధర్మాన్ని , భూత వైద్యాన్ని, క్షుద్ర పూజల్ని, వాస్తు, జ్యోతిషం, పునర్జన్మల్ని, పాపపుణ్యాల్ని సజావుగా పెంచి పోషించాలని ఆర్ఎస్ఎస్, దాని ఉప సంస్థలు, సంఘాలు కలలు కంటున్నాయి. ఆర్ఎస్ఎస్, సంతానాలు సుమారు యాభై దాకా ఉన్నాయి. నలభై సంస్థల వివరాలు ప్రజలకు అందుబాటులో కొచ్చాయి. అందులో బిజెపి, అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి), హిందూ జాగరణ్‌మంచ్, విశ్వ హిందూ పరిషత్, సంస్కార భారతి, భజ్‌రంగ్ దళ్, శ్రీరామసేన, ధర్మ సంసద్ – ఇలా అనేకం! ఇవన్నీ పాతికేళ్ళకు ముందే ఏర్పడ్డ –ఆర్ఎస్ఎస్, పిల్ల సంస్థలు, ఇప్పటికీ వీటి సంఖ్య ఎన్ని రెట్లు పెరిగాయో లెక్క తేలలేదు.



5. వీటితో ఈ దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రచయిత దేవనూరు మహదేవ హెచ్చరించారు. ఎందుకంటే ఈ సంస్థల సభ్యులందరూ ఆర్ఎస్ఎస్, చేతిలో కీలుబొమ్మల్లా ప్రవర్తిస్తారు తప్ప, స్వంత మెదడు ఉపయోగించరు. ''తమ సభ్యులకు అసలు వివేచనా శక్తే అక్కర లేదు'' అని గోల్వాల్కర్ 16 మార్చి 1954న వార్ధాలో చేసిన ప్రసంగంలో అన్నారు.

6. సెక్యులర్, ఫెడరల్ అనే పదాలే వీరికి రుచించవు. వాటిని నాశనం చేయడమే ఆర్ఎస్ఎస్, వారి జీవిత ధ్యేయం!

7. ముస్లిం, క్రైస్తవ, మైనార్టీలు వారి ఉనికిని వారు కాపాడుకోకుండా అడ్డుపడాలి. వారిని నాశనం చేయాలి. లొంగిపోయి హిందుత్వను స్వీకరించి, బానిసల్లా పడి ఉండడానికి సిద్ధపడితే – సరే. ఉండొచ్చు.

8. జర్మన్ నియంత హిట్లర్ పోకడల్ని తు.చ తప్పకుండా పాటించాలని, తమ హిందుత్వ అధిపత్యాన్ని నిలుపుకోవాలని– ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని వారి కోరిక!

9. మొదట హిందీని దేశమంతా పులిమి, తర్వాత సంస్కృతాన్ని తీసుకురావాలని వారి ఆరాటం! లలితా సహస్రనామాన్ని పార్లమెంట్‌లో ప్రార్థనా గీతం చేయాలి. వాస్తు, జ్యోతిషంతో పాటు భూత వైద్యాన్ని, క్షుద్రపూజల్ని కూడా విశ్వవిద్యాలయాల్లో కోర్సులుగా చేయాలి. పౌరోహిత్యం, కర్మకాండ కూడా అధ్యయన అంశాలుగా మార్చాలన్నది ఆర్ఎస్ఎస్, నిర్ణయం.

10. సావర్కర్‌ను దేశభక్తుడిగా చేయాలి. విషం కక్కే అతని ఉపన్యాసాల్ని విద్యార్థులకు పాఠ్యాంశాలుగా పెట్టాలి. గాంధీ హత్యకు కారకుడైన గాడ్సేను పరమదేశ భక్తుడిగా గౌరవించుకోవాలి!

ఓటర్లను డబ్బుతో కట్టిపడేయాలని, ఇతర పార్టీల వారిని డబ్బు – పదవుల ఆశతో లొంగదీసుకోవాలని ఆరెస్సెస్ తీవ్రంగా కృషి చేస్తోంది. దేశంలోని ఎన్నో రాష్ట్రాలలో, సజావుగా నడిచే ప్రభుత్వాల్ని కూలగొట్టి అధికారం చేజిక్కించుకున్న వైనం మనం గత 7,8 ఏళ్లుగా చూస్తూనే ఉన్నాం. దేశంలోని వివిధ రాష్ట్రాలలో 3 రకాల పార్టీలు అధికారంలో ఉన్నాయి. 1. ఒకే వ్యక్తి నియంత్రించే పార్టీలు, 2. ఒకే కుటుంబం నియంత్రించే పార్టీలు. 3. రాజ్యాంగేతర శక్తిగా ఎదిగిన సంఘాలతో ఏర్పడ్డ పార్టీలు, వీటిలో అత్యంత ప్రమాదకరమైంది ఈ మూడో రకం. రాజ్యాంగేతర శక్తిగా ఎదిగిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చేతిలో కీలుబొమ్మ బిజెపి. ఆ పార్టీకి గానీ, ఆ నాయకులకు గానీ స్వయం ప్రతిపత్తి ఉండదు. ఆర్ఎస్ఎస్, ఆదేశానుసారం బిజెపి నాయకులు నడుచుకుంటూ ఉంటారు. ప్రజా సంక్షేమం పట్టించుకోరు. అందుకే ప్రజలు తిరగబడి, కర్నాటకలో బిజెపికి బుద్ధి చెప్పారు. భారతదేశంలో ద్రవిడ, ఆర్య, ఇస్లాం, క్రైస్తవం రక్తాలన్నీ వేరు చేయలేనంతగా కలిసిపోయాయి. అలాంటప్పుడు ఇంకా ఆర్యజాన్యత్య సిద్ధాంతాన్ని పట్టుకుని రోగగ్రస్తమైన ఆర్ఎస్ఎస్‌కు – తగిన చికిత్స చేయడం తప్పనిసరి అని రచయిత దేవనూరు మహదేవ చెపుతున్నారు. ఈ దేశంలోనే పుట్టి – దేశదేశాలకు విస్తరించిన బౌద్ధ, జైన, సిక్కు, లింగాయత జీవన విధానాల్ని బలవంతంగా చాతుర్వర్ణాలలో కలిపి, తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని ఆర్ఎస్ఎస్ అహర్నిశలు శ్రమిస్తోంది. చారిత్రక కట్టడాల, నగరాల పేర్లు మార్చడం, పాఠ్యాంశాల్లోంచి చరిత్ర,సైన్సు అంశాల్ని తొలగించడం ఒక బుద్ధితక్కువ పని అయితే, ఆదివాసుల, మూలవాసుల పేరు కూడా మార్చి–వారికి 'వనవాసి' అని నామకరణం చేసింది. సింధూనాగరికత పేరు మార్చి 'సరస్వతి నాగరికత' గా వ్యవహరిస్తోంది. దీని ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే సామాన్య పౌరులు వివేకవంతులు కావాలి. వైజ్ఞానిక అవగాహనతో నిర్ణయాలు తీసుకోవాలి. కర్నాటకలో ప్రతి పక్షపార్టీలు కలిసికట్టుగా పనిచేసి, అధికార బిజెపిని ఓడించినట్టుగా మనకు అనిపిస్తుంది(మే 2023)కానీ, అక్కడ క్షేత్రస్థాయిలో అనేక ప్రజా సంఘాలు–మతతత్వ పార్టీని మట్టబెట్టాలన్న నినాదంతో ఇల్లిల్లూ, వీధి వీధీ తిరిగి ప్రచారం చేశాయి. ఇప్పుడు ఫలితాలు మన కళ్ళ ముందే ఉన్నాయి. దీన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలలో కూడా జనాన్ని ఆలోచింప జేసే కార్యక్రమాలు బాధ్యత గల పౌరులు, సమూహాలు, సంఘాలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే సామాన్యులు వివేకవంతులు కాక తప్పదు. ప్రతి ఒక్కరూ యదార్థాల్ని గ్రహించే శక్తిని పెంచుకోకతప్పదు. మరో మతం, మరో ఆలోచనా ధోరణీ లేకుండా భారతీయులందరినీ 'హిందుత్వ' గొడుగులోకి లాక్కోవాలని ఆర్ఎస్ఎస్ పన్నిన కుట్రను భగ్నం చేయాల్సి ఉంది. ఆర్ఎస్ఎస్ – బిజెపిల ఆలోచనా ధోరణి ఈ దేశ సమగ్రతకు ప్రమాదమని హెచ్చరించారు రచయిత దేవనూరు మహదేవ.

విచ్ఛిన్నతే దెయ్యం!
ఐక్యతే దైవం!

అన్న సూక్తిని జీర్ణించుకుని, వ్యక్తులు, సమూహాలు, ఎన్‌జిఓలు, స్త్రీలు, పురుషులు ఇతర రాజకీయ పార్టీలు అన్నీ సంఘటితమైన ఆర్ఎస్ఎస్ దుర్మార్గాల్ని అడ్డుకోవాల్సి ఉంది. అంతకన్నా మరో మార్గం లేదు. ప్రజాస్వామ్య బద్ధంగా బిజెపికి అధికార పీఠం అందించిన ఈ దేశ ప్రజలు, మళ్ళీ ప్రజాస్వామ్య బద్ధంగానే దాన్ని గద్దె దించాల్సిన అవసరం వచ్చింది. అందుకు ఈ దేశ ప్రజలు సమాయత్తమౌతున్నారు.

కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త

తిట్లకూ అర్థం ఉంది..

'అప్రాచుడా'..ప్రాచ్యము అంటే తూర్పు. ప్రాచ్యుడు అంటే తూర్పు ప్రాంతానికి చెందిన వాడు. అప్రాచ్యుడు అంటే తూర్పుకు చెందని వాడు లేదా పశ్చిమ దేశాలకు చెందిన వాడు. పాశ్చాత్య వ్యామోహాలకు లోనైన వారిని ఈ విధంగా తిట్టడం ఆనవాయితీ.

'నీ అమ్మ కడుపు మాడ'.. చాలా సినిమాల్లో, అనేక పాత్రలు ఈ తిట్టును వాడడం మనకు తెలుసు. ప్రత్యేకించి కోటా శ్రీనివాసరావుకు ప్రత్యేక గుర్తింపు సంపాదించిపెట్టిన తిట్టు ఇది. నిజం చెప్పాలంటే, ఇది తిట్టుకాదు. తల్లిని దూషించడం అంతకంటే కాదు. ఈ వాక్యాన్ని మరోలా చెప్పాలంటే, 'నీ తల్లికి గర్భశోకం కలుగుగాక' అనాలి. తల్లికి గర్భశోకం అంటే కొడుకు లేదా కుమార్తెకు చావు రావాలి.

'నీ దుంప తెగ' అనేది కూడా దాదాపు అలాంటిదే. అయితే, నేరుగా ఎదుటి వ్యక్తిని చావాలని తిట్టడం. 'నీ తద్దినం పెట్ట', 'నీ సావుగాను' అనే తిట్ల సరసనే ఇది కూడా చేరుతుంది. నిజానికి దుంప అంటే వేరు అని అర్థం. వేరును తెంపేస్తే మొక్క చనిపోతుంది. మనిషి దుంప తెగడం అంటే చావు రావడమే.

'బేవర్సు'..ఎవరైనా పనీపాటా లేకుండా తిరుగుతుంటే, బేవర్సుగా తిరుగుతున్నాడని అంటారు. ఇది 'బే' (లేని), 'వారిస్' (వారసుడు(అనే రెండు పదాల కలయికతో ఏర్పడిన పదం. వారసుడు లేని వాడిని బేవారిస్ అనేవారు. కాలక్రమంలో అదే 'బేవర్సు'గా మారింది. ఈ పదం పర్షియా నుంచి ఉర్దూలోకి వచ్చింది. అనంతరం తెలుగులోని చొరబడింది. వారసులు లేని వాడు తనకు నచ్చిన పనులు చేస్తూ ఉండవచ్చు. కష్టపడి బతుకుతుండవచ్చు. కానీ, పని చేయని నిర్లక్ష్య వ్యక్తిని బేవర్సు అంటున్నాం.

'పోరంబోకు'.. ఎలాంటి ప్రయోజనం లేని ఖాళీ స్థలాన్ని పోరంబోకు అంటారు. ద్రవిడ భాషల్లో 'పోరంబొక్కు' అనే పదం ఉంది. స్థలాలకు సంబంధించిన పదాన్ని మనుషులకు ఆపాదించేశారు. ఎవరికీ ఉపయోగం లేకుండా బతికే వాడిని పోరంబోకుగా పిలవడం అలవాటైంది.

'బూచి'..పిల్లలను 'బూచి' వస్తుంది అంటూ భయపెడతాం. ఈ పదం ఎలా వాడుకలోకి వచ్చిందనే విషయంలో స్పష్టత లేదు. ఈ పదానికి సంబంధించి రెండు రకాల వదనలు ప్రచారంలో ఉన్నాయి. మొదటిది 'చార్లెస్ జోసెఫ్ బ్రుసీ' పేరు మీద వచ్చిందనే వాదన. దేశ స్వాతంత్ర్యానికి ముందు, నాటి మద్రాసు రాష్ట్రంలో వైస్‌రాయ్‌గా చార్లెస్ జోసెఫ్ బ్రుసీ ఉండేవాడు.

నోబెల్‌ను తిరస్కరించిన అస్తిత్వవాది సార్త్రే

జూన్ 21న జయంతి

రచయితలు ఎవరైనా గుర్తింపు లభించాలని కోరుకుంటారు. అవార్డులు, రివార్డులు వస్తే ఎవరూ కాదనరు. ఇక అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ లభిస్తే, ఆనందంతో పొంగిపోతారు. కానీ, జీన్‌పాల్ సార్త్రే మాత్రం నోబెల్‌ను తిరస్కరించి, చరిత్రలో నిలిచిపోయాడు. తన భావజాలానికి విరుద్ధంగా, ఎలాంటి బహుమతులను అందుకోలేనని స్పష్టం చేసిన సార్త్రే, అస్తిత్వ వాదానికి పట్టం కట్టాడు. ఆ భావనను తన రచనల్లో సమ్మిళితం చేశాడు. ఒక దశాబ్దకాలం అతను నిర్విరామంగా రచనలు చేశాడు. సమాజంలోని బూటకపు సంబంధాలను, అనుబంధాలను ఎండగట్టాడు. సామాజిక విలువల పేరుతో మనుషులపై విధిస్తున్న నిర్బంధాలను బహిరంగంగా సవాలు చేశాడు. 1964 అక్టోబర్‌లో సార్త్రేకు నోబెల్ ప్రకటించినప్పుడు, ఎంతో మంది ఆనందిస్తే, కొంత మంది మాత్రం చెవులు కొరుకున్నారు. సంప్రదాయ వాదాన్ని కాదని, స్వేచ్ఛ పేరుతో అశ్లీల సాహిత్యానికి ఒడిగట్టాడని సార్త్రేపై విరుచుకుపడ్డారు.

అలాంటి రచయితకు నోబెల్ ఏమిటని ప్రశ్నించారు. అయితే, ఆరంభం నుంచే తనదైన పంథాను ఖాయం చేసుకున్న సార్త్రే నోబెల్‌ను తిరస్కరించి, తన వ్యక్తిత్వాన్ని చాటుకున్నాడు. ప్రపంచంలోనే అత్యున్నత పురస్కారంగా భావించే నోబెల్‌ను కాదన్న తొలి వ్యక్తిగా రికార్డు పుటల్లోకి ఎక్కాడు. ఇరవై సంవత్సరాల వ్యవధిలో ఒక జీవితానికి అవసరమైన అన్ని కోణాలను స్పృశించాడు. అనుభవ సారాన్ని గ్రహించాడు. తన ఆలోచనలను, అనుభవాలను ఇతరులతో చర్చించేవాడు. వారినే తన వారసులుగా పేర్కొనేవాడు. జీవిత చరమాంకంలో కంటి చూపు కోల్పోయాడు. దానధర్మాలకు ఎక్కువగా ఖర్చు చేయడంతో, చిల్లగవ్వ లేకుండా మిగిలాడు. అయినప్పటికీ తన దాయాగుణాన్ని వదులుకోలేదు. అలాంటి మానవతా వాది బహు అరుదు. 1905 జూన్ 21న జన్మించిన సార్త్రే, పారిస్‌లో 1980, ఏప్రిల్ 15న తుది శ్వాస తీసుకునే వరకూ తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడ్డాడు. మానవతా విలువలను కాపాడాడు. తన ప్రత్యేకమైన రచనా శైలితో, సాహితీ లోకంలో చిరంజీవిగా నిలిచిపోయాడు.

సాహిత్యంలో నోబెల్ విశేషాలు..

సాహిత్యంలో నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి మహిళ సెల్మా లెగర్లోఫ్. 1909లో ఆమెకు నోబెల్ లభించింది. 1996లో సెల్మా లెగర్లోఫ్ పేరుతోనే ఆమె జీవిత చరిత్ర చలనచిత్రంగా రూపుదిద్దుకుంది. 'జెరూసలేం' అనేది ఆమె ప్రసిద్ధ రచనలలో ఒకటి. భారత్‌కు చెందిన రవీంద్రనాథ్ ఠాగూర్‌కు సాహిత్యంలో 1913 నోబెల్ బహుమతి లభించింది. కేవలం సాహిత్యంలో మాత్రమేగాక, ఇతరత్రా మరే ఇతర వినాగంలోనైనా ఈ అవార్డును పొందిన యూరోపియన్‌కాని లేదా శ్వేతజాతీయేతర వ్యక్తిగా ఠాగూర్ పేరు చరిత్ర పుటల్లో చోటు సంపాదించింది. రష్యాకు చెందిన కవి, రచయిత బోరిస్ పాస్టర్నాక్‌కు 1958లో, సాహిత్యంలో నోబెల్ లభించింది. 'డాక్టర్ జివాగో' అనే సుప్రసిద్ధ నవలలో అతను రష్యా విప్లవం నుంచి రెండో ప్రపంచయుద్ధం మధ్య కాలాన్ని, నాటి పరిస్థితులను వివరించాడు. అయితే, అతను రష్యాకు వ్యతిరేకంగా అందులో వ్యాఖ్యలు చేసినట్టు విమర్శలు ఉన్నాయి. అతని రచనలను ముద్రించడానికి అప్పటి సోవియట్ యూనియన్ అనుమతిచలేదు. అమెరికా, రష్యా మధ్య నెలకొన్న ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని పాస్టర్నాక్ ప్రస్తావించి, తీవ్ర విమర్శలకు గురయ్యాడు. అతనికి లభించిన నోబెల్‌ను సోవియట్ యూనియన్ తిరస్కరించడంతో, గత్యంతరం లేని పరిస్థితుల్లో పాస్టర్నాక్ ఆ అవార్డును వదులుకోవాల్సి వచ్చింది. జీన్ పాల్ సార్త్రే 1964లో నోబెల్‌ను తిరస్కరించినప్పుడు, 'ఒక రచయిత తనను తాను ఒక సంస్థగా మార్చుకోవడానికి అనుమతించకూడదు' అని వ్యాఖ్యానించాడు. 'ది టైమ్ ఆఫ్ ది హీరో', 'ది గ్రీన్ హౌస్' వంటి రచనలతో విశ్వఖ్యాతిని ఆర్జించిన మారియో వర్గాస్ లోసా సాహిత్యంలోగానేక రాజకీయాల్లోనూ చురుగ్గా ఉండేవాడు. 2010లో సాహిత్యానికి నోబెల్ పురస్కారాన్ని అందుకున్న అతను, అంతకు రెండు దశాబ్దాల ముందు, అంటే 1990లో పెరూ దేశాధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేవాడు తొలి రౌండ్ ఓటింగ్‌లో గెలిచినప్పటికీ, చివరికి అల్బెర్టో ఫుజిమోరి చేతిలో ఓడిపోయాడు. బొంబై (ప్రస్తుత ముంబయి)లో జన్మించిన బ్రిటిష్ రచయిత రుడ్యార్డ్ కిప్లింగ్‌కు 1907లో, సాహిత్యంలో నోబెల్ బహుమతి లభించింది. అప్పటికి అతని వయసు 42 సంవత్సరాలు. సాహిత్యంలో నోబెల్ అవార్డును గెల్చుకున్న అతి పిన్నవయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు. అంతేగాక, ఈ గౌరవం పొందిన తొలి ఆంగ్ల భాషా రచయిత కూడా ఆయనే కావడం విశేషం. ఒకప్పటి యుగొస్లేవియాకు చెందిన ఐవో ఆండ్రిక్‌కు 1961లో సాహిత్యంలో నోబెల్ లభించచిది. సెర్బో క్రొయేషియన్ భాషలో రచనలకుగాను నోబెల్ ఇవ్వడం అదే మొదటిసారి. క్రొయేషియాకు చెందిన తల్లిదండ్రులకు అతను బోస్నియాలో జన్మించాడు. జీవితంలో ఎక్కువ భాగం బెల్‌గ్రేడ్ (సెర్బియా)లో గడిపాడు. బహుమతి గ్రహీత, సెర్బోక్రొయేషియన్ భాషలో రచనలకు అవార్డు పొందిన మొదటి వ్యక్తి. అతను క్రోయాట్ తల్లిదండ్రులకు బోస్నియాలో జన్మించాడు మరియు అతని జీవితంలో ఎక్కువ భాగం బెల్గ్రేడ్ (సెర్బియా)లో నివసించాడు. దీనితో బహుభాషా కోవిదుడయ్యాడు. వోలే సోయింకా సాహిత్యంలో నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి ఆఫ్రికన్‌గా పేరు సంపాదించాడు. 1986 లో అతనికి నోబెల్ పురస్కారం లభించింది. నైజీరియా సాహితీ చరిత్రలో ప్రధాన వ్యక్తిగా ప్రసిద్ధి చెందిన సోయింకా, బ్రిటిష్ వలస పాలనను వ్యతిరేకించాడు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశాడు. సైనిక నియంతృత్వాలను తిరస్కరించాడు. అతని రచనల్లో మానవతా వాదమే ప్రధానాంశంగా కనిపించేది. చైనాకు చెందిన గావో జింగ్జియాన్‌కు సాహిత్యంలో నోబెల్ బహుమతిని 2000లో అవార్డు కమిటీ ఇవ్వాలని నిర్ణయించింది. దీనితో అతను నోబెల్‌ను పొందిన మొదటి చైనీయుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 1998లో అతను ఫ్రెంచ్ పౌరసత్వాన్ని స్వీకరించినప్పటికీ, చైనా మూలాలున్న తొలి నోబెల్ గ్రహీతగా ఖ్యాతి సంపాదించాడు. 1989లో అతను రాసిన 'ది ఫ్యూజిటివ్స్' ప్రపంచ ఖ్యాతిని ఆర్జించింది. అయితే, చైనాలో అతని రచనలను నిషేధించారు. తియానన్మెన్ స్క్వేర్ మారణకాండకు సంబంధించిన కొన్ని అంశాలను అందులో ప్రస్తావించడమే నిషేధానికి కారణం.

సత్యశ్రీ

ఈ వారం కవితలు

అమ్మ అడిగింది

కొడుకా నువ్వు దేశం కోసం పోరాడుతావని
బిడ్డా దేశం ఆకలి కేకలతో అల్లాడుతుంది
గూడుకై పాత చీరలతో తాత్కాలిక పరదాలు
నాలుగు మూలలు కట్టుకుని పైన పాత అట్టలతో
ఇల్లు నియమించే గాలి వానతో పక్షి గూడు
వలే
కులిపాయే వచ్చే వరదలో పాత్రలు కొట్టనకు
పోయే..

సంచార జాతిని తలపిస్తూ నెత్తిన మూట సంకన
పిల్లాడితో జీవన పోరాటానికై అడుగులు
ముందుకు
వేస్తూ దేశం అభివృద్ధి పయనంలో వెళ్తుందని
దేశ నాయకులు ప్రగాల్భాలు పలుకుచున్నారు..

బతుకు ప్రయాణంలో మైళ్ళు ప్రయాణిస్తూ
తనువు చాలించిన బాటసారులు ఎందరో..
డ్బై ఐదేళ్ల స్వాతంత్ర్యంలో మనం సాధించిన
ఘనత ఏమిటి..

దేశం కోసం పోరాడి భారత మాత ఒడికి చేరిన
అమరులు ఆశించిన భారతం ఇదేనా..

ఉపాధి ఉద్యోగ అవకాశాలకై యువత పరుగులు
కలల ప్రపంచంలో తల్లిదండ్రులు జీవిస్తూ..
నిజానికి ఆమద దూరంలో సమాజం ఈ జగత్తులో
అనేక పాత్రలతో ఎవ్వరి నాటకాన్ని వాళ్ళు
అందంగా
రక్తి కట్టిస్తున్నారు తెర ముందు అభివృద్ధి
తెర వెనుక ఆకలి చావులు, కుల, మత చిచ్చుతో
కొట్టుకుంటున్నారు..

దేశ రక్షణ ఎవ్వరికీ పట్టదు ప్రజలకు కావాల్సింది
సంక్షేమం, నాయకులకు అధికారం వీటి కోసమే
తప్పన దేశ ఖనిజ సంపద, పేదరిక నిర్మూలనకై
ఏ యువకుడు, నాయకుడు ఆలోచించడు
అందుకే అమ్మ అడిగింది దేశం కోసం పని
చేస్తావని..

మిద్దె సురేష్
9701209355

ఆకులు లేని చెట్టు



ఇపుడు వృక్షాలు భూమిలో
మొలుస్త లేవు
ఇండ్ల లోపల వెలుస్తున్నాయి
చెట్లు కూడా నగరీకరణ
సంతరించుకున్నాయి
చెట్లు ఎండను బరిస్తలేవు మనలెక్కనే
ఏ. సి.గాలికీ అలవాటు పడినయి
చెట్టు కు మనిషి కి విడదీయలేని బంధం
చెట్టంత మనిషి అనేవారు
అశోకుడు చెట్లు నాటాడు
మనం మొక్కలు నాటుతున్నం
బోన్సాయ్ మొక్కలు,
కుర్సాని కుక్కలు పెంచుతున్నాం
మనిషి కూడా కురుసై పోతున్నాడు
మనసు ఇరుకై పోతున్నది
బ్రహ్మం గారు కాలజ్ఞానం లో చెప్పినట్టు!,
చెట్లు వామనావతారం ఎత్తినై
ఇప్పుడు నెత్తి కూడా లేదు
పాదం మోపడానికీ
నీడనియ్యని చెట్టుకు మనిషి సేవ

పక్షులు వాలని చెట్టుకు
పరపతి ఎక్కువ
చెట్టుకు కాయ బరువు కాదు
అనుకునే వాళ్ళం
ఇప్పుడు ఆకులే చెట్టు బరువు
అనుకుంటన్నవి
మనిషికి వేగం ఎక్కువై కాలం
కరువై పోతున్నది
ఆకులు లేని చెట్ల పై
తమాషాగా రెక్కలు లేని పక్షులు!

పి.బక్కారెడ్డి
9705315250

'ఆజాదీ'కి ఓ పర్యాయపదం

నియంతలకి భయమెప్పుడూ
యుద్ధమంటేనో, బాంబులంటేనో కాదు
ప్రశ్నలంటే, ప్రశ్నించే శక్తులంటే భయం

నాగులు కోరల్లో విషముంచుకుని బుసకొట్టేది
బలముందని కాదు
కాలి చెప్పుల అదుల్లకు అదిరి
భయంతోనే...

అబద్దాలతో రొమ్మిరిచి నిలబడొచ్చనుకునే
వాళ్ళు
సత్యం ముందు కురుచనవుతున్నామని
తెలిస్తే...
కుట్రల చిట్టా పేరుస్తారు నిన్ను చిన్నగా చూప
దానికి

సముద్రం గర్భాన రేగు అగ్నిపర్వతాల అలజడులను
అగుపడకుండా దాచగలదేమో కానీ
బద్దలవకుండా ఆపలేదు
ఎగిసి పడే లావాను అడ్డుకోనూ లేదు

అరుంధతీ....
నీ గొంతెప్పుడూ ఏకాకి కాదు
వేల గొంతులు నినదిస్తాయి ఆజాదీ కోసం
నీ భుజమెప్పుడూ ఒంటరీ కాదు
మా భుజాలను నీ భుజంతో అంటుకడతాం
ఆజాదీ కోసం
నీ అడుగులెప్పుడూ ఖాలీగా ఉండవు
లక్షలాదిగా నీ అడుగుల్లో అడుగులేస్తూ ప్రవహిస్తాం
మానవత్వపు పరిమళాలను పంచే ఆజాదీ
కోసం

అరుంధతీ....
నీ పేరిపుడూ 'ఆజాదీ'కి
ఓ పర్యాయపదం

*అంతర్జాతీయ రచయిత్రి, హక్కుల గొంతుక
'అరుంధతీ రాయ్' కి మద్దతుగా...

దిలీప్.వి
సెల్:8464030808

కావాలంటే చరిత్రనడుగు

ఏ కులము నీదంటే
నాకలం

సూర్యాపేటలో కారు ఖాళీ?

హస్తం గూటికి చేరనున్న కీలక నేతలు

ఆర్‌డిఆర్‌తో ఇప్పటికే సంప్రదింపులు

మూహూర్తం కోసం వేచిచూస్తున్న నేతలు

ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: సూర్యాపేట నియోజకవర్గంలో కారు పార్టీకి గడ్డుకాలం మొదలైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తిరుగులేని నేతగా దశాబ్దకాలం రాజకీయాల్లో చక్రం తిప్పిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డికి స్వంత పార్టీ నేతలు చేయి ఇస్తున్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో లేకపోవడంతో ఆ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి చేరేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ రాజకీయ భవిష్యత్ కోసం అధికార పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డితో సూర్యాపేట మండల పరిధిలోని కీలక నేతలు సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అతను ఎప్పుడు సిగ్నల్ ఇస్తే అప్పుడు మంచి మూహూర్తం పెట్టుకోని తమ అనుచరులతో భారీగా చేరేందుకు రెఢీ అవుతున్నారు. బిఆర్ఎస్ నాయకులు, సూర్యాపేట మండల పరిషత్ అధ్యక్షులు బీరవోలు రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామసాని శ్రీనివాసనాయుడు, రామచంద్రాపురం గ్రామ మాజీ సర్పంచ్ భర్త, విద్యావేత్త మాలి అనంతరెడ్డితో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కారుదిగి హస్తం గూటికి చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. పార్టీని వీడనున్న వీరు గత కొంత కాలంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డితో అంటి ముట్టనట్లుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వీరంతా కాంగ్రెస్‌కి చెందిన వారే. మారిన రాజకీయ పరిణామాలతో వారు నాటి అధికార పార్టీ బిఆర్ఎస్‌లో చేరారు. పదేళ్ళ తరువాత తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసిఆర్‌తో పాటు ఆయన ప్రభుత్వం మంత్రులుగా పని చేసిన కొంత మంది అవినీతి ఆరోపణలు ఎదుర్కొవడం రాష్ట్రంలో పార్టీ ఉనికే ప్రమాదకరం గా మారడంతో తమ రాజకీయ భవిష్యత్ కోసం హస్తం గూటికి చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. దీనికి తోడు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా త్వరలో జరగనున్న నేపద్యంలో పార్టీ మారేందుకు వీరితో పాటు అనేక మంది నాయకులు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఇప్పటికే మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో సంప్రదింపులు జరిపిన బిఆర్ఎస్ నేతలు ఆయన పిలుపుతో పాటు మంచి మూహూర్తం కోసం వేచి చూస్తున్నారు. సూర్యాపేట మండలంలోని ఈ కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న రోజే మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులను మరింత మందికి కాంగ్రెస్ కండువా కప్పించేందుకు పావులు కదుపుతున్నారు. ఇదీ ఇలా ఉంటే పార్టీ మారుతున్న ముందే పసిగట్టిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వారిని ఏలాగైన ఆపాలని ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ మారుతారన్న నేతలకు దగ్గరి సంబంధాలు ఉన్న వ్యక్తులను వారి వద్దకు పంపి పార్టీని వీడోద్దంటూ బుజ్జగింపులు చేస్తున్నట్లు సమాచారం. ఎన్ని ప్రయత్నాలు చేసిన తాము కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని నేతలు తెగేసి చెప్తున్న పరిస్థితి. వారం రోజుల్లో వీరి చేరికలు ఎప్పుడైన జరగవచ్చని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి సుంకరి కృషి

ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట: ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారంలో సుంకరి శ్రీనివాస్ నిరంతరం కృషి చేశారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సుంకరి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసి కండక్టర్‌గా 34 సంవత్సరాలు సేవలు అందించడంతో పాటు టిఎంయు యూనియన్ నాయకునిగా మొదటి నుండి పని చేసిన ఆయన వివిధ హోదాలో పని చేశారని గుర్తు చేశారు. సూర్యాపేట డిపో కార్యదర్శిగా ఏకంగా 15 సంవత్సరాలుగా పని చేసి కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చిన నేనున్నాంటూ ముందుండి పరిష్కారించార న్నారు. అటు ఆర్టీసి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పని చేసిన సుంకరి శ్రీనివాస్ అనారోగ్యరీత్య ముందస్తుగా పదవీ విరమణ పొందడం కాస్త బాధాకరం అన్నారు. ఆర్టీసి సంస్థ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ సుంకరి శ్రీనివాస్ సంస్థలో కండక్టర్‌గా పని చేసిన డిఎం శ్రీనివాస్‌గా పేరు తెచ్చుకోని అందరి మన్ననలు పొందారన్నారు. శ్రీనివాస్ సునీత దంపతులను శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంయూ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి థామస్ రెడ్డి, డిప్యూటి ఆర్ఎం శివశంకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల నాయకులు లక్ష్మయ్య, శేషగాని సుధాకర్, బత్తుల సుధాకర్, బెల్లి నర్సయ్య యాదవ్, ఎన్‌సిహెచ్ సైదులు, ఏకాంబరం, ప్రముఖ న్యాయవాది నల్లకుంట్ల అయోధ్య, పిఆర్‌టియు నాయకులు వెంకట్ రెడ్డి, సుంకరి రాజారాం, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

ప్రజాపక్షం/సూర్యాపేట: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సూర్యాపేట జిల్లా ఏడవ కలెక్టర్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు అందేలా కృషి చేస్తాన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతానని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అధికారులు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్చం అందజేసి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 2018 ఐఎఎస్ఎస్ బ్యాంచ్‌కు చెందిన ఆయన స్వస్థలం బిహార్ రాష్ట్రంకు చెందినవారు. గతంలో మహబూబ్‌నగర్ అసిస్టెంట్ కలెక్టర్‌గా, అదనపు కలెక్టర్‌గా పని చేసిన అనంతరం వనపర్తి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించి సూర్యాపేట జిల్లాకు బదిలిపై వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఎఓ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రదాత విగ్రహానికి అవమానం

* నల్లగొండ మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి విగ్రహం నేలపాలు
* ఢిల్లీ పార్లమెంట్లో మునుగోడు గొంతుక వినిపించిన రామకృష్ణారెడ్డి
* రోడ్డు వెడల్పులో విగ్రహాన్ని పక్కన పెట్టిన వైనం
* రామకృష్ణారెడ్డి విగ్రహాన్ని స్థాపించాలని కోరుతున్న మండల ప్రజలు

ప్రజాపక్షం/మునుగోడు: ప్రస్తుతం హైదరాబాదు నుండి నల్లగొండ మీదుగా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళ రాష్ట్రాలకు రైలు వెళుతుందంటే దానికి కారణం నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు మునుగోడు మండల కేంద్రానికి చెందిన కంచర్ల రామకృష్ణారెడ్డి పార్ల మెంట్‌లో కొట్లాడి నల్లగొండకు రైలు మార్గం తీసుకువచ్చాడని స్వతంత్ర సమరయోధులు అప్పటి రాజకీయ నాయకులు కొనియాడుతున్నారు. అంతటి మహోన్నత వ్యక్తికి అప్పట్లో స్వతంత్ర సమరయోధులు మండల సమితి సభ్యులు మునుగోడు మండల కేంద్రంలో చండూరు రోడ్‌లో ఆయన విగ్రహాన్ని స్థాపించారు. అప్పటినుండి ఆ యనకు జయంతులు, వర్ధంతిలు నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధాన రోడ్లను విస్తరించారు. ఆ విస్తరణలో ఆయన విగ్రహాన్ని తీసి గ్రామపంచాయతీ ఆవరణంలో వదిలేశారు. ఆ క్రమంలో ఆయన విగ్రహం ధ్వంసం అయి అప్పటినుండి ఆ విగ్రహం గ్రామపంచాయతీ ఎదురుగా రాళ్ల కుప్పలో వదిలేశారు. పార్లమెంట్‌లో కొట్లాడి నల్లగొండ జిల్లా మీదుగా రైలు మార్గాన్ని తీసుకువచ్చిన కంచర్ల రామకృష్ణారెడ్డి విగ్రహాన్ని ఎవరు పట్టించుకోవడంలేదని మళ్లీ ఎప్పటిలాగే మండల కేంద్రంలో రైలు ప్రదాత రామకృష్ణారెడ్డి విగ్రహాన్ని పునర్ ప్రతిష్టిం చాలని మునుగోడు మండల ప్రజలు కోరుతున్నారు.

బ్రహ్మశ్రీ డా.ఉత్తరపల్లి నరసింహచార్యులకు

'వజ్రమణి స్వర్ణ సింహా బ్రహ్మ' కంకణం ప్రదానం

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు సంస్కృతి సాహితీ సేవాటస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల జాతీయ స్థాయిలో నిర్వహించిన అవార్డులలో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం మాండ్ర చెందిన శ్రీఆం జనేయ స్వామి దేవస్థాన అర్చకులు బ్రహ్మశ్రీ డా. ఉత్తరపల్లి నరసింహచార్యులకు వజ్రమణి స్వర్ణ సింహా బ్రహ్మకంకణా పురస్కారం,ఐరావతం అవార్డు లభించింది. ఆదివారం వరంగల్ హనుమకొండలో ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఈ పురస్కారం దేవాదాయ ధర్మదాయి శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి నాగేశ్వర రావు చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ పర్యవరణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వర్ధనపేట శాసన సభ్యులు నాగరాజు,పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్, హనుమకొండ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,సినిదర్శకులు రామ్ రాథోడ్ వరంగల్ మేయర్ గుండు సుధరాణిట్రస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మాచవరం గౌరిశంకర్ డా. వేము వందనం కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్ గా సి.నారాయణరెడ్డి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయగా నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న దాసరి హరిచందన బదిలీ ఆయ్యారు.ఆమె స్థానంలో నూతన జిల్లా కలెక్టర్ గా సి. నారాయణరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న ఆయన ఆదివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలను చేపట్టారు. ముందుగా నల్లగొండ జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి స్థానిక అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

బిసి సంఘాల డిమాండ్

ప్రజాపక్షం/కరీంనగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని కరీంనగర్ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్, జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం పటేల్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా బిసి సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన తరుణంలో ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖాళీగా ఉన్న విద్యాశాఖలో మంత్రిని ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగానలో అత్యంత కీలకమైన విద్యాశాఖ మంత్రి లేకపోవడం బాధాకరమన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన తరుణంలో విధ్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా విద్యాశాఖ అధికారులు ప్ర భుత్వ పాఠశాలలు, కాలేజీలలో తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రైవేట్ స్కూల్,కాలేజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నస్కూల్ యాజమాన్యాలు, కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఫీజునియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, గుర్తింపు లేని స్కూల్, కాలేజీలను నడుపుతున్న వారిని చట్టపరంగా శిక్షించాలన్నారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జిల్లా ప్రధా న కార్యదర్శి కాటా వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగోని శ్రీనివాస్, బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

టిపిసిసి అధ్యక్ష పదవికి చెక్ పెట్టేందుకేనా?

మంత్రి పొన్నంను టార్గెట్‌గా నిందలు!

బిసి మంత్రిపై సొంత పార్టీ నేతల అక్కసు!

ప్రతిపక్షాలతో అవినీతి ఆరోపణలు చేపిస్తున్నారనే చర్చ

మొన్న బూడిద , నేడు టికెట్ మెషీన్ల స్కాంలపై ఆరోపణలు



ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి: కాంగ్రెస్‌లో విద్యార్థి నాయకుడి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను సొంత పార్టీ నేతలతోనే చిక్కు లు ఎదురవుతున్నాయి. బిసి సామాజిక వర్గానికి చెంది మంత్రిగా ఎదిగిన పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్‌లోని ఓ వర్గం టార్గెట్ చేసినట్లు చర్చ కొనసాగుతోంది. టిపిసిసి రాష్ట్ర అధ్యక్ష పదవికి ముందు వరుసలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆ పదవి దక్కకుండా చేసేందుకు శా యశక్తులా ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇతర పార్టీల్లోని తమకు అనుకూలమైన నేతలతో పొన్నంపై అవినీతి మరకలు అంటించి అధిష్టానం ముందు దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆ పార్టీలోనే చర్చించుకుంటున్నారు. ఇటీవల బూడిద ఓవర్‌లోడ్ రవాణా.. తాజాగా ఐటిఐఎం (టికెట్ మెషీన్ల) కొనుగోళ్లలో స్కాం అంటూ ఆయనపై వస్తున్న ఆరోపణలే అందుకు నిదర్శనంగా తెలుస్తోందని చర్చ నడుస్తోంది.

గత 2019 ఎంపి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అనంతరం పొన్నం ప్రభాకర్ మానసికంగా కుంగిపోయారు. అదే సమయంలో పార్టీలోని మరో వర్గం ఆయన పార్టీ మారుతాడనే ప్రచారాన్ని బలంగా కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీలో పొన్నం ప్రభాకర్‌ను ఒంటరిని చేయాలనే వ్యూహాలు కొనసాగాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పొన్నం హుస్నాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలవడం, మంత్రివర్గంలో ఆయనకు చోటు దక్కకుండా ప్రత్యర్థులు పావులు కదిపినా.. పొన్నం తాజా ప్రభుత్వంలో బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రిగా పదవి లభించింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం, ప్రస్తుతం టిపిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కొనసాగుతుండడంతో తాజాగా టిపిసిసి అధ్యక్ష పదవికి కీలకనేతను ఎంపిక చేయాలని అధిష్టానం భావిస్తోంది. అయితే టిపిసిసి అధ్యక్ష పదవికి బిసి నేతగా పొన్నం ప్రభాకర్ పేరు బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీలో ఆయనకు ముందు నుంచి చెక్ పెట్టడానికి ప్రయత్నిస్తున్న ఓ వర్గం టిపిసిసి అధ్యక్ష పదవి రేసు నుంచి పొన్నంను తప్పించడానికి తమ వ్యూహాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సొంత పార్టీల నేతలే ప్రతిపక్ష పార్టీలలోని తమకు అనుకూలమైన వారితో పొన్నంపై అవినీతి ఆరోపణల పేరిట దాడి చేపిస్తున్నారనే చర్చ కాంగ్రెస్‌లోనే సాగుతోంది. గత కొన్ని సంవత్సరాల నుంచి ఎన్టిపిసి నుంచి తదితర ప్రాంతాల అవసరాల మేరకు ఆ కాంట్రాక్టర్ బూడిద రవాణా కొనసాగిస్తున్నారు. ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికలోడుతో బూడిద రవాణా కొనసాగుతుందని, సుమారుగా వంద కోట్ల స్కాం మంత్రి పొన్నం ప్రభాకర్ కనుసన్నల్లో జరిగిందంటూ ఆరోపించారు. కానీ గత గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి చక్రం తిప్పిన సంధర్భంలోనూ ఈ బూడిద రవాణాతో పాటు పెద్దపల్లి జిల్లా నుంచి హుజురాబాద్ నియోజకవర్గం గుండా అధిక లోడుతో అక్రమ ఇసుక రవాణా జరిగిందని అప్పటి ప్రతిపక్షాలు ఆందోళనలు చేపట్టిన సంధర్భాలూ ఉన్నాయి. అదే కౌశిక్ రెడ్డి పొన్నం ప్రభాకర్‌పై ఆరోపణలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

తాజాగా బిఆర్ఎస్ నేత క్రిశాంక్ ఆర్టీసీలో ఐటిఐఎం (టికెట్ మెషీన్ల) కొనుగోళ్లలో భారీ దోపిడీ జరిగిందంటూ ఆరోపించడం మరింత అగ్గిరాజుకుంది. ఉన్నట్టుండి టిపిసిసి అధ్యక్ష నియామకం ముందు అధ్యక్ష రేసులో ప్రధానంగా ఉన్న పొన్నం ప్రభాకర్‌పై ఆరోపణలు రావడంతో అధిష్టానం ముందు ఆయన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. సొంత పార్టీలోని మరో వర్గం కీలకమైన నేతలు ఆయనకు చెక్‌పెట్టేందుకు ప్రతిపక్ష పార్టీలోని తమ అనుకూలమైన వారితో పొన్నంపై అవినీతి ఆరోపణలు చేపిస్తున్నారని కాంగ్రెస్‌లోనే చర్చ కొనసాగుతుండడం కొసమెరుపు.

అక్రమ ఆవుల రవాణ పట్టివేత

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఒక డిసిఎంలో తరలిస్తున్న 12 ఆవులు పట్టబడి చేసి,ఆవులను తరలి స్తున్న నిడమనూరు గ్రామానికి చెం దిన చెరుకుపల్లి సతీష్‌పై కేసు నమో దు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రా మ్మూర్తి తెలిపారు. ఆదివారం ఉదయం పెట్రోలింగ్ చేస్తుండగా ఈ ఆవులు గల డిసిఎం పట్టుబడిందన్నారు. ఆ ఆవులను గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

చిన్నారికి గాయాలు

ప్రజాపక్షం/వేములపల్లి : బొలోరో వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ డి.విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో నివాసముంటున్న మల్లికంటి కళ అలియాస్ కళావతి (40) తన మనవరాలును ఎత్తుకొని వేములపల్లి కేంద్రంలో ఓ పని నిమిత్తం ఉదయం సుమారుగా 10 గంటల 30 నిమిషాలకు జడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ సమీపంలో అద్దంకి నార్కట్‌పల్లి రోడ్డు వెంట మట్టి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బాపట్ల జిల్లా, బల్లికురవ మండలం, కూకట్లపల్లి గ్రామానికి చెందిన తాళ్ల అంజిరెడ్డి అనే వ్యక్తి టిఎస్05యూఎఫ్6282 నెంబర్ గల బొలోరో వాహనంతో అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొట్టడంతో కళమ్మ తలకు, కాళ్లకు, తీవ్ర గాయాలై తన మనవరాలు ఐషు తలకి బలమైన గాయాలయ్యాయి. సమాచారం మేరకు కళమ్మను, తన మనవరాలు ఐషులను మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో కళమ్మచనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మనవరాలు ఐషును మెరుగైన వైద్యం కోసం మిర్యాలగూడలోని స్టార్ హాస్పిటల్ కి తరలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

కామ్రేడ్ కుంభం లక్ష్మయ్య మృతి పార్టీకి తీరనిలోటు

ప్రజాపక్షం/డిండి: సిపిఐ సినియర్ నాయకుడు, కమ్యూనిస్టు పార్టీ బుర్రకథ కళాకారుడిగా ప్రజల్లో చైతన్యం కల్పించి, నాడు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు కుంభం లక్ష్మయ్య ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఆదివారం పలువురు కమ్యూనిసు నాయకులు కందుకూరు గ్రామంలోని లక్ష్మయ్య పార్థివదేహంపై ఎర్రజెండా ను కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంభం లక్ష్మయ్య 1972నుండి పార్టీలో చురుకుగా పాల్గొంటూ, అనంతరం సిపిఐ బుర్రకథ దళంలో చేరి కళా కారుడిగా నాడు పార్టీ బలోపేతానికి ప్రజలను చైతన్య పరచడంలో లక్ష్మయ్య పాత్ర మరువ లేనిదన్నారు. ఆయన భార్య కాశమ్మ పార్టీలో ఎంపిటిసిగా పనిచేశారని అన్నారు. నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా లక్ష్మయ్య తుది శ్వాస వరకు పార్టీలో పనిచేసి గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, మండల కార్యవర్గ సభ్యులు రవీంద్రశర్మ, శాఖ కార్య దర్శి శ్రీను, వెంకులు, రాములు, వెంకటయ్య, అయోధ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.

సిపిఐ బలోపేతమే లక్ష్యం

గ్రామస్థాయి నుంచి సైద్ధాంతిక శిక్షణ
స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి
సిపిఐ జిల్లా కౌన్సిల్‌లో హేమంతరావు

ప్రజాపక్షం/ ఖమ్మం: పార్టీ బలోపేతం, విస్తరణే లక్ష్యంగా రూపొందించిన ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగి సత్ఫలితాలను సాధించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. ప్రతి కార్యకర్తకు రాజకీయ సైద్ధాంతిక అవగాహన ముఖ్యమని అందుకొరకు గ్రామస్థాయి నుండి సైద్ధాంతిక అవగాహన కలిగించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం జమ్ముల జితేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ప్రత్యేక రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిజెపిని ఇంటికి పంపించేందుకు దేశ ప్రజలు సిద్ధమయ్యారని ఇండియా కూటమిలో నెలకొన్న అనివార్య పోటీలు బిజెపి మిత్ర పక్షాలు కొన్ని రాష్ట్రాలలో మంచి ఫలితాలు సాధించడం మోడీ అధికారం చేపట్టేందుకు కారణమైందన్నారు. బిజెపి రామనామం, అయోధ్య నినాదాలు పని చేయలేదని హేమంతరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రజల చూపు ఇప్పుడు రుణమాఫీ పై ఉందని రుణమాఫీ విధి విధానాలు రూపకల్పనకు ముందు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఆలోచన చేయాలని, హామీ నెరవేరడమే లక్ష్యంగా రుణమాఫీ నియమ, నిబంధనావళి ఉండాలని హేమంతరావు సూచించారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆందోళనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చిత్త శుద్ధి చూపని నేపథ్యంలో ఆందోళనల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని పార్టీ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో 14, 15 తేదీలలో నిర్వహించిన శిక్షణా తరగతులు విజయవంతమయ్యాయని నియోజక వర్గ మండల, గ్రామ స్థాయిలో సైతం కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు కార్యక్రమం రూపొందించడం జరిగిందని రెండు మాసాల్లో పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. పార్టీ కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రవేశపెట్టారు.

కమ్యూనిస్టు బలపడితేనే న్యాయం

ప్రజాపక్షం/టేకుమట్ల : మండల కేంద్రంలో సీపీఐ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ బలపడితే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు.బిజేపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన గతం కంటే ప్రజా ఆదరణ తగ్గిందని అందుకే సీట్లు తగ్గాయాన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,రైతులకు రూణమాఫీ ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.కమ్యూనిస్టులకు ఉద్యమాలు పోరాటలే కర్తవ్యం అని అన్నారు.భూపాలపల్లిలో ఫోడు భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చినట్టే ఇచ్చింది ఇంత వరకు ఆ సమస్య పరిస్కరం కాలేదని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్కరించాలన్నారు.రైతు బంధు ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుతం వేంటనే విడుదల చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోత్కు ప్రవీణ్,మొగుళ్లపల్లి మండల కార్యదర్శి నభీ,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రేణుకుంట్ల ప్రవీణ్,ఎఐఎస్ఎఫ్‌జిల్లా ఆధ్యక్షుడు కె లక్ష్మణ్,సిపిఐ నాయకులు పల్లె సమ్మయ్య,రామచంద్రు,పుష్ప,భాస్కర్,ఈర్ల దేవెందర్ తదతరులు పాల్గొన్నారు.

నాచగిరి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

ప్రజాపక్షం/గజ్వేల్: తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుండే ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు జంట నగరాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం కనిపించగా, భక్తుల రద్దీకి అనుగుణంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ నేతృత్వంలో సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేశారు. కాగా ఆలయానికి సమీపంలోని హల్దీ నదిలో భక్తులు తమ పిల్లాపాపలతో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకోగా, ఈ సందర్భంగా నాచగిరి, శ్వేత గిరి కొండలు స్వామివారి నామస్మరణతో మార్మోగింది. ముఖ్యంగా ఆదివారం సెలవు దినం కావడం, సెలవులు పూర్తవడంతో భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలసి వచ్చి శ్రీ సత్యదేవుడి వ్రతాలు, కళ్యాణం తదితర నిర్వహించి మొక్కులు చెల్లించుకోగా, అనంతరం వారికి ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం/బెజ్జంకి: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు ఆదివారం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,రాష్ట్ర నాయకులు పులి కృష్ణ,తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

గోదావరిలో యువకుడు గల్లంతు

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమ గోదావరి నదిలో వరంగల్ పట్టణానికి చెందిన గరికపాటి అఖీల్ (19) అనే యువకుడు ఆదివారం తన కుటుంబ సభ్యులతో కాళేశ్వరం దర్శనానికి వచ్చి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తు ప్రమాదవశాత్తు లోతు ప్రవాహంలో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ గోదావరి తీరానికి చేరుకొని బోటులో స్వయంగా గల్లంతైన ప్రాంతాన్ని పరిశీలించారు. గోదావరిలో గల్లంతైన యువకుని జాడ కోసం జాలర్లు గాలింపు చర్యలు చేపట్టారు.

సత్య శారదదేవి బాధ్యతల స్వీకరణ

ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి : వరంగల్ జిల్లా కలెక్టర్ గా డాక్టర్ సత్య శారద దేవి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీలో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా శారదదేవిని నియమించారు. విధుల్లో చేరిన కలెక్టర్‌ను డీఈవో వాసంతి, డీసీవో సంజీవరెడ్డి, జెడ్పీ సీఈవో రామిరెడ్డి, డీపీఆర్‌వో అయ్యూబ్ ఆలీ, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీవోలు దత్తు, కృష్ణవేణి, ఎల్‌డీఎం రాజు, కలెక్టరేట్ ఏవోలు శ్రీకాంత్, అబీద్ ఆలీ, పలువురు తహసీల్దార్లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పలువురు జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించి అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో సహకరించాలని సూచించారు.

చిన్నారులపై అత్యాచారాలు అరికట్టండి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి

ప్రజాపక్షం/హన్మకొండ : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని ఓ రైస్ మిల్లులో ఆరేళ్ల చిన్నారిపై హత్యాచారం చేసి, హత్య చేసిన నిదితుడిని కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి డిమాండ్ చేశారు. చిన్నారులపై అత్యచారం చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో ఆదివారం హన్మకొండలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి మాట్లాడుతూ రోజురోజుకు చిన్నారులపై అత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో ఆరేళ్ల చిన్నారిపై, కొత్తగూడెం జిల్లాలో తొమ్మిదేళ్ల పాపపై అత్యాచారం ఘటనలు చోటు చేసుకోవడం దారుణమని, ఈ ఘటనలలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సీనియర్ నాయకురాలు చాడా పుష్పమాల, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాసమల్ల దీనా, జిల్లా మాజీ అధ్యక్షురాలు అలుగోజు శ్రీలత, జిల్లా సంయుక్త కార్యదర్శి గడ్డం లలిత, తిరుమల, కందుల కవిత, లకావత్ లక్ష్మి, పి.రజిత, ఇల్లందుల పద్మ, హస్మాభేగం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భరోసా

ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట : ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా వైద్యం కోసం తన సహకారంతో భరోసా కల్పిస్తున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్ అన్నారు. మద్దూరు మండలంలోని సలాఖపూర్ గ్రామానికి చెందిన ఎర్ర మల్లేశంకు గుండె సంబంధిత వ్యాధితో తీవ్ర బ్బందికి గురౌతున్నారని కుటుంబ సభ్యుల అభ్యర్థనతో వైద్యకర్చులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్ కుమార్ గౌడ్‌ను సంప్రదించగా వెంటనె స్పందించిన కిరన్ గౌడ్ వారి గురించి రాష్ట్ర దేవాదయ మరియు అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో మాట్లాడి ఎల్‌వోసి ద్వార, 1లక్ష 60వేల రూపాయలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరన్‌కుమార్ గౌడ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర దేవాదయ మరియు అటవీశాఖ మంత్రి కొండా సురేఖకు, నాగపురి కిరన్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఎల్ఒసి మంజూరు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దొంగ పట్టా పాస్ పుస్తకాల రద్దుకు డిమాండ్

ప్రజాపక్షం/చిట్యాల: మండలంలోని నవాబ్ పేట గ్రామ శివారులో గల సర్వే నంబర్ 45 గల చెరువు శిఖం భూమి లోగత 100 సంవత్సరాల నుండి ఎస్సీ మాదిగ కుటుంబాలకు చెందినవారు కాస్త లో ఉన్నామని నవాబు పేట గ్రామానికి చెందిన దళితులు తెలిపారు. వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్‌రెడ్డి తమకు తెలియకుండా తమ భూమిని పట్టా పాస్‌బుక్ చేయించుకున్నదే కాకుండా అర్ధరాత్రి వేలల్లో ఆ భూమిలో నుండి జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో మట్టి తరలిస్తుండగా అట్టి భూమి మాది అని అందులో నుండి మట్టి తరలించొద్దని అనగా అది తన పట్టా అంటూ ఆయన అన్నారని, తమకు తెలియకుండా తమ భూమిని పట్టా చేసుకున్న సాయి సుధా రత్నాకర్‌రెడ్డి పేరును పహానిలో నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం ఇవ్వడం తోఅధికారులు, మాజీ సర్పంచ్ కలిసి ఎస్సీ మాదిగ కుటుంబలకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమకు సరియైన న్యాయం చేయాలంటూ వారు అధికారులను కోరారు. ఎస్సీ కాలనీవాసులు చిలుముల రాజయ్య, చిలుముల శ్రీనివాస్, బొజ్జపల్లి భద్రయ్య, రవీందర్,రాజయ్య, గొజ్జపల్లి సాంబయ్య, శిలుముల స్వరూప, బొజ్జపల్లి చందు, పలువురు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీ అందజేత

ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : ఈనెల 13, 14న విద్యుత్ సంస్థల రాష్ట్రస్థాయి నల్గొండ ఆపరేష్ సర్కిల్ ఆధ్వర్యంలో సూర్యపేటలో జరిగిన టీజీ ట్రాన్స్‌కో డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ కబడ్డీ, చెస్ టోర్నమెంటు 2024.25లో చెస్ టీమ్ ఈవెంట్‌లో ఓఎంసీ వరంగల్ టీజీ ట్రాన్స్‌కో ఓవరాల్ టీమ్ ఛాంపియన్ షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ టోర్నీలో అసిస్టెంటు ఇంజినీర్లు రాకేష్‌గౌడ్, పుల్యాల రాజిరెడ్డి, బోరేవంచ రంగారావు ఆర్టిజన్ గ్రేడ్. 1, తీగల కల్యాణ్ మురళి ఆర్టిజన్ గ్రేడ్. 2, శ్రీనివాస్‌రెడ్డి జేఎల్ఎం పాల్గొన్నారు. సింగిల్స్‌లో వరంగల్ ట్రాన్స్‌కోకు చెందిన రాకేష్‌గౌడ్, అసిస్టెంటు ఇంజనీర్ విజేతగా నిలిచారు. వచ్చే నెలలో నిర్వహించే జాతీయ స్థాయి చెస్ టోర్నమెంటుకు సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాన్స్‌కో జోనల్ చీఫ్ ఇంజినీర్ శ్రీరాంకుమార్, వరంగల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ స్పోర్ట్స్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జాయింట్ సెక్రటరీ రాజిరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్, ట్రెజరర్ కందికొండ మోహన్, జూనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్, అసిస్టెంటు ఇంజనీర్ స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు డాక్యుమెంట్ల కాంట్రాక్ట్‌ను తొలగించండి

ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లిప్రతినిధి : భూపాలపల్లి ఏరియాలో ఓ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తి మున్సిపాలిటీ నుండి తప్పుడు అనుభవం ఉన్నట్లు డాక్యుమెంట్స్ సంపాదించి సింగరేణి సంస్థలో భూపాలపల్లి, రామగుండం 2 ఏరియాలో ఓ సెక్యూరిటీ అండ్ సివిల్ సర్వీసెస్ పేరు మీద సింగరేణి అధికారుల సహకారంతో కాంట్రాక్టు సంపాదించినట్లు అతనిపై చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ, ఏజెన్సీ పేరుతో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి వేలకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసినట్టు ఆయన ఆరోపించారు. ఈ విషయంపై సమాచార హక్కు చట్టంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఆసిఫాబాద్ కు చెందిన కే ఆంజనేయులు గౌడ్ అనే వ్యక్తి సమాచారం హక్కు చట్టం కింద భూపాలపల్లి మున్సిపాలిటీలు కమిషనర్ నుండి తీసుకున్న సమాచారం ప్రకారం సదర్ సెక్యూరిటీ ఏజెన్సీ అనే సింగరేణి కాంట్రాక్టు పొందడానికి తగిన అనుభవం లేదని మోక్ష పూర్ణ అలై సెక్యూరిటీస్ సర్వీసెస్ అనే పేరున ఉన్న కాంట్రాక్ట్ యొక్క రికార్డును తప్పుడు పద్ధతిలో తన సెక్యూరిటీస్ పేరు మీదికి మార్చి గతంలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అధికారి ఇచ్చిన తప్పుడు సమాచారం మూలంగా ఆ సెక్యూరిటీ ఏజెన్సీ సింగరేణి అధికారులని లోబరుచుకొని కాంట్రాక్టు పొందినట్లు తమ విచారణలో తేలినట్లు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎం.రమేష్ బహిర్గతం చేశారు. సదరు మోక్ష పూర్ణ అలైహి సెక్యూరిటీకి పేరును తన సెక్యూరిటీ పేరు మీద గార్డులను నియమించి నట్లుగా మున్సిపల్ మున్సిపాలిటీ నుండి 11 లక్షల రూపాయలు అక్రమంగా దండుకునే ప్రయత్నం చేయగా ఈ అవినీతి అక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లగానే అట్టి అక్రమ చెల్లింపులను నిలుపుదల చేయించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సత్యనారాయణ రావు చొరవ చూపినందుకు అభినందిస్తూ ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అడ్డుకోవడం హర్షం వ్యక్తం చేశారు. అలాగే మున్సిపాలిటీ నుండి టెండర్ లేకుండా ఇష్టారాజ్యంగా ప్రైవేట్ గార్డులను నియమించినట్లు రికార్డులు రాసి గతంలో కూడా లక్షలాది రూపాయలు మున్సిపాలిటీ నుండి దండుకున్నట్లుగా తెలిసిందని, అట్టి స్కాంపై విచారణ జరిపించాలని సదరు సెక్యూరిటీస్ యొక్క తప్పుడు డాక్యుమెంట్ల పరిశీలన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, రాష్ట్ర లేబర్ కమిషనర్ హైదరాబాద్ కి చేసిన సిఫారసు మేరకు ఆ సెక్యూరిటీ యొక్క లేబర్ లైసెన్స్ ను ప్రభుత్వం రద్దు చేసిందని, దాని ప్రకారం ఆర్ జి టు ఏరియాలో అక్రమంగాఆ సెక్యూరిటీ పొందిన కాంట్రాక్ట్ కి సింగరేణి అధికారులు రద్దు చేయాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆదేశించగా భూపాలపల్లి ఆదేశించగా సదర్ కాంట్రాక్టుని రద్దు చేయగా భూపాలపల్లి సింగరేణి అధికారులు మాత్రం గత నెల అదే సెక్యూరిటీస్ కాంట్రాక్టు ని అనుమతించినట్లు బ్రాంచ్ సెక్రటరీ రమేష్ అధికారుల నిర్ణయాన్ని తప్పుపట్టారు. గతంలో ఇదే విధంగా ఈ అంశంపై సింగరేణి అధికారులు ఈ ఏజెన్సీస్ సమర్పించిన తప్పుడు డాక్యుమెంట్స్ పై భూపాలపల్లి మున్సిపాలిటీ కి వెళ్లి మున్సిపాలిటీ వారు ఇచ్చిన సమాచారాన్ని తూతూ మంత్రంగా ముగించి సెక్యూరిటీ వారు అక్రమంగా కాంట్రాక్టు పొందటానికి దీనిపై కూడా సింగరేణి యాజమాన్యం పునర్విచారణ చేయవలసిన అవసరం ఉందని రమేష్ అన్నారు. అలాగే తప్పుడు పద్ధతిలో కాంట్రాక్ట్ అభ్యర్థన లేకుండా 22 మంది ప్రైవేటు వ్యక్తులను సెక్యూరిటీ గార్డుగా పని ఇప్పిస్తానని 44లక్షలరూపాయలు వసూలు చేసినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. సిబిఐ లేదా విజిలెన్స్ విచారణ చేయించి జీవి టిసి రికార్డులను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జోసఫ్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిపై ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ఆరు సంవత్సరాల బాలికపై జరిగిన అత్యాచార, హత్య ఘటనకు నిరసిస్తూ నిందితుడి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేల్ల జోసఫ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాల్లో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ ఉపాధి కోసం రైస్ మిల్లులో పనిచేస్తూ జీవనం గడుపుతున్న వ్యక్తి అభం శుభం తెలియని ఆరు సంవత్సరాల పసిపాపను తల్లి పక్కనే పడుకున్న పసిపాపను తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని వెంటనే ఉరి తీయాలని అంబేద్కర్ సెంటర్ వద్ద నిందితుడి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన తెలియజేశారు. తెలంగాణలో ఇదివరకు కూడా అనేక ఘటనలు జరిగిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు విహరిస్తుంది అని పసిపాపలు ఎంతమంది తన ప్రాణాలను పోడగొట్టుకుంటారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలపై అత్యాచారం,హత్యలు చేస్తే బహిరంగంగాఉరి తీయడానికి చట్టం చేయాలని జోసెఫ్ డిమాం డ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పోతుల పవన్, పంగ మహేందర్, జడల రాజేశ్వరి, గోలి లావణ్య, రేవెల్లి రాధిక, కసర బోయిన ఓంకార్, మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, చల్లూరి రక్షిత తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణింపు

ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ప్రజాపక్షం/హనన్‌పర్తి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడ ల్లో రాణించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి కాలం కిక్ బాక్సింగ్ కోచింగ్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేకేఆర్ నాగరాజు పాల్గొని కోచింగ్‌లో ఉత్తీర్ణులైన వారికి జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాక్సింగ్ అనేది ఒక పోరాట క్రీడ ఒక యుద్ధ కళ. దీనిలో ఇద్దరు వ్యక్తులు సాధారణంగా రక్షణ చేతి తొడుగులు, హ్యాండ్ ర్యాప్‌లు, మౌత్ గార్డ్‌లు ఇతర రక్షణ పరికరాలను ధరించి ఒకరిపై ఒకరు పంచ్‌లు విసురుకుంటారు. విద్యార్థులు వేసవి కాలంలో జల్సాలకు తిరగడం కాకుండా ఈ ఉచిత బాక్సింగ్ కోచింగ్ ఉపయోగించుకొని ఉత్తీర్ణులైన వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో పాల్గొనేలా కష్టపడాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. మండలాధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, ఎంపీపీ కేతపాక సునీత, మాజీ జడ్పీటీసీ ఎల్ఐసీ వెంకన్న, మాజీ మార్కెట్ ఏఎంసీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ నర్సింహరాములు, ఆరెల్లి వెంకటస్వామి, పోతురాజు ప్రభాకర్, బల్సుకు శ్రీనివాస్, నాన్నంశెట్టి స్వామి, మండల పరిధిలోని గ్రామాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

19న 'ములుగు'లో మెగాజాబ్‌మేళా

ప్రజాపక్షం/ఏటూరునాగారం: గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగ యువతీ యువకులు ఈ నేల 19న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు ములుగు మండలంలోని ఇంచేర్ల గ్రామములోని ఎంఆర్ గార్డెన్ లో 58 కంపెనీలు విప్రో, ముథ్ డ్ గ్రూప్స్,అపోలో ఫార్మసీ, వరుణ్ మోటార్స్, నెక్సా మోటార్స్, ఆక్సస్ బ్యాంక్ వెట్రో సాఫ్టక్ సొల్యూషన్ మేడ్ ప్లస్, ఎగ్జెట్ ఐ సొల్యూషన్, సేవన్ టెక్ ఐటి సొల్యూషన్ శ్రీ చైతన్య విద్య సంస్థలు వంటి 58 కంపెనీలు మెగాజాబ్ మేళా లో పాల్గొంటాయి విద్యార్హతలు 7వ తరగతి నుండి డిగ్రీ తో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి, వారి విద్య అర్హతను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుంది అని కావున ములుగు నియోజకవర్గం జిల్లా లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువతి యువకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్‌లను బదిలీ చేయగా అందులో భాగంగా హన్మకొండ కలెక్టర్‌కు స్థానచలనం జరిగిన విషయం తెలిసిందే. ఆదివారం హన్మకొండ నూతన కలెక్టర్‌గా నియమితులైన పి.ప్రావీణ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు జిల్లా అదనపు కలెక్టర్‌లు రాధికా గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్ఒ వై .గణేష్ పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. కాగా ఇప్పటి వరకు హన్మకొండ జిల్లా క

ఆ ఆరోపణల్లో నిజం లేదు...

టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం

ప్రజాపక్షం / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్ ఆర్‌టిసి)లో ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్‌సిస్టం (ఏఎఫ్‌సిఎస్)అమలు విషయంలో చేస్తోన్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఉన్నతస్థాయి కమిటి సిఫారసు మేరకు బోర్డు అనుమతితోనే ఈ వ్యవస్థను సంస్థ అమలు చేయడం జరుగుతోందని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని చేస్తోన్న నిరాధారమైన ఆరోపణలను ఖండిస్తున్నట్లు టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం పేర్కొంది. నియమ నిబంధనలకు లోబడి బోర్డు అనుమతితోనే సంస్థలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోందని వెల్లడించింది. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంను అమలు చేయాలని టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం 2022లోనే నిర్ణయించినట్లు పేర్కొంది. బస్సుల్లో యూపిఐ, డెబిట్, క్రెడిట్ కార్డులతో కూడిన డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్ కార్డ్స్ , మొబైల్ టికెట్స్, మొబైల్ బస్ పాస్‌ల సౌకర్యం కల్పిస్తూ.. సేవలను మరింతగా సులభతరం చేయడమే ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం అని వివరించింది. ఈ వ్యవస్థ వల్ల రియల్ టైం సమాచారం ఎప్పటికప్పుడు సంస్థకు తెలుస్తుందని ఈ సమాచారంతో ప్రయాణికుల డిమాండ్ మేరకు రద్దీని బట్టి సర్వీసులను ఏర్పాటు చేసుకోవచ్చునని , ప్రస్తుత టికెటింగ్ వ్యవస్థ కంటే ఇది ఎంతో మెరుగైనదని తెలిపింది. డిజిటల్ టికెటింగ్ కు సంబంధించిన టెండర్ ప్రకటనను 2022 నవంబర్ 2న టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం విడుదల చేసిందని, అప్పుడు ఈ టెండర్ ప్రక్రియలో ఆరు కంపెనీలు పాల్గొన్నాయని తెలిపింది. టెండర్‌లో ఇంటలిజెంట్ టికెటింగ్ మిషన్ల సప్లై, డిజిటల్ టికెటింగ్, సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్, రోజు వారీ నిర్వహణకు కావాల్సిన సర్వర్లు, సాంకేతికత, మ్యాన్ పవర్, తదితర సర్వీసులు ఉన్నాయని పేర్కొంది. ఆన్ లైన్ టికెట్ రిజర్వేషన్ కు సంబంధించిన సర్వీస్ ప్రొవైడర్ గడువు ముగుస్తుండటంతో ఆన్ లైన్ రిజర్వేషన్ తో పాటు డిజిటల్ టికెటింగ్ సౌకర్యం ఒకటే సర్వీస్ ప్రొవైడర్ దగ్గరుంటే నిర్వహణ సులువుగా ఉంటుందని యాజమాన్యం భావించిందని వెల్లడించింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల శాఖ ప్రజా రవాణా వ్యవస్థలో సాంకేతికత అమలుకు రూ.20.97 కోట్లు నిధులను సంస్థకు మంజూరు చేసిందని, ఆ నిధులతో ఐటమ్స్‌ను సొంతంగా కొనుగోలు చేయాలని సంస్థ నిర్ణయించినట్లు తెలిపింది. కాగా పై రెండు కారణాల వల్ల ఆ టెండర్ ను 2023 జూన్ 3న రద్దు చేయడం జరిగిందని తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న మహాలక్ష్మి

మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు స్మార్ట్ కార్డులు జారీ చేయాలని భావిస్తున్నందున.. ఛలో మొబిలిటీ అనుభవం ఉపయోగపడుతుందని యాజమాన్యం గుర్తించిందని తెలిపింది. సంస్థకు సాంకేతికపరమైన భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కంపెనీ సరైనదని కమిటి నిర్ధారించిందని, పలు దఫాలుగా ఛలో మొబిలిటితో చర్చించి ఇతర రాష్ట్రాల రేట్లను పరిశీలించిందని వెల్లడించింది. తక్కువ ధరకు ఇక్కడ ఏఎఫ్‌సీఎస్ అమలుకు అంగీకరించడంతో.. ఆ కంపెనీతో ఒప్పందం చేసుకోవాలని సూత్రప్రాయంగా సంస్థ నిర్ణయించి బోర్డుకు సిఫారసు చేసిందని వివరించింది. ఉన్నతస్థాయి కమిటి నివేదిక ఆధారంగా బోర్డు అనుమతితో 2024 మార్చ్ 15న చలో మొబిలిటీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్ఓఐ) ఇచ్చినట్లు పేర్కొంది. టిజిఎస్ ఆర్‌టిసిలో టెండర్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని తెలిపింది. టిజిఎస్ ఆర్‌టిసిలో సాంకేతిక అంశాలకు సంబంధించిన ఏ టెండర్ ప్రక్రియ అయినా ఆఫ్ లైన్ పద్ధతిలోనే జరుగుతుందని నోటిఫికేషన్, సంబంధిత సవరణలతో కూడిన డాక్యుమెంట్లను సంస్థ అధికారిక, ప్రభుత్వ వెబ్ సైట్లలో పొందుపరుచడం జరుగుతుందని తెలిపింది. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ సౌకర్యవంతమైన, వేగవంతమైన సేవలందిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింతగా చేరువ చేసేందుకు రెండున్నరేళ్లుగా ఎన్నో కార్యక్రమాలను సంస్థ అమలు చేస్తూ వస్తోందని అనేక సంస్కరణలను చేసి విప్లవాత్మక మార్పులను సంస్థలో తీసుకురావడం జరిగిందని, బోర్డు పారదర్శకంగా నిర్ణయాలు తీసుకుని.. వాటిని సమర్థవంతంగా అమలు చేయడం వల్లే దేశంలోనే అత్యుత్తమ ప్రజా రవాణా సంస్థగా నేడు టిజిఎస్ ఆర్‌టిసి నిలిచిందని తెలిపింది. టిజిఎస్ ఆర్‌టిసి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొంది.

న్యాయవాదికి తెలంగాణ స్ఫూర్తి అవార్డు ప్రదానం

ప్రజా పక్షం/ ఇచ్చోడ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని అడెగామ(కే)గ్రామానికి చెందిన న్యాయవాది సంగెం సుదీర్ కుమార్ కు ఆదివారం తెలంగాణ స్ఫూర్తి అవార్డును ప్రధానం చేశారు. మలిదశ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, న్యాయవాదులు, ఉద్యమకారులను హైదరాబాద్‌లోని త్యాగరాయగానసభలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఎంఎల్‌సీ మహేశ్ గౌడ్, బీసీ కమిషన్ ఛైర్మన్ కృష్ణ మోహన్, సత్య సంగీత ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఓంకార్ రాజు చేతుల మీదు గా న్యాయవాదికి అవార్డును ప్రధానం చేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులు, కవులు, న్యాయ వాదులు, ఉద్య మ కారుల పాత్ర కీలకమని ఎంఎల్‌సీ మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా న్యాయవాదికి ఈ అవార్డు రావడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు శైల జ, శైలిమ, ఊర్వశి తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

ప్రజాపక్షం/మల్లాపూర్: జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన గంధం లింగన్న(50) అనే వ్యక్తి మానసిక వేదనతో, అలాగే మండలంలోని వేంపల్లి గ్రామనికి చెందిన చందనగిరి శ్రీనివాస్ మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కిరణ్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత 15 సంవత్సరాలుగా కిడ్నీ, మానసిక సమస్యలతో బాధపడుతున్న మృతుడు లింగన్న ఈనెల 13వ తారీకున గడ్డి మందు సేవించి మెట్‌పల్లి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, శనివారం రోజు సాయంత్రం వేళ మరణించాడు. అలాగే వేంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆర్థిక సమస్యలతో తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది అర్ధరాత్రి వేళ తన ఇంటి ముందున రేకుల షెడ్డు కు చీరతో వేసుకొని ఆత్మహత్య చేసుకున్న మరణించాడని వెల్లడించారు. కాగా వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య చేసుకోగా కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కోటిలింగాల కోటేశ్వరస్వామి సన్నిధిలో..

ప్రజాపక్షం / వెల్గటూర్ : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి వారిని జగిత్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట వెల్గటూర్ ఎస్.ఐ ఉమా సాగర్, అర్చకులు ఉన్నారు .

యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ

ప్రజాపక్షం/ బెల్లంపల్లి : యువత చెడు మార్గంలో పయనించకుండా మంచి మార్గంలో వెళ్లి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బెల్లంపల్లి సిఐ రవికుమార్ అన్నారు. ఆదివారం కాసిపేట పోలీస్ ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత అని,యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని, అంతటి శక్తి కేవలం యువతలోనే ఉంది అని అన్నారు. క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని, విద్యార్థులు యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉదయం వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. యువకులు, గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళగురజాల సబ్ ఇన్స్‌పెక్టర్ నరేష్, పోలీస్ సిబ్బంది, యువత,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బక్రీద్‌కు భారీ బందోబస్తు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి : బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ, సోదర భావంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా ఆరు చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్, రెబ్బెన, జైనూరు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా కాపాడుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తుల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదని, సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు ఇతరుల మనోభావాలు దెబ్బ తినే విధంగా అసభ్యకరమైన పోస్టు వచ్చిన, ప్రజలు ఆ పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా సమన్వయం పాటిస్తూ పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని కోరారు. ఎవరైనా వ్యక్తులు కావాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన లేదా ఏవైనా అవాంఛనీయ చర్యలకు పాల్పడిన వారి పైన చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

ప్రజాపక్షం/ తిర్యాణి : కొమురం భీం జిల్లా తిర్యాణి మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల్లో రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు వెలిశాయి. ఆదివారం పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టడాలను నిర్మిస్తున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించలేదని, ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్రీడలతో పాటు అన్నింటా రాణించాలి

మంచిర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రావుల ఉప్పలయ్య

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : వైశ్యులు క్రీడలతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఇందుకు వాసవిక్లబ్స్ రీజియన్ స్థాయిలో నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలలో పెద్దఎత్తున వాసవిక్లబ్ సభ్యులు, వారి కుటుంబసభ్యులు రాణించడం అభినందనీయం అని మంచిర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, వాసవిక్లబ్ అంతర్జాతీయ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) సిరిపురం రాజేశ్‌లు అన్నారు. ఆదివారం మంచిర్యాల హైటెక్‌సిటిలోని క్లబ్‌లో రీజియన్ 4 చైర్మన్ కాచం సతీష్ అధ్యక్షతన మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలోని వాసవిక్లబ్‌ల సభ్యులు పాల్గొన్న క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేక రకాల సేవా కార్యక్రమాలతో నిరుపేదలకు అండగా నిలుస్తున్న వాసవిక్లబ్స్ ద్వారా సేవా కార్యక్రమాలతో పాటు వారి సభ్యుల కుటుంబసభ్యులలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం చదరంగం, క్యారమ్స్‌తో పాటు షటిల్ బ్యాట్‌మెంటన్ పోటీలలో దాదాపు వంద మంది క్రీడాకారులు పాల్గొనగా గెలుపొందిన విజేతలకు దాత మోటూరి అశోక్ సహకారంతో బహుమతులతో పాటు పాల్గొన్న వారందరకి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో వాసవిక్లబ్ అంతర్జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు కటుకం హరీష్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దొంతుల ముఖేష్, కొంకుముట్టి వెంకటేశ్, వాసవిక్లబ్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి కేశెట్టి వంశీకృష్ణ, రీజియన్ చైర్‌పర్సన్ కాచం సతీష్, జిల్లా అధికారులు నలుమాసు లావణ్య, వుత్తూరి రమేష్, రీజియన్ సెక్రటరి గౌరిశెట్టి ధనలక్ష్మి , జోన్ చైర్మన్లు నలుమాసు ప్రవీణ్, అయిత శ్రీనివాస్, వనితక్లబ్ అధ్యక్షురాలు రేణికుంట్ల స్వప్న, యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి సాయివర్ధన్, టీచర్స్‌క్లబ్ అధ్యక్షురాలు నార్ల సరిత, క్యాతనపల్లి క్లబ్ అధ్యక్షురాలు మేడి లావణ్యతోపాటు వివిధ వాసవిక్లబ్ నాయకులు, సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

ప్రజాపక్షం/మంథని: పదేళ్ల తర్వాత పెద్దపల్లి జిల్లా మంథని మండలం బిట్టుపల్లి మహిళలు నీళ్ల కోసం రోడ్డెక్కారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు గ్రామంలో నీటి తీవ్రంగా ఉండటంతో ప్రతి వేసవి కాలం నానా ఇబ్బందులు పడేవారు. మళ్లీ పదేళ్ల తర్వాత గ్రామంలోని మహిళలు నీళ్ల కోసం ఖాళీ బిందెలతో రోడ్డుపైకి వచ్చారు. ఆదివారం గ్రామంలోని మహిళలు నీళ్ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆందోళనకు దిగారు, తాజా మాజీ సర్పంచ్ పోగుల సదానందం ఇంటి ముందు ఆందోళన చేపట్టారు. వేసవికాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమవుతున్న క్రమంలో పూర్తి స్థాయిలో భూగర్భజలాలు అడుగంటిపోయి నీటి సమస్య ఏర్పడిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ నీళ్లు సరిపడా రావడం లేదని, బోర్లు, బావులు ఎండిపోయి నీటి ఎద్దడి ఏర్పడిందని మహిళలు వాపోయారు. తమ సమస్యను గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ ద్వారా నీటి కష్టాలు తీర్చారని, పదేళ్లలో ఏనాడు నీళ్ల ఇబ్బందులు రాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో నీటి సమస్య తీర్చాలని వారు డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న భగీరథ ఇంటింటి సర్వే

ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ : మిషన్ భగీరథ పథకం అమలు తీరు క్షేత్రస్థాయిలో ఎలా ఉందో తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వేకు ఆదేశించింది. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మిషన్ భగీరథ ద్వారా లక్ష్యానికి అనుగుణంగా నీరు సరఫరా అవుతోందా? లోపాలు ఏమైనా ఉన్నాయా? తదితర వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు సేకరిస్తున్నారు. ఈనెల 11నుంచి గ్రామాల్లో సర్వే ప్రారంభం కాగా, క్షేత్రాస్థాయిలో సేకరించిన వివరాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేస్తున్నారు. 2015లో అప్పటి ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేసి ట్యాంకులు, ప్రత్యేకంగా పైపులైన్లు, నిర్ణీత ప్రాంతాల్లో నీటి శుద్ధి కోసం ఫిల్టర్ బెడ్లు నిర్మించింది. కొన్ని గ్రామాల్లో పాత ట్యాంకు లకు నీలి రంగు వేసి మిషన్ భగీరథ ట్యాంకులుగా పేరు మార్చింది. కాగజ్ నగర్ మండలం లోని 25 గ్రామ పంచాయతీల పరిధిలోని 11806 ఇండ్లలో ఉచితంగా నల్లాలు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను ప్రారంభించింది. అప్పటి నుంచి ప్రతి వ్యక్తికి రోజుకు 100 లీటర్ల చొప్పున, ఒక ఇంటిలో ఎంత మంది ఉన్నా గరిష్టంగా 500 లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో పంచాయతీ బోరు మోటార్లు, మినీ ట్యాంకుల వినియోగం తగ్గించారు. ప్రస్తుతం చేపట్టిన సర్వే ద్వారా ఒక ఇంటిలో ఎంత మంది వ్యక్తులు ఉంటున్నారు. వారికి సరిపడేంత నీరు సరఫరా అవుతోందా లేక ఏమైనా లోపాలు ఉన్నాయా అనే వివరాలు సేకరిస్తున్నారు. ఇంటి యజమాని ఆధార్ నంబర్, ఫొటో తీసుకోవడంతో పాటు ఇతర వివరాలను నమోదు చేసుకుంటున్నారు. సర్వేలో తేలిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించి ప్రతి ఒక కుటుంబానికి తాగు నీరందేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

వాస్తవ సమాచారం అందించాలి

కాగజ్ నగర్ మండలంలో 25 గ్రామాలు ఉండగా11806 ఇండ్లలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహిస్తున్నారు. మిషన్ భగీరథ సర్వే కోసం ఇంటికి వచ్చే పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి ప్రజలు వాస్తవ సమాచారం అందించాలని ఎంపిడిఒ రమేష్, ఎంపిఐ గౌరీ శంకర్ తెలిపారు. నీరు సరఫరా అవుతుందా? లేదా? సరఫరా అవుతున్న నీరు ఇంట్లోని వారందరికీ సరిపోతున్నాయా? తదితర వాస్తవ వివరాలను అందించాలన్నారు. ఇప్పటివరకు సుమారు 50 శాతం వరకు పూర్తి అయిందన్నారు. త్వరలోనే లక్ష్యానికి చేరుకుంటామన్నారు.

ప్రజా శ్రేయస్సుకు సమష్టిగా కృషి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/మంచిర్యాలప్రతినిధి: ప్రజా శ్రేయ స్సు, జిల్లా అభివృద్ధి కొరకు అందరం సమిష్టిగా కృషి చేద్దామనిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అధికారుల బదిలీలలో భాగంగా జిల్లాకు వచ్చిన కుమార్ దీపక్ ఆదివారం నూతన జిల్లా కలెక్టర్ గా జిల్లా లోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ, అభివృద్ధి కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఫలాలను జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికార యంత్రాంగంతో కలిసి పని చేస్తానని అన్నారు. నూతన జిల్లా కలెక్టర్ గా వచ్చిన కుమార్ దీపక్ కు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి. రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల తహసిల్దార్ శ్రీనివాస్, నస్పూర్ తహసిల్దార్ శ్రీనివాస్ లు స్వాగతం పలికారు. నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా నిధులు నిర్వహించిన కుమార్ దీపక్ పదోన్నతిపై జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 1, 2023 నుండి జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించిన బదావత్ సంతోష్ బదిలీపై వెళ్లారు.

పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/ ముత్తారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందుతుందని కళాకారుడు కొండ్ర వెంకన్న గౌడ్ అన్నారు. ఆదివారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల శాలగుండ్లపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బడి బాట ప్రతి విద్యార్థి తల్లి తండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన, మధ్యాహ్నం భోజనం లాంటి అన్ని సౌకర్యములు కల్పించడం జరుగుతుందని ముత్తారం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోన్నే చదువుకునేలా ప్రతి తల్లి తండ్రి చొరవ తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే యువత చెడు మార్గం పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారని తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగులుస్తున్నారని గ్రహించాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. సాంస్కృతిక సారథి కళాకారులు కోండ్ర వెంకన్న గౌడ్,ఇల్లందుల మల్లేష్ గౌడ్,జనగామ రాజనర్సు,ఈ దునూరి పద్మ,బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కట్కూరి శ్రీవల్లి తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలుగా సుగంధిని

ప్రజాపక్షం/ హైదరాబాద్ : తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు జలమండలి జనరల్ మేనేజర్ ఎజె సుగంధిని ఎన్నికయ్యారు. సభ్యులు ఆమెను ఏకగ్రీకవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు డా.జి. నిర్మల ప్రకటించారు. ఈమేరAకు ఆమె సుగంధినికి.నియమకపత్రాన్నిఅందజేశారు. సుగంధిని రానున్న మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నట్లు వెల్లడించారు.

అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/ జైపూర్ : జైపూర్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 2003/ 2004 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు సరిగ్గా 20 సంవత్సరాల తర్వాత సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను శాలువతో సత్కరించి పుష్పగుచ్చం జ్ఞాపికలను బహుకరించి తమ గురువుల మీద వారికి ఉన్న గౌరవాన్ని, ప్రేమను, గురు భక్తిని చాటి చెప్పారు. ఆనాటి ప్రధానోపాధ్యాయుడు కన్నయ్య మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత మా అందరిని గుర్తు పెట్టుకోని కలవడం ఆనందంగా ఉందని, చిన్ననాటి స్నేహం చాలా విలువైందని, చాలా నిర్మలమైందని అన్నారు. ఇక ముందు కూడా అందరూ కలిసి ఉండి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఆనాటి విద్యార్థులు ఉన్నారు.

నీటి పైపులైన్లకు గస్తీ ఏర్పాటు చేయండి

పోలీసు కమిషనర్‌కు మంత్రి అతిషి లేఖ

ప్రజాపక్షం/న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీ నీటి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. యమునా నదికి నీటి ప్రవాహం తగ్గడంతో నగరానికి నీటి ఇబ్బందులు తప్పడం లేదు. ఇదిలా ఉండగా నీటి సరఫరా వ్యవస్థను దుండగులు ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో దిల్లీ జల మంత్రిత్వశాఖ కీలక చర్యలకు పూనుకుంది. ఢిల్లీకి వచ్చే ప్రధాన పైపులైన్లకు పహారా కాయాలని విజ్ఞప్తి చేస్తూ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. 'యమునా నదికి ప్రవాహం తగ్గింది. రోజుకు 70 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత ఏర్పడుతోంది. దీంతో నగరంలోని చాలా ప్రాంతాలు తీవ

కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు న్యాయం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్ల-పల్లి శ్రీనివాస్ రావు

ప్రజాపక్షం /ధర్మ సాగర్ : దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మ సాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్‌లో రెండు రోజుల పాటు కొనసాగిన సిపిఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నాడు యుపిఎ హయాంలో వామపక్షాల మద్దతు ఉండడం వల్లనే ఉపాధిహామీ, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం తీసికొని వచ్చాయన్నారు. దేశంలో గడిచిన పదేళ్ల పాలనలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏ ఒక్కటీ కూడా ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమం చేపట్టలేదన్నారు. దేశ ప్రజల సంపదను, ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడి దారులకు, బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేశారన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను విడదీసి రాజకీయ లబ్ధి పొందేందుకు బజెపి ప్రయత్నం చేసిందని, రాముని పేరుతో రాజకీయాలు నెరిపిందన్నారు. అయినప్పటికీ దేశ ప్రజలు లోక్ సభ ఎన్నికలలో మోదీ మత రాజకీయాలను తిరస్కరించి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పటికైనా బిజెపి మత రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజల కోసం పోరాటం చేసే కమ్యూనిస్టులను ఆదరించాలని కోరారు. శిక్షణా తరగతుల ద్వారా పొందిన చైతన్యంతో సిపిఐ కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ముగింపు కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా ఆదరి శ్రీనివాస్ వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, ధర్మల రామ్మూర్తి, బట్టు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సిపిఐ జిల్లా శిక్షణా తరగతులు ఆదివారం ఘనంగా ముగిసాయి. రెండవ రోజు శిక్షణా తరగతులలో భారత రాజ్యాంగం లౌకిక వాద పరిరక్షణ పై రిటైర్డ్ ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ మాట్లాడారు. కులం, మతం, మతోన్మాదంపై ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్ అవగాహన కల్పించారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వండి

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఎఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం అధ్యక్షత వహించగా మణికంఠ రెడ్డి, ఎఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు తాండ్ర సదానందం హాజరయ్యారు. సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందన్నారు. ప్రధానంగా సంక్షేమ వసతిగృహాలు, గురుకుల, కేజీబీవీ, విద్యార్థుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కల్వల శ్రీకాంత్ స్టాలిన్, రేణుకుంట్ల ప్రీతం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆర్నకొండ సాయి ఆజాద్, ఉపాధ్యక్షుడిగా మొలుగూరి నితిలేష్, సహాయ కార్యదర్శిగా కనుకుంట్ల సుమన్, కోశాధికారిగా ఎల్కపల్లి సురేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, కనుకుంట్ల సుమన్, ఇరుగురాల హరీష్, జాడి శ్రీకాంత్, సరేష్, ఎడవేన కౌశిక్, పప్పు శ్రీకాంత్, నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ డిమాండ్

ప్రజాపక్షం/మహాముత్తారం : మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉపాధ్యక్షురాలు కొరివి సుగుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండలసభ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి కొరిమి సుగుణ హాజరై మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వంట కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట కార్మికులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వంట పాత్రలు, వంట సరుకులు, గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. వయసు పడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, వంట కార్మికులకు సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలన్నారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, కార్మికులను నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాడ పద్మ, లత, పోచమ్మ, లక్ష్మిరామ్, సుశీల, చంద్రక, మల్లేశ్వరి, ఓదెల ఉమాదేవి, మౌనిక, సమ్మక్క, బెల్లంకొండ స్వప్న, రామక్క, యశోద పోచమ్మ, లక్ష్మి, సారక్క, లత, మల్లేశ్వరి, సుశీల, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించండి

సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి మల్లికార్జునరావు వినతి

ప్రజాపక్షం/ఏటూరునాగారం : పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఏటూరునాగారం మండలంలోని కొమరం భీమ్‌నగర్ గ్రామంలో ఆదివాసీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ సౌకర్యం మంచినీరు మంచినీరు సౌకర్యం, గ్రామంలో అంతర్గత రోడ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో పిల్లలు చదువుకోవడం కోసం స్కూలు కట్టించాలన్నారు. వచ్చేది వర్షకాలం అయినందున దోమల మందు పిచికారి చేయాలని, ఇప్పుడు ఉంటున్న స్థలంలోనే ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాసర్, రాంబాబు, పాపారావు, ఇరు పాలింగయ్య, ఇర్ప పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కులు హరిస్తున్న కేంద్రం

సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : రాజ్యాంగం దళితులకు కల్పిస్తున్న హక్కులను అమలు చేయకుండా కేంద్రప్రభుత్వం అన్యాయం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో జరిగిన సమావేశంలో గోద శ్రీరాములు మాట్లాడారు. దళిత వర్గాలను చైతన్యపర్చుటకు ఈనెల 18,19,20 తేదీల్లో శిక్షణా శిబిరాలను యాదగిరిగుట్టలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దళితులను చైతన్య పర్చేకుండు ఈ శిక్షణా శిభిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణా శిభిరానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మ్లహేందర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు గోరెటి రాములు, ఆరే పుష్ప తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

ఆందోజు రవీంద్రచారి, పానుగంటి పర్వతాలు

ప్రజాపక్షం/హయత్ నగర్: కార్మికులు, పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టు లేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పానుగంటి పర్వతాలు అన్నారు. ఆదివారం ఎఐటియుసి కౌన్సిల్ సమావేశం బైరమల్ గూడాలోని ఎస్‌కన్వెన్షన్ హాల్‌లో సంఘం నాయకులు బోయపల్లి రాములుగౌడ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎఐటియుసి నాటి నుండి పోరాటాలు చేస్తుందని, కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ ఎఐటియుసి పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు. నరేంద్రమోదీ తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా ఎఐటియుసి అనేక పోరాటాలు నిర్వహించిదన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ రంగం కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ పగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎలాంటి అన్యాయం జరిగిన ఎఐటియుసి అండగా నిలబడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఎఐటియుసి చేపట్టబోయే పోరాటాలలో కార్మికులందరూ కలిసికట్టుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సరూర్‌నగర్ ప్రాంతంలో మొదటి నుండి పేద ప్రజలకు అండగా నిలిచింది సిపిఐ అని గుర్తు చేశారు. అనేక బస్తీలను స్థాపించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ దేనని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారగొని ప్రవీణ్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా నాయకులు సామిడీ శేఖర్ రెడ్డి, సిపిఐ సరూన్‌పగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ, సహాయ కార్యదర్శి కందుల సుధాకర్, బోయపల్లి రాములగౌడ్, సిపిఐ హయత్‌నగర్ మండల సహాయ కార్యదర్శి సక్రు నాయక్ పాల్గొన్నారు. అనంతరం సరూర్‌నగర్ మండల ఎఐటియుసి అధ్యక్షులుగా బోయపల్లి రాములుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా మదిలేటిలతోపాటు 29 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

పాఠశాలల అభివృద్ధికి దాతల తోడ్పాటు అభినందనీయం

ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/తిరుమలగిరి: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సంకేపల్లి ఈషారెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు చేయూతనందించాలని కోరారు. అనంతరం శాలిగౌరారం మండల కేంద్రంలోని చెరువు నుంచి సాగునీటిని విడుదల చేశారు. కార్యక్రమాల్లో సంకేపల్లి సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాగంటి అనసూయ రాములు, నరేష్, జుమ్మిలాల్ నాయక్, పేరాల వీరేష్, అంబేద్కర్, చంద్రశేఖర్, సుంకరి జనార్ధన్, లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, కిష్టునాయక్ పాల్గొన్నారు.

'డాలర్' బ్రాండ్ అంబాసిడర్‌గా మహేష్‌బాబు

ప్రజాపక్షం/హైదరాబాద్ : భారత్‌లో ఔటర్,ఇన్నర్ వేర్ వ్యాపారంలో బ్రాండ్ 'డాలర్' సంస్థ దక్షిణాదిమార్కెట్ కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబును నియమించుకున్నది. సౌత్ ఇండియా స్ట్రాటజీలో భాగంగా డాలర్ ఇండస్ట్రీస్ ప్రస్తుత సంవత్సరంతో పోలిస్తే దక్షిణాది మార్కెట్ నుంచి దాదాపు 50 శాతం అమ్మకాల వృద్ధిని లక్ష్యంగా చేసుకున్నట్టు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా వెల్లడించారు. దక్షిణాది మార్కెట్ల నుంచి తమ ఉత్పత్తులకు మంచి స్పందన వస్తుందని, సరసమైన ధరలకే నాణ్యమైన ఉత్పత్తులను తాము వినియోగదారులకు అందజేస్తున్నామని వివరించారు. దేశీయ విక్రయాలు ఇటీవల పెరిగాయని, దాదాపు 8 శాతం వద్దకు చేరుకున్నాయని వివరించారు. మహేష్‌బాబు దక్షిణాది మార్కెట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటంతో తమ బ్రాండ్ ప్రాముఖ్యతను, అమ్మకాలను మరింత పెంచేందుకు వీలవుతుందని తెలిపారు. ఈఆర్థిక సంవత్సరంలో యాభై శాతం అమ్మకాలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ప్రజాస్వామ్యంలో మేధావుల మౌనం ప్రమాదకరం

ప్రోగ్రెసివ్ ఫోరం సమావేశంలో ప్రొ.యుగల్ రాయలు

ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మేధావుల ఆలోచనలు సాగాలని నాగపూర్ యూనివర్సిటీ ప్రొ॥ యుగల్ రాయలు తెలిపారు. మేధావులు కొందరు రాజకీయ, ఆర్థిక లక్ష్యాలను ఎంచుకుని తమ ఆలోచనలను విక్రయిస్తున్నారని ఈ క్రమంలోనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం ఖమ్మంజిల్లా స్థాయి సమావేశం ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యుగల్ రాయలు మాట్లాడుతూ గతంలో మేధావులు, విద్యావంతులు అట్టడుగు వర్గాల ప్రజల గురించి ఆలోచించడమే గాక ప్రభుత్వాల తీరును ప్రశ్నించే వారని ప్రజలకు మద్దతుగా నిలిచే వారని ఆయన తెలిపారు. దురదృష్ట వ శాత్తు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు, ప్రజలను భ్రమల్లోకి గురి చేసేందుకు కొందరు తమ మేధా సంపత్తిని ఉపయోగిస్తున్నారని ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరమన్నారు. చైతన్య వంతమైన ఆలోచనలతో ప్రజల కోసం ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి తప్ప పాలకుల ప్రాపకం కోసం తమ ఆలోచనలను అమ్ముకోరాదని యుగల్ రాయలు తెలిపారు. ప్రోగ్రెసివ్ ఫోరం ప్రజల సమస్యలను గుర్తించి ప్రజలను చైతన్యపరిచి పరిష్కారానికి ప్రోగ్రెసివ్ ఫోరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక : ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. కమిటీ అధ్యక్షులుగా ప్రముఖ వైద్యులు వై. ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కె. శరత్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఉపేంద్రనాథ్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా కె. విష్ణుమూర్తి, కార్యవర్గ సభ్యులుగా కోసూరి ప్రసాద్, డాక్టర్ నారాయణ, వెంకటరమణ, అంకిత రవి, బెజ్జంకి ప్రభాకరాచారి ఎన్నికయ్యారు. సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పాల్గొన్నారు.

విద్యుత్ కొనుగోళ్లలో రాష్ట్రానికి నష్టం జరగలేదు

జస్టిస్ నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: జస్టిస్ నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి ఆరోపించారు. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వాలకు విచారణ చేసే అధికారం ఉండబోదన్నారు. జస్టిస్ నరసింహారెడ్డి నిజాయితీగా ఉంటే కమిషన్ బాధ్యతల నుంచి వైదొలగాలని సూచించారు. హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ జస్టిస్ నరసింహారెడ్డి వైఖరిలో మార్పు వచ్చిందని, ఆయన తీరుతో ప్రజల్లో తప్పుడు సమాచారం వెళ్లేందుకు ఆస్కారం ఉందన్నారు. ఏమైనా అవినీతి జరిగితే నిజానిజాలు బయటపెట్టాలని, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు ఎక్కువ రేటుకు విద్యుత్ కొనుగోలుచేస్తే, తాము మాత్రం 3.90 పైసలకు విద్యుత్ తీసుకున్నామని వివరించారు. ఛత్తీస్‌గడ్‌తో విద్యుత్ ఒప్పందం, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్స్ నిర్మాణం అంశంలో గత ప్రభుత్వం(బిఆర్ఎస్ ప్రభుత్వం) అన్ని ప్రభుత్వ రంగ సంస్థలతోనే ఒప్పందం చేసుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా కమిషన్‌ను ఏర్పాటు చేసిందని ఆరోపించారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ పాత్రపైన మాజీ సిఎం కెసిఆర్ అనుమానాలు వ్యక్తం చేశారని, గదువు ప్రకారం సమాధానం ఇద్దామని అనుకున్నామని, కానీ విచారణకు ఇచ్చిన గదువు కంటే ముందే జస్టిస్ నరసింహారెడ్డి మీడియా సమావేశంలో కాంగ్రెస్, బిజెపి నేతల అభిప్రాయాలను చెప్పారని ఆరోపించారు. విచారణ పూర్తి కాకముందే తీర్పు ఎలా చెబుతారని మండిపడ్డారు. కమిషన్ ఇచ్చిన తీర్పుఫైనల్ కాదని వ్యాఖ్యానించారు.అందుకే విచారణ చేసే అర్హతను కమిషన్ ఛైర్మన్ కోల్పోయారని కెసిఆర్ తన లేఖలో స్పష్టం చేశారని జగదీష్ రెడ్డి వివరించారు. కమిషన్ ఛైర్మన్ ఒక వ్యతిరేక అభిప్రాయంతో ఉన్నారన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో తెలంగాణ ప్రభుత్వానికి ఎక్కడా నష్టం జరగలేదని, ఆ విషయంలో ఏ విచారణకైనా తాము సిద్ధమేనని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తిన సందేహాలకు అసెంబ్లీలో సమాధానం కూడా ఇచ్చామన్నారు. విద్యుత్ ఒప్పందాలపై ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ కమిషన్ ఉద్దేశం వేరేలా ఉన్నదని, వాదన వినకుండా, విచారణ చేయకుండానే తీర్పు ఇచ్చేలా కనిపిస్తోందని ఆరోపించారు. వివరణ ఇచ్చేందుకు ఈ నెల 30 వరకు అవకాశం ఇవ్వాలని కోరితే, ఈనెల 15 లోపే వివరణ ఇవ్వాలని సూచించారని తెలిపారు. ప్రభుత్వరంగంలో మొదటిసారిగా యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మిస్తోందన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పే విషయంలో అన్ని రకాల చట్టాలను, నిబంధనలు పాటిస్తూ కేంద్ర, రాష్ట్ర అనుమతులను సాధిస్తూ ముందుకు వెళ్లామని జగదీష్‌రెడ్డి వివరించారు. 'విద్యుత్ కొనుగోళ్ల అంశంపై తాము అధికారంలో ఉన్నప్పుడే కాంగ్రెస్, బిజెపి నేతలకు అసెంబ్లీలో సమాధానమిచ్చామని ఆయన తెలిపారు.

విద్యుత్ కొనుగోళ్లపై మాజీ సిఎం సమాధానం చెప్పాలి

తమ్మినేని వీరభద్రం

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాజకీయ కక్ష సాధింపు కోసమే విద్యుత్తు కొనుగోళ్ళపై విచారణ కమిషను ఏర్పాటు చేశారని, విచారణ పూర్తికాకుండానే విషయాలను బహిర్గతం చేస్తున్నరంటూ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర రావు ఎదురుదాడికి దిగడం సరైంది కాదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. విచారణ పారదర్శకంగా లేదని, తాను కమిషన్ ముందు హాజరుకాను అని, కమిషన్ ఛైర్మన్ స్వచ్ఛందంగా తప్పుకోవాలని కేసీఆర్ చెప్పడం ఆశ్చర్యానికీ గురి చేసిందని తెలిపారు.విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి అవసరమైతే విచారణ చేసుకోండి అని గతంలో ప్రకటించిన కేసిఆర్ ఇప్పుడు ప్రభుత్వం కుట్రపూరితంగా విచారణ చేయిస్తున్నదని ఆరోపించడం అవకాశవాదమేనని ఆయన పేర్కొన్నారు. కమిషన్ లేవనెత్తిన అన్ని అంశాలపై, ప్రజలలో నెలకొన్న అనుమానాలకు పూర్తి వివరణ ఇచ్చి కేసీఆర్ తన నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోవాలని సిపిఐ(ఎం) కోరుతుందన్నారు.

మెడక్ ఘర్షణల పట్ల ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాలి.

మెడక్ ఘర్షణల పట్లమరింత అప్రమత్తంగా ఉండాలన్ని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాని కోరారు. ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొట్టి, వైషమ్యాలు సృష్టించి రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం ఏమాత్రం సమస్యను సృష్టించిన బిజెపి నాయకులే జిల్లా బంద్‌కు పిలుపునివ్వడం వారి ఎత్తుగడ స్పష్టం చేస్తోందని, ఇలాంటి ప్రయత్నాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు సామరస్యం, సంయమనం పాటించాలని ఆయన కోరారు.

గ్రామసభలు కక్ష సాధింపు కాదు

(మొదటి పేజీ తరువాయి)

చేయవచ్చునన్నారు. కాల్ సెంటర్‌కు ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో రికార్డు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ రంగ పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే శ్వేత పత్రం విడుదల చేసి శాసన సభలో చర్చకు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సభలో మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి లేచి విద్యుత్ కొనుగోలు విషయం పై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన మేరకే న్యాయ విచారణకు ఆదేశించామని ఇందులో కక్ష సాధింపు ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ఇందిరా గాంధీ లాంటి వారే విచారణ కమిషన్ల ముందు హాజరయ్యారని హాజరు కాకపోతే న్యాయ వ్యవస్థ తన పని తాను చేస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుభవం కలిగిన వారని ఆయన గుర్తు చేస్తూ నేను చెప్పిందే వేదం శాసనమంటే న్యాయ వ్యవస్థపై నమ్మకం లేనట్లేనని భట్టి తెలిపారు. విచారణ కమిటీ నియమించడం వరకే ప్రభుత్వం పని అని అంతే కాని విచారణకు ఎవరిని పిలుస్తారు ఏమిటి అన్నది తమకు తెలియదన్నారు. పదేళ్ల నుంచి రెవెన్యూ శాఖ లో సమస్యల పరిష్కారానికి కృషి జరగ లేదని కొంత మంది పెద్దలకు మేలు చేసేందుకు ధరణిని తీసుకు వచ్చారన్నారు. పార్ట్ బిలో భూములు కాజేసేందుకు వెసులుబాటు కల్పించారని భట్టి తెలిపారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని ఎన్నికలకు ముందే చెప్పామని ఆ తర్వాత కమిటీ వేశామని అందరి అభిప్రాయాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

న్యాయ సలహాతో ముందుకు..

(మొదటి పేజీ తరువాయి)

ట్రిబ్యునల్ II ముందుకు వెళ్లాలని నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్ జల విహార్‌లో ఈ అంశంపై సీనియర్ న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతరాష్ట్ర నదీ జల వివాదాల సమస్యల పురోగతి అంశంపై జరిగిన చర్చలో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు , సీనియర్ న్యాయవాది సి.ఎస్. వైద్యనాథన్, సీనియర్ న్యాయవాది రవీందర్ రావు, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్ ఇతర న్యాయ బృందం ఐఎస్‌డబ్ల్యూ ఆర్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అడిగిన పలు అంశాలపై ముందుగా సి.ఎస్.వైద్యనాథన్ మాట్లాడుతూ అంతర్రాష్ట్ర నదీజల వివాదాలకు సంబంధించిన వివిధ సమస్యల స్థితిగతులను క్లుప్తంగా వివరించారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ II ముందుకు మన తెలంగాణ కూడా వెళ్లే మార్గాన్ని గౌరవ సుప్రీంకోర్టు కూడా సూచించిందని గుర్తు చేశారు. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదంలో 2015లోనే ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా, ఏదీ లేకుండానే పలు అంశాల్లో ముందుకెళ్లిందని, నీటి లభ

ముస్లింలకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: బక్రీద్ పండుగను పురస్కరించుకుని రంగారెడ్డి కలెక్టర్ కె.శశాంక జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ వేల అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కలెక్టర్ శశాంక కోరుకున్నారు. దాన, ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు సోమవారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

త్యాగ నిరతికి ప్రతీక బక్రీద్

ముస్లిం సోదరులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. దైవ భక్తి , త్యాగనిరతికి బక్రీద్ పండగ ప్రతీక అన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఎల్లపుడూ ఉండాలని కోరుకుంటున్నామన్నారు. సోమవారం హైదరాబాద్, సికింద్రాబాద్ ఈ జంట నగరాల్లో జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ దిశగా అన్ని శాఖలు చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు.

పేదల ఆరోగ్య భద్రతకు కృషి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్ : పేదల ఆరోగ్యం కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్‌నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం మొదలగూడ గ్రామ పంచాయతీ అనుబంద గ్రామమైన మసీద్ మామిడిపల్లి గ్రామానికి సుధాకర్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 2.50 లక్షలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారిగా ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందజేస్తామని చెప్పారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెపి ప్రజలను మోసం చేయకుండ అందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తునన్నట్లు వివరించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, నవీన్ గౌడ్, సుదర్శన్, నరసింహులు, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విహెచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చల్లా నర్సింహారెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి వి.హనుమంతరావు జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మాజీ ఎంపి హనుమంతరావు జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా తన అనుచరులతో కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ రెడ్డి,సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించినప్పుడే అన్నిరంగాల్లో విజయం సాధిస్తారు

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



ప్రజాపక్షం/షాద్‌నగర్ : యువత క్రీడల్లో రాణించినప్పుడే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని ఎంఎల్‌సి నాగర్‌కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఆదివారం నందిగామ మండల పరిధిలోని మామిడిపల్లి , మొదలగూడ గ్రామంలో సాక్షిత్ రెడ్డి మెమోరిల్ టోర్నమెంట్ లీగ్2 క్రీడలు గత వారం రోజులగా నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహూమతి రూ.25 వేలు చెక్కు, ట్రోఫీ, రన్నర్‌ఆఫ్ రెండవ బహూమతిగా రూ. 15 వేలు నగదు షీల్డ్ ను నవీన్ రెడ్డి సతీమణి లక్ష్మీ లు కలిసి క్రీడకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత చేడు అలవాట్లకు దూరం చేసుకోని భవిష్యత్తు ప్రణాళిక గురించి అలోచించాలన్నారు. సమాజంలో మారకద్రవ్యాలు , మద్యం కేసుల్లో ఇరుకపోవద్దని వివరించారు. గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించి జిల్లా స్థాయిలో రాణించేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టర్నోమెంట్ నిర్వహకులు కరుణాకర్ రెడ్డి, వినయ్ రెడ్డి, ప్రేమ్‌గౌడ్, ప్రవీణ్ రెడ్డి, మొదలగూడ పాలక వర్గం మాజీ సర్పంచ్ ఉమా ప్రవీన్ రెడ్డి, నాయకులు హనుమంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాపక్షం/షాబాద్ : ఉపాధ్యాయుల మాటలను క్రమశిక్షణతో పాటించిన వ్యక్తి జీవితం నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో స్పష్టంగా కనిపిస్తుందని పూర్వ విద్యార్థులు గుడుపల్లి పెంటారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ ప్రభుత్వ పాఠశాలలో 2003–04లో పదవ తరగతి చదివిన విద్యార్థులు జివిఆర్ గార్డెన్‌లో కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు అందరూ కలిసి 20 సంవత్సరాల క్రితం విద్య బుధులు నేర్పించిన పాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి కష్టపడి చదువున్నవారు, పరిస్థితులు బాగా లేక చదువులో వెనుకబడిన వారు ఈ రోజు అందరూ సమానంగా ఆప్యాంగా పలకరించుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులను అభినందించారు. పిలల్లను క్రమ శిక్షణతో చదివించినప్పుడే మంచి ప్రయోజకులు అవుతారని తెలిపారు. విద్యతోనే పేదరికాని నిర్మూలించడం సాధ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ చదువులో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి..

పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నాం

ప్రధాన ప్రాజెక్టులన్ని డిసెంబర్‌లోపు పూర్తి చేస్తాం

జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : వర్షాకాలంలో ఎదరయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కునేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని జలమండలి ఎం.డి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. పోలీస్ శాఖకు చెందిన సిసి కెమెరాలను జలమండలి కమాండ్ కంట్రోల్‌రూమ్‌తో అనుసంధానం చేస్తామని, ఎక్కడ సమస్య ఉత్పన్నమైన తక్షణం పరిష్కరించేందుకు దోహదపడుతుందన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖతో సంప్రదింపులు జరిపామని, త్వరలోనే సిసి కెమెరాల అనుసంధానంతో నగర వ్యాప్తంగా పరిస్థితులను పర్యవేక్షించేందుకు సులువు అవుతోందన్నారు. జలమండలి కమాండ్ కంట్రోల్‌తో పాటు పోలీస్, జిహెచ్ఎంసి శాఖలతో సమన్యయంతో వర్షాకాలంలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిహెచ్ఎంసి కంట్రోల్‌రూమ్‌లో కూడా తమ సిబ్బంది ఉంటారని చెప్పారు. నీరు నిలిచే ప్రాంతాల్లో దృష్టి పెట్టామని తెలిపారు. నగర వ్యాప్తంగా నీరు నిలిచే 125 హాట్‌స్పాట్‌లుగా గుర్తించామన్నారు. ఐదు లక్షల పైచిలుకు మ్యాన్‌హోళ్లు ఉన్నాయని, మ్యాన్‌హోళ్లు తెరవద్దు అన్నారు. మ్యాన్‌హోళ్లకు గ్రిల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాటికి ఎర్ర రంగు వేయించామన్నారు. 16 అత్యవసర బృందాలు 7/24 పనిచేస్తాయన్నారు. 225 హెయిర్‌టెక్ మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వర్షాకాలంలో సాధారణంగా నీటి కాలుష్యం జరుగుతుందని, ప్రతిరోజు సుమారు 4 వేల వరకు నీటి నమునాలను సేకరిస్తున్నామని చెప్పారు. ఎప్పటికప్పుడు నీటి కాలుష్య సమస్యలు పరిష్కరించేందుకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టామన్నారు. క్లోరినేషన్ చేస్తున్నామని, కాలనీలు, బస్తీలలో క్లోరిన్ బిళ్లలు అందచేస్తున్నామని చెప్పారు. అలాగే ఫీవర్ ఆస్పత్రి నుంచి అందే నివేదికల ఆధారంగా కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందుకు తాగునీటి ఇబ్బందులు లేవన్నారు. జూరాలకు 8 టిఎంసిల నీరు వచ్చిందని, గోదావరి, కృష్ణా ప్రాజెక్టులలో నీరు అందుబాటులో ఉందన్నారు. సాధారణ పంపింగ్‌తోనే నీటి సరఫరా జరుగుతుందన్నారు.

డిసెంబర్‌లోపు ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తాం..

వచ్చే డిసెంబర్‌లోపు ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తామని సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. సుంకేశుల రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని, డిసెంబర్‌లోపు పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. ఇప్పటికే రూ. 3866.41 కోట్లు,1259.50 ఎంఎల్‌డి సామర్థ్యంతో నిర్మిస్తున్న 31 ఎస్‌టిపిల్లో ఏడు చోట్ల ఎస్‌టిపిలు వినియోగంలోకి వచ్చాయన్నారు. మియాపూర్ పటేల్ చెరువు, సఫిల్‌గూడ, ఖాజాగూడ, ఫతేనగర్, వెన్నెల గడ్డ, నాగోల్ ఎస్‌టిపి పనులు పూర్తి చేసుకొని ట్రయర్ రన్ జరుగుతుందని, త్వరలో వీటిని ప్రారంభిస్తామన్నారు. 15 రోజుల్లోగా సఫిల్‌గూడ, ఫతేనగర్, ఖాజాగూడ ఎస్‌టిపిలను అందుబాటోకి తేస్తామన్నారు. మూసీనదిలో నాగోల్‌లో నిర్మిస్తున్న ఎస్‌టిపిని జూలై చివరినాటికి అందుబాటోకి తీసుకోస్తామన్నారు. అంబర్‌పేటతో పాటు మిగిలిన అన్ని ఎస్‌టిపిలను డిసెంబర్‌లోపు పూర్తి చేస్తామన్నారు.

మూసీ సుందరీకరణలో భాగంగా 39 ఎస్‌టిపిలు..

మూసీ ప్రక్షాళన కోసం ఆటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్) కేంద్ర ప్రభుత్వ పథకంలో నూతనంగా 39 ఎస్‌టిపిలను మంజూరు చేసిందని ఎం.డి. సుదర్శన్ రెడ్డి చెప్పారు. నూతన ఎస్‌టిపిలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, కసరత్తు పూర్తికాగానే టెండర్‌లు ఆహ్వానించే ప్రక్రియను చేపడుతామని తెలిపారు. మూసీ నది ప్రక్షాళనలో భాగంగానే రూ. 3784 కోట్ల అంచనా వ్యయంతో 965 ఎంఎల్‌డిల సామర్థ్యంతో నూతనంగా 39 ఎస్‌టిపిలను నిర్మిస్తామన్నారు. కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 39 ఎస్‌టిపిలకు ఆమోదం తెలిపిందన్నారు. అమృత్ పథకంలో భాగంగా ప్రాజెక్టు మొత్తంలో 25 శాతం కేంద్రం, 35 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా, 40 శాతం సంబంధిత ఏజెన్సీ వాటా చొప్పున హెచ్ఏఎం మోడ్‌లో ఈ ప్రాజెక్టు చేపట్టుతామన్నారు. 39 ఎస్‌టిపిలకు దాదాపు 20 చోట్ల భూ సేకరణ పూర్తయిందన్నారు. మిగతా చోట్ల కూడా ప్రక్రియను త్వరగానే పూర్తి చేస్తామన్నారు. గతంలో ఎస్‌టిపిల నిర్మాణం ఆరు ఏళ్లు పట్టిందని, కొత్తగా నిర్మించేవాటిని రెండేళ్ల లోపు పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించామని వివరించారు.

కొత్త ఎస్‌టిపిల నిర్మాణం ఈ ప్రాంతాల్లో..

ప్యాకేజీ 1 లో భాగంగా ఆమీన్‌పూర్, తెల్లాపూర్, ఇక్రిశాట్, ఉప్పరిబావి, పోచారం, తిమ్మక్క చెరువు, గండిగూడెం, గౌడవెల్లి, పోతాయిపల్లి లేక్, నవకుంట లేక్, నల్లచెరువు 2, కాప్రా, హైబాద్ పబ్లిక్ స్కూల్, ఫతేనగర్ 2, చిత్రపురి కాలనీ, నార్సింగిలో నూతన ఎస్‌టిపిలు నిర్మించనున్నారు. అలాగే ప్యాకేజీ రెండులో భాగంగా ఫిర్జాదిగూడ , కొర్రెముల, నాగారం లేక్, చీర్యాల లేక్, కుందన్‌పల్లి, యానాంపేట, కుంట్లూరు, గౌరెల్లి, ఎదుల చెరువు, పల్లె చెరువు, ఉమ్డా సాగర్ , బండ్లగూడ, గుర్రం చెరువు, మీర్‌పేట్ తలాబ్, చందన చెరువు, రావిర్యాల, బొంగుళూరు, మాసబ్ చెరువు, కోత్వాల్‌గూడ, లేక్ కాముని, హైదర్షకోట్, బాపూఘాట్‌లలో ఎస్‌టిపిలను ఏర్పాటు చేయనున్నారు.

రెవెన్యూ పెంపుదలకు కసరత్తు..

ఆదాయం పెంచుకోవడానికి కసరత్తు చేస్తున్నామని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రతినెల రూ.125 నుంచి రూ.130 కోట్ల వరకు ఆదాయం వస్తుందని, ఇందులో రూ. 70 కోట్ల వరకు వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. ప్రైవేట్, వివిధ ప్రభుత్వ సంస్థల బకాయిలు సుమారు రూ.2500 కోట్ల వరకు ఉన్నాయని, వాటిని వసూలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రెవెన్యూ పెంపుదల కోసం జిఐఎస్ సర్వే చేస్తున్నామన్నారు. రూ.10 వేలకు పైగా బకాయిలు ఉన్న వారిపై ప్రధానంగా పోకాస్ చేస్తున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలు చేపట్టండి

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి..

జిఒ 317 సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టిజిఒ కార్యవర్గ సమావేశంలో తీర్మానం

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రభుత్వ శాఖలలో సాధారణ బదిలీలపై దశాబ్ద కాలంగా విధించిన నిషేధాన్ని ఎత్తివేసి, వెంటనే కౌన్సిలింగ్ పద్ధతిలో బదిలీలు చేపట్టాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం (టిజిఒ) కార్యవర్గ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని, ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను (సప్లమెంటరీ) వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేసింది. టిజిఒ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు అధ్యక్షతన టిజిఒ కార్యవర్గ సమావేశం హైదరాబాద్, నాంపల్లి గృహకల్పలోని గెజిటెడ్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పలు ఉద్యోగ సమస్యలపై చర్చించారు. జి.వో 317పైన తలెత్తిన దరఖాస్తు చేసుకున్న అన్ని ఫిర్యాదులనూ పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని, పెండింగ్‌లోని డి.ఎ.లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తిలో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని (ఇ.హెచ్.ఎస్.) వెంటనే అమలు చేయాలని, ట్రస్టులో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం ఉండాలని, ప్రస్తుతం ఉన్న మెడికల్ రిహంబర్స్‌మెంట్ గడువు కాలాన్ని పొడిగించి టిజివో కార్యవర్గ సమావేశం తీర్మానించింది. అలాగే రాష్ట్ర విభజన సమయంలో ఎపికి కేటాయించిన 144 ఉద్యోగుల దస్త్రాన్ని ఆమోదించాలని,2వ పి.ఆర్.సి. మధ్యంతర ఉపశమనం (ఐఆర్)ను 5 శాతం నుండి 20 శాతానికి పెంచాలని, వైద్య,ఆరోగ్య శాఖకు సంబంధించిన జివో 142 పునః సమీక్షించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. కొత్తగా ఏర్పడిన జిల్లాలలో, గతంలో ఉన్న జిల్లాల ప్రకారం అన్ని విభాగాలలో అదనపు క్యాడర్ స్ట్రెంత్‌ను వెంటనే మంజూరు చేయాలని, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల పట్ల అవమానకరంగా, అనుచితంగా ప్రవర్తిస్తున్న కొంత మంది జిల్లా కలెక్టర్లపైన తగు చర్యలు తీసుకోవాలని టిజిఒ కార్యవర్గ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అన్ని జిల్లాల బ్రాంచ్‌లకు, డిపార్టుమెంట్ ఫోరమ్‌లకు ఎన్నికలు నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది.సమావేశంలో చేసిన తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జిఒ 317 మంత్రివర్గ ఉపసంఘం, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులకు అందజేయాలని టిజివో కార్యవర్గం నిర్ణయించింది. సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, ఉ పాధ్యక్షులు ఎ.జగన్ మోహన్‌రావు,కోశాధికారి ఎం.ఉపేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎ.పరమేశ్వర్ రెడ్డి, మహిళా ప్రతినిధి జి.దీపారెడ్డి, అర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.రామకృష్ణ గౌడ్, కార్యనిర్వాహక సభ్యుడు పి. యాదగిరితో పాటు అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, డిపార్టుమెంట్ ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగాల కార్యవర్గ ప్రతినిధులు హాజరయ్యారు.

అక్రమాలకు తావులేదు

యాచారం తహసీల్దార్ అయ్యప్ప

ప్రజాపక్షం/యాచారం : యాచారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరుగలేదని తహసీల్దార్ అయ్యప్ప తెలిపారు. మండల కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఎవ్వరు లేరన్నారు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు కథనాలు ప్రచురిస్తూ మమ్ములను అబాసుపాలు చేయాలని చూస్తున్నారన్నారు. ధరణికి సంబంధించిన సమస్యలన్ని అధికారుల అదేశం మేరకు పరిష్కరించబడుతున్నాయన్నారు. బయట వ్యక్తులు మాకు చెపితేనే పనులు చేస్తున్నామనే విషయంలో నిజం లేదన్నారు. మండలంలోని కొంతమంది రైతులు వారి అవసరాల కోసం తమ పొలాలకు వెళ్ళడానికి గుంటలుగా భూమిని కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు ఎలాంటి ఫిర్యాదులు చేయాలనుకున్న తహసీల్దారు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మాజీ సిఎం కెసిఆర్ తీరు విచారణ వ్యవస్థలకు అగౌరవం

ప్రజాపక్షం/హైదరాబాద్ : విద్యుత్ విచారణ కమిషన్‌ను విమర్శించడం, అసలు కమిషన్‌కు విచారణ జరిపే అర్హత లేదంటూ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు లేఖ రాయడం విచారణ వ్యవస్థలను అగౌరవపరచడమే బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, పవర్ ప్లాంట్ల ఏర్పాటు అంశాలపై ఏర్పాటు చేసిన కమిషన్ ముందు కెసిఆర్ హాజరై వివరణ ఇచ్చి ఉంటే ఆయనకే గౌరవంగా ఉండేదన్నారు. తన పాలనలో విద్యుత్ రంగంలో తప్పులే జరగకపోతే కమిషన్ ముందు హాజరై వివరాలు చెప్పడానికి కేసిఆర్‌కు భయం ఎందుకని ప్రశ్నించారు. ఏకంగా విచారణ కమిషన్ నే తప్పుపడుతూమాజీ సిఎం కెసిఆర్ ఎదురుదాడి చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎందుకు స్పందించడం లేదన్నారు. విద్యుత్‌కు సంబంధించి వాస్తవాలు బయటకు రావాలంటే రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరి తమ చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి వాఖ్యలు సరికావన్నారు. కమిషన్, విచారణ వ్యవస్థలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

స్నేహితురాలికి ఆర్థిక చేయూత

ప్రజాపక్షం/యాచారం : మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో తమతో పాటు పదవ తరగతి చదువుకున్న స్నేహితురాలికి అరోగ్యం బాగా లేదని తెలుసుకున్న తోటి విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. నందివనపర్తిలో పదవ తరగతి 2000–2001 బ్యాచ్ విద్యార్థులు తమ స్నేహితురాలికి 35 వేల రూపాయల అర్థిక సహాయం అందజేశారు. ఇక ముందు కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. తోటి విద్యార్థులు సహాయ సహకారాలు అందించినందుకు బాధితురాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జంగయ్య, చంద్రశేఖర్, సత్యవీరారెడ్డి, మధుకర్‌నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/కడ్తాల్ : అమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గౌరారం గ్రామంలో ఇటీవల పిడుగుపాటుతో నిట్ట పర్వతాలుకు చెందిన రెండు పాడి ఆవులు మృతిచెందాయి. ఆవులు చనిపోయి పర్వతాలు ఆర్థికంగా నష్టపోవడంతో విషయం తెలుసుకున్న చిటుగోరి సీతారాంరావు బిజెపి ఆధ్వర్యంలో రూ.21000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగం సీనయ్య, నిట్ట కొండల్ ,ఎన్.మైపాల్ రెడ్డి, ఎస్.వెంకటరెడ్డి, ఎస్.యాదగిరిరెడ్డి, కలకొండ కృష్ణయ్య, గోరటి శివ, గుండుగంటి తిరుపతి, గోరటి మహేష్, గునిగంటి మహేష్. గోరటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'మదర్ ఇండియా' వ్యాఖ్యలను మీడియా వక్రీకరించింది

కేంద్రమంత్రి సురేశ్ గోపి

తిరువనంతపురం: భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీని 'మదర్ ఇండియా' అంటూ తాను చేసిన వ్యాఖ్యలను మీడియా తప్పుగా అర్థం చేసుకుందని త్రిస్సూర్ ఎంపి, కేంద్ర పెట్రోలియం, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి అన్నారు. తిరువనంతపురంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీపై తాను చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చారు. ఆమె గురించి తాను తప్పుగా మాట్లాడలేదని తాను మనస్ఫూర్తిగా నమ్ముతున్నానన్నారు. అయితే తాను మాట్లాడిన భాషలోని అంతరార్థం మీకు అర్థం కాలేదా అంటూ విలేకర్లను సూటిగా ప్రశ్నించారు. కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మాజీ సీఎం కరుణాకరన్ తండ్రి లాంటి వారని.. అలాగే దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇందిరా గాంధీ తల్లి లాంటి వారన్నారు. ఇది ఎవరు అవున్నన్నా కాదన్నా స్పష్టమని... అందులోభాగంగానే ఇందిరా గాంధీని మదర్ ఇండియా అని తాను పేర్కొన్నాన్నారు. మరోవైపు వరుసగా రెండో రోజు సైతం మాజీ ప్రధాని ఇందిరాగాంధీపై సురేశ్ గోపి ప్రశంసల జల్లు కురిపించారు. ఇందిరా గాంధీ తుదిశ్వాస విడిచే వరకు దేశ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. స్వాతంత్ర్య అనంతరం దేశ నిర్మాణంలో ఇందిరా గాంధీ అత్యంత కీలకంగా వ్యవహరించారని చెప్పారు. తుది శ్వాస విడిచే వరకు ఆమె ఈ విధంగానే వ్యవహరించారని కేంద్ర మంత్రి సురేశ్ గోపి గుర్తు చేశారు. భారతదేశ నిర్మాణంలో ఇందిర పాత్ర అత్యంత కీలకమన్నారు. త్రిశ్శూర్‌లోని కేరళ మాజీ సీఎం కరుణాకరన్ స్మారక మందిరాన్ని శనివారం సురేశ్ గోపి సందర్శించారు. ఆ క్రమంలో ఇందిరా గాంధీని మదర్ ఆఫ్ ఇండియా అని, కరుణాకరన్.. ధైర్యం గల పరిపాలకుడు అంటూ ఆయన అభివర్ణించారు. ఈ నేపథ్యంలో సురేశ్ గోపి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేరళలో బీజేపీ రెండు స్థానాలను గెలుచుకుంది. అందులో త్రిశ్శూర్ ఒకటి. ఈ స్థానం నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు. దీంతో తన కేబినెట్‌లో సహాయ మంత్రి పదవిని సురేశ్ గోపికి ప్రధాని మోదీ కేటాయించిన సంగతి తెలిసిందే.

జూన్ 30లోగా గనులు వేలం వేయాలి

తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సూచన

న్యూఢిల్లీ: తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఒక్క మినరల్ బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ వెల్లడించింది. జూన్ 30 నాటికి కనీసం ఆరింటికి వేలం పూర్తి చేయాలని సూచించింది. ఇప్పటికే రాష్ట్ర సర్కార్‌కు 11 బ్లాకుల జియాలాజికల్ నివేదికలను పంపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వీటిలో ఐదు ఇనుప ఖనిజం, ఐదు సున్నపురాయి, ఒకటి మాంగనీస్ బ్లాకు ఉన్నట్లు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర గనుల శాఖ పలుమార్లు గుర్తు చేసినప్పటికీ.. ఒక్క బ్లాక్‌ను కూడా వేలం వేయలేదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 30 నాటికి కచ్చితంగా కనీసం ఆరింటికి వేలం పూర్తిచేయాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్ర

ప్రతి ఒక్కరికీ కరాటే అవసరం

ప్రజాపక్షం/వెల్దండ : యుద్ధవిద్య కరాటే ప్రతి ఒక్కరికి తమ ఆత్మరక్షణకోసం ఎంతో అవసరమని రాష్ట్రపుడ్‌కమిషన్‌చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండమండలం కొట్రగ్రామంలో కరాటేమాస్టర్ నీరటికుమార్ పర్యవేక్షణలో శిక్షణపొందిన విద్యార్థులకు బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గోలిశ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బెల్టులు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలన్నారు. మాస్టర్ కుమార్ తన సొంతనిధులతో ఉచితంగా కరాటే నేర్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కొట్రగ్రామసేవా సమితి అధ్యక్షుడు రవీంద్రరావు, సీనియర్ పాత్రికేయులు నాగరాజుగౌడ్, శివరాణి, ఆంజనేయులు, వెంకటయ్య, సహదేవ్, జిఎస్ఆర్ నాయకులు చలిచీమల సతీష్ ఉన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : పెద్దపల్లిజిల్లాలో వేరేరాష్ట్రంనుండి వచ్చి ఇక్కడ ఉపాధికోసం రైస్‌మిల్లులో పనిచేస్తూ జీవనంగడుపుతున్న వ్యక్తి అభంశుభం తెలియని ఆరు సంవత్సరాల పసిపాపను తల్లిపక్కనే పడుకున్న పసిపాపను తీసుకెళ్లి అత్యాచారంచేసి హత్యచేసిన నిందితుడినివెంటనే ఉరి తీయాలని ఎఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈసంఘటన జరిగి ఇన్నిరోజులు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. వెంటనే నిందితుడిపై పోక్సోచట్టంప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తామని ఇలాంటి సంఘటనలు పునరావృత్తంకాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే ఆల

ప్రజాపక్షం/కొత్తకోట : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బోయ భాస్కర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతనికి బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రూ. 2 లక్షల చెక్కును కార్యకర్త భాస్కర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ , ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ అధికార ప్రతినిధి గాడిలా ప్రశాంత్ , మాజీ సర్పంచ్ పరమేష్ , మాజీ వార్డు మెంబర్ సురేష్ యాదవ్ , వెంకట్రాములు, బాలరాజు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ , బాలరాజు యాదవ్ , రమేష్ , బాలస్వామి, బాలన్న, వెంకటన్న, కొండన్న, కురుమూర్తి, రాముడు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం

ప్రజాపక్షం / వీపనగండ్ల : మండల పరిధిలోని కాల్వరాలలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కాశీనాథ్ కుటుంబ సభ్యులను కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. కాశీనాథ్ కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ , బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సర్దార్ , నాయకులు రవీందర్ రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

ఈద్-ఉల్-అజహాకు ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : బక్రీద్ ప్రత్యేక నమాజ్ ఈద్‌ఉల్‌అజహాకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని ఈద్గాలవద్ద ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని శ్రీపురంరోడ్డు ఈద్గావద్ద మున్సిపాలిటి ఆధ్వర్యంలో ఈద్గాకు కలర్స్‌తోపాటు పెండాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా వర్షంవస్తే ఇబ్బందులు కలగకుండా చిప్స్‌తోకూడిన దస్తును నేలపై పరుస్తున్నారు. ఉదయం 9గంటలకు నాగర్‌కర్నూల్ ఈద్గాలో ఈద్‌ఉల్‌అజహా ప్రత్యేక నమాజ్ ఉంటుంది. అదేవిధంగా ఒకవేళ వర్షంవచ్చి నమాజ్‌కు ఈద్గాలు అనువుగాలేకపోతే ఆయా గ్రామాలు పట్టణాలలోని మస్జిద్‌లలో నమాజ్ చదవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి ఈద్గావద్ద ఏర్పాట్లు చేస్తున్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ప్రజాపక్షం/కల్వకుర్తి : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో పలు ఈద్గాలవద్ద జరిగే ప్రార్థన కార్యక్రమాలు మొదటగా ఉదయం 8.45కి పాద ఈద్గా 9.00కి కొత్త ఈద్గాలలో ఎంఎల్ఏ కసిరెడ్డినారాయణ రెడ్డి హాజరుకానున్నారు. ఈకార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్ కోరారు.

భీమా ఫేజ్ 1 పంప్ హౌస్ నుండి నీటి విడుదల

ప్రజాపక్షం / కొత్తకోట : కొత్తకోట, మదనాపురం మండలాల శివార్లలోని భీమా ఫేజ్ 1 పంప్ హౌస్ నుండి అధికారులతో కలిసి దిగువకు నీటిని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భీమా ఫేజ్ 1 పంప్ హౌస్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురవడం వల్ల జూన్ నెలలోనే దిగువకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందుతుందని తెలియజేశారు. తదనంతరం సరళసాగర్ లిఫ్ట్‌కు మోటార్ అన్ చేసి సరళ సాగర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ , నరేందర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాలస్వామి, మసన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయేందిర బోయి

స్వాగతం పలికిన జిల్లా అధికారులు, ఉద్యోగులు

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా బి.విజయేందిర బోయి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు ఆర్‌బి అతిథి గృహం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, అదనపు ఎస్పి రాములు, ఆర్‌డిఓ నవీన్ స్వాగతం పలికారు. అనంతరం నేరుగా జిల్లా కలెక్టర్‌లో తన చాంబర్‌కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.మోహన్‌రావు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ, డిపిఆర్ఓ శ్రీనివాస్, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ డిడి పాండు, లీడ్ డిస్ట్రిక్టు మేనేజర్ భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్, రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ ఏ.నటరాజు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్‌కు పూలబొకేలు అందించి సాదరంగా కలిశారు. అనంతరం తాహసిల్దార్‌లతో కాన్ఫరెన్సు నిర్వహించారు. ధరణి పెండింగు దరఖాస్తులు సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు చేశారు.

పది ఫలితాల్లో మండల టాపర్లకు పారితోషకాలు

ప్రజాపక్షం/మల్దకల్ : జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పది ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు నగదు పారితోషికాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ లీడర్ శేషంపల్లి నర్సింహులు హాజరై మల్దకల్ మండల10వ తరగతిలో అత్యున్నత మార్కులు 10/10 సాధించిన విద్యార్థులు మండల టాపర్లకు విద్యా ప్రదాత శేషంపల్లి నర్సింహులు, ఎంఈఓ సురేష్ చేతుల మీదుగా మొదటి బహుమతి విజయ్ కృష్ణకు పదివేల నగదు, రెండవ బహుమతి పాల్వాయి భానుప్రియ 9.0 ఎనిమిది వేలు అమరవాయి భారతి 9.0 ఎనిమిది వేలు, మూడవ బహుమతి మల్దకల్ కేజిబివి పాఠశాల జి.మౌనిక 8.8 గ్రేడ్ 5000 వేలు నాల్గవ బహుమతి బూడిది వాణిశ్రీ 8.7 గ్రేడ్లకు కాను నగదు పారితోషకాన్ని అందజేసి శాలువాతో పాటుగా పూలమాలతో విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్య ప్రదాత శేషంపల్లి నరసింహులు మాట్లాడుతూ విద్య లేనివాడు వింత పశువు అన్నట్లుగా సమాజంలో చదువులేనివాడు కూడా సమాజాన్ని ఈదడం కష్టతరం అని అన్నారు. కాబట్టి విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి వారి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అన్నారు. మన తల్లిదండ్రులు మాలాంటి కష్టాలు బాధలు పడకూడదనే ఉద్దేశ్యంతో మిమ్మల్ని చదివిస్తున్న సమయంలో విద్యార్థులు సమయాన్ని వృదా చేయకుండా, చెడు వ్యసనాలకు బాని కాకుండా కష్టపడి చదువుకుని బోధన నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మల్దకల్ మండల ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు 20 ఏళ్లు కష్టపడి చదివినట్లైతే 80 ఏళ్లు సుఖంగా బ్రతకొచ్చని అన్నారు. ప్రస్తుత సమాజంలో చదువే ముఖ్యం, రెగ్యులర్‌గా బడికి వస్తే చదువులో కష్టమనేది వుండదు. ప్రభుత్వం లక్షలు పోసి విద్యార్థులను చదువుకోవడానికి అన్ని విధాల ఖర్చు పెడుతుంది. వీటిని విద్యార్థులు వినియోగించుకోవాలి. అదే విధంగా మానవతమూర్తులు శేషంపల్లి నర్సింహులు లాంటి వ్యక్తులు విద్యార్థులను ప్రోత్సాహించడానికి ఎందరో ఇలా ముందుకు వస్తారు. కాబట్టి సమయాన్ని వృదా చేయకుండా కష్టపడి చదువుకోవాలి. విద్యార్థులందరు కూడా మహనీయులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దలు శేషంపల్లి నర్సింహులు ఆశీస్సులు కూడా విద్యార్థులకు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంలు నరేష్, నరసింహస్వామి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ విజయలక్ష్మి , రిటైర్డు ఎంఈఓ స్వామి, పోస్టు ఆఫీసు రిటైర్డు బాల్‌రాజు, క్రాంతి కుమార్, లక్ష్మి నారాయణ, జాకీర్ హుస్సేన్, షకీల్, ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పూల రహదారి

ప్రజాపక్షం/మల్దకల్: జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని గద్వాలకు వెళ్లే రహదారిలో మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం టు అమరవాయి గ్రామం నుంచి తాటికుంట స్టేజి వరకు సుమారు పది కిలోమీటర్ల వరకు ఇరువైపులా ఉన్న హరితహరం చెట్లు అక్కడక్కడ మధ్యలో పూలు వేసి ఎర్రని రంగులో ఉన్న చెట్లకు ఎర్రపూలు పూసి ఉండడంతో రహదారి ఇరువైపులా రాకపోకలు చూస్తున్న ప్రయాణికులకు సుందరంగా ఆహ్లాదకరంగా మారింది. దీనికి తోడు పువ్వుల ప్రియులు నూతన దంపతులు చెట్ల ఉంటూ సెల్ఫి ఫోటోలు తీసుకుంటున్నారు. మండల పరిధిలోని పెద్దపల్లి, బుర్దిపాడు, అమరవాయి, సద్దలోనిపల్లి, మల్దకల్, శేషంపల్లి, తాటికుంట, నాగర్‌దొడ్డి గ్రామాల వారు ఆ రహదారిలో రాకపోకలు చేస్తున్న ప్రయాణికులు బాటసారులు, వాహనదారులు సెల్ఫీ ఫోటోలతో ఆహ్లాదకరంగా సుందరంగా రాకపోకలు కొనసాగిస్తున్నారు.

నామకరణ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు

ప్రజాపక్షం/మల్దకల్: జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని ఆదివారం హరిత హోటల్ నందు జములమ్మ దేవాలయం దగ్గర మల్దకల్ మండల పావనం పల్లి గ్రామం మాజీ సర్పంచు శారద జయరాములు మనుమడు నామకరణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ సర్పంచు శారద జయరాములు ఆహ్వానం మేరకు ప్రజాపక్షం రిపోర్టర్స్ శాంతిరాజ్, సత్యం, బుచ్చన్న, అనంత జ్యోతి సీఈఓ తిరుమల్ హాజరై చిన్నారిను దీవించి శుభాకాంక్షలు తెలిపారు.

సల్మాన్ ఇంటిపై కాల్పుల ఘటన... కొత్త కేసు

రాజస్తాన్‌లో ఒకరి అరెస్టు

ముంబై : ఏప్రిల్‌లో ఇక్కడ బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ నివాసం వెలుపల కాల్పులు జరిపిన కేసులో ముంబై పోలీసులు కొత్త కేసు నమోదు చేసి, నేరపూరిత బెదిరింపు ఆరోపణలపై రాజస్తాన్‌కు చెందిన ఒకరిని అరెస్టు చేసినట్లు ఆదివారం ఒక అధికారి తెలిపారు. నిందితుడిని రాజస్తాన్‌లోని బుండీకి చెందిన బన్వరీలాల్ లతుర్‌లాల్ గుజర్ (25) గా గుర్తించినట్లు క్రైం బ్రాంచ్ అధికారి తెలిపారు. 'లారెన్స్ బిష్ణోయ్, గోల్డీ బ్రార్, ఇతర ముఠా సభ్యులు నాతో ఉన్నారు. సల్మాన్ ఖాన్ క్షమాపణలు చెప్పనందున నేను చంపబోతున్నాను' అని గుజర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోను అప్‌లోడ్ చేసినట్లు ఆరోపించినట్లు అధికారి వివరించారు. రాజస్తాన్‌లోని ఒక రహదారిపై నిందితుడు వీడియో తీసి తన ఛానెల్‌లో అప్‌లోడ్ చేశాడు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, దర్యాప్తు కోసం రాజస్తాన్‌కు ఒక బందాన్ని పంపామని, అది నిందితుడిని పట్టుకున్నదని, ముంబైలోని సైబర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారి తెలిపారు. 'నిందితుడైన గుజార్‌కి ఇంతకు ముందు నేర నేపథ్యం ఉందా లేదా అని మేము పరిశీలిస్తున్నాం. 506(2) (నేరమైన బెదిరింపులకు శిక్ష), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) చట్టంలోని నిబంధనలతో సహా భారత నేర శిక్షాస్మృతిలోని సంబంధిత సెక్షన్ల కింద అతన్ని అరెస్టు చేశారు. ఇంకా విచారణ జరుగుతోంది' అని అధికారి చెప్పారు. ఏప్రిల్ 14 తెల్లవారుజామున ఇక్కడి బాంద్రా ప్రాంతంలోని సల్మాన్ ఖాన్ నివాసం వెలుపల ఇద్దరు మోటార్ బైక్‌పై వచ్చిన వ్యక్తులు అనేక రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ కేసులో మొత్తం ఆరుగురిని అరెస్టు చేశారు. వారిలో ఒకరైన అనుజ్ థాపన్ మే 1న పోలీసు లాకప్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వేరే కేసులో సల్మాన్ ఖాన్‌పై దాడికి కుట్ర పన్నినందుకు హర్యానాకు చెందిన బిష్ణోయ్, గోల్డీ బ్రార్ గ్యాంగ్‌లకు చెందిన వ్యక్తితో సహా ఐదుగురిని నవీ ముంబై పోలీసులు అరెస్టు చేశారు. లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని సబర్మతి సెంట్రల్ జైలులో వేరే కేసులో ఉన్నారని, అతని కస్టడీని కోరుతూ ముంబై పోలీసులు కోర్టును ఆశ్రయించనున్నట్లు అధికారులు తెలిపారు. కెనడాలో ఉన్నట్లు భావిస్తున్న అతని సోదరుడు అన్మోల్‌ను కాల్పుల కేసులో వాంటెడ్ నిందితుడిగా చూపారు.

ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా

ఎంఎల్ఏ కసిరెడ్డినారాయణరెడ్డి

ప్రజాపక్షం/వెల్దండ : మండలపరిధిలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీ తుంకిబండతండాకు చెందిన వడ్త్యావత్‌గోపాల్ అనారోగ్యానికిగురై ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2,60,000ల ఎల్ ఓసి చెక్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఎంఎల్ఏ నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏఆపద వచ్చిన అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కేశమల్లకృష్ణ, ప్రవీన్‌నాయక్, అనిల్‌కుమార్, రాజు నాయక్, రాజేష్‌నాయక్, పంతునాయక్ ఉన్నారు.

ప్రమాదభరితంగా కల్వర్టు

ప్రజాపక్షం/వంగూర్ : వంగూర్ మండలకేంద్రంనుండి డిండి చింతపల్లి ప్రధాన రహదారి విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర్లోరోడ్డు వెడల్పులో భాగంగా కొత్త కల్వర్టు నిర్మించారుకాని పాత కల్వర్టు తొలగించడం మర్చిపోయారు దీంతో ద్విచక్రవాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. కాంట్రాక్టర్లలో పమా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖ అధికారులు స్పందించి పాత కల్వర్టును తొలగించి ప్రమాదాలను నివారించాలని ద్విచక్రవాహనదారులు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/వెల్దండ : మండలపరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి కిష్టప్ప ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్‌పార్టీ యువనాయకుడు గండికోటరాజు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రామచందర్, శివ, శోభన్‌బాబు, సిరిగిరి రామచంద్రయ్య, గోవింద్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బదావత్ సంతోష్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బదావత్ సంతోష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఐఎఎస్‌ల బదిలీలలోభాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బదావత్‌సంతోష్ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీఅయిన సందర్భంగా ఆదివారం ఉదయం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్‌గా బదావత్ సంతోష్ బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్‌ను కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వెల్దండ తహసీల్దార్ రవికుమార్, కలెక్టర్ సిసిలు, వ్యక్తిగత సిబ్బంది ఖాజామైనోద్దిన్, గౌతమ్‌లు పూలబొకేతో స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన కలెక్టర్ బదావత్ సంతోష్ క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ బదావత్‌సంతోష్‌ను ఉదయ్‌కుమార్ పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తావద్దగల శ్రీభక్తలక్ష్మి నరసింహ్మస్వామివారి 6వ వార్షిక బ్రహ్మోత్సవాలలోభాగంగా ఆదివారం సుదర్శనహోమం కన్నులపండుగగా నిర్వహించారు. ఉదయం గణపతిపూజ లక్ష్మి నరసింహ్మస్వామి హవణము, మంగళహారతి, తీర్థప్రసాదవితరణ కార్యక్రమాలతో రెండోరోజు కార్యక్రమాలు కన్నులపండుగగా ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక ధర్మకర్త కాశింశెట్టి విజయలక్ష్మి స్వామివారి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆధ్యాత్మికధార్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం పద్మాలయ ఆచార్య ఆధ్వర్యంలో పార్వతి కల్యాణంపై హరికథ కార్యక్రమాన్ని పార్వతీ కల్యాణ మహోత్సవకావ్యాన్ని కళ్లకుకట్టినట్లు వివరించారు. హరికథ కావ్యం భక్తులను పరవశింపచేసింది. ఈనెల 17న శ్రీభక్త లక్ష్మి నర్సింహ్మస్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త కాశింశెట్టి విజయలక్ష్మి స్వామి తెలిపారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని ఆమె కోరారు.

సమస్యలు పరిష్కరించేందుకు కృషి

ప్రజాపక్షం/నాగారం: కాలనీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సుచిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చుక్కల నాగరాజు,జి కుమార్, సభ్యులు చైర్మన్‌ను మద్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రఘుపతిరెడ్డి,రాంప్రసాద్,వీరసర్వర్‌కార్ యాదవ్,హరినారాయణరెడ్డి,జి నరేష్,లక్ష్మణ్‌రావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

ప్రజాపక్షం/తాండూరు: బక్రీద్ పర్వదినాన్ని తాం దూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి బ క్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజలలో పెంపొందిస్తుందన్నారు. సకల మత విశ్వాసాలను, సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వం సుభిక్షమైన పాలనను కొనసాగిస్తుందన్నారు. అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుశాంతులతో వర్ధిల్లాలని ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి ఆకాంక్షించారు.

వికారాబాద్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో అన్ని రంగాలలో జిల్లాను అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు , ప్రజలు ,ప్రజా ప్రతినిధులు అందరి సహకరంతో వికారాబాద్ జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ,ఆర్‌డిఓ వాసు చంద్ర ,శ్రీనివాస్‌లు ,అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన ఉద్యమకారులు

ప్రజాపక్షం/శామీర్‌పేట :తెలంగాణ రాష్ట్ర మాజి సిఎం కేసిఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో ఉమ్మడి శామీర్‌పేట మండలానికి చెందిన మలిదశ ఉద్యమకారులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను మాజి సిఎం కేసిఆర్ అభినందించారు. మీ పోరాట స్ఫూర్తి అభినందనీయమని చెప్పారు. అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం మాజి సిఎం కేసిఆర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు పల్లె సీతారాములుగౌడ్, రాములునాయక్, నర్సింగ రావు, శంకర్, యాదగిరి, హరిశంకర్, సురేష్, రవీందర్, పవన్ ముదిరాజ్, మహేందర్,రమేష్, ప్రబాకర్,అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గడ్డకింది అంజయ్య

ప్రజాపక్షం/తాండూరు: కోట్‌పల్లి మార్కెట్ కమిటి నూతన చైర్మన్‌గా పెద్దేముల్ మాజీ జడ్పీటిసి గడ్డకింది అంజయ్యను నియమిస్తూ వ్యవసాయ కోపరేటివ్ శాఖఉత్తర్వులు జారి చేసింది. కోట్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన చైర్మన్‌గా అంజయ్యను, వైస్ చైర్మన్‌గా సాయిని నారాయణరెడ్డితో పాటు 16మంది డైరక్టర్‌లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. గత వారం రోజుల క్రితం స్థానిక ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి మార్కెట్ కమిటికి సంబంధించిన కమిటి సభ్యుల పేర్లను ప్రభుత్వానికి నివేదించిన విషయం తెలిసిందే. దీని గాను అగ్రికల్చర్ కోపరేటిన్ డిపార్ట్మంట్ కార్యదర్శి యు. రఘునందన్‌రావు ఆదివారం కోట్ మార్కెట్ కమిటి నూతన కమిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డిలు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన తాండూరు ఎంఎల్ఏ బుయ్యని మనోహరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయుకుండా ఎంఎల్ఏ సహకారం కోట్ పల్లి మార్కెట్ కమిటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

ఘనంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ పట్టాణ అధ్యక్షుని ఆర్థ సుధాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ హజరై జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. సుధాకర్‌రెడ్డి పద్మనాభ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అర్చకులు శాలువతో సత్కరించారు. అనంతరం బజేఆర్ చౌరస్తాలో గజమాలతో సత్కరించారు. అనంతరం అయన నివసంలో నాయకుల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

19న ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డికి పౌరసన్మానం

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :వికారాబాద్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యాకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండ బాలకృష్ణారెడ్డి గార్డెన్ లో ఈ నెల 19 న ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అభినందనలు ,పౌర సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయటకు నిర్ణయించడమైనది. ఈ కార్యక్రమనికి బిజేపి పార్టీ నాయకులు కార్యకర్తలు ,ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమంన్ని విజయవంతం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, విజయభాస్కర్‌రెడ్డి వికారాబాద్ నియోజకవర్గం కోఆర్టినేటర్ వడ్లనందు , పాండుగౌడ్ , శిరీష ,ఎంపిటిసి శ్రీకాంత్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమ విద్యార్థులకు సాయం

ప్రజాపక్షం/మల్కాజిగిరి: రామకృష్ణాపురం శక్తినగర్‌లోని అనాథాశ్రమంలోని విద్యార్థినీ విద్యార్థులకు కాంగ్రెస్ సీనియర్ నేత పిట్టల నాగరాజు ఆదివారం అల్పాహారం, ఉచితంగా పెన్నులు, పుస్తకాలు సేవా దృక్పథంతో అందచేసారు. నేటి బాలరే రేపటి పౌరులని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన తీరులో సాయం చేస్తూ ఉండాలని ఆయన కోరారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ఎన్‌డిఎ ప్రభుత్వం

హక్కుల సాధనకై కార్మికులు ఐక్యతగా పోరాడాలి

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్‌రాజ్

ప్రజాపక్షం/తాండూరు: కేంద్రంలోని ఎన్‌డిఎ మోది ప్రభుత్వం కార్మీ వ్యతిరేక విధానాలకు పాల్పండుతుందని, కార్మీకుల హక్కులను సాదించే వరకు పోరాటం చే యాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్‌రాజ్ అన్నారు. ఎఐటియుసి వికారాబాద్ జిల్లా 2వ మహాసభలు తాండూరు పట్టణంలోని గగారాణి పంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఎఐటియుసి నాయకులు బాలశం కర్, భూపతి, పి నర్సిములు అధ్యక్షతన ఆదివారం జరిగిన ఎఐటియుసి మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ మాట్లాడుతూ కార్మీక వ్యతిరేక విధాలను అవలంభిస్తున్న కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్‌కు వ్యతిరేకంగా కార్మీకులు పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. కేంద్రంలోని ఎన్‌డిఎ మోది ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కోడ్‌లను అమలు చేసి కార్మీకులకు హక్కులు లేకుండా చేస్తుందని దుయ్య బట్టారు. అట్టి కోడ్‌ల రద్దు కోరకు కా ర్మీకులందరు ఐకమత్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్మీకుల హక్కుల సాధన కోసం పనిచేస్తున్న ఎఐటియుసిని జిల్లాలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎఐటియుసి దేశవ్యాప్తంగా 24జాతీయ సమ్మెలు నిర్వహించిదన్నారు. దేశంలో లాల లజపతిరాయ్ ఆద్వర్యాన మొదటి సారిగా ఎఐటియుసి 44చట్టాలను సాధించిందని గుర్తు చేశారు. ఈ మహాసభలో లేబర్ కోడ్‌లను రద్దు చేసిన 44చట్టాలను అమలు చేయాలని, పెన్నా యాజమాన్యం మార్పును వ్యతిరేకించాలని, సిసిఐలో కాంట్రాక్టు కార్మీలకు గ్రాంటు చెల్లించాలని, తొమ్మి ది సంవత్సరాలు పైబడిన కార్మీకుల ప్రమోషన్ కల్పించాలని, కార్మీకులకు గ్రాంటులు, ఇఎస్ఐ చెల్లింపుల విషయంలో సిసిఐ యాజమాన్యం బాధ్యత వాహించాలని, కార్మీకులకు ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు నిర్వహించాలని తీర్మాణించారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి పండిత్, జిల్లా కార్యదర్శి రవిందర్, ఉపాధ్యక్షులు హే మంత్‌కుమార్, వంశీకృష్ణ, వెంకటేశం ,కార్మీకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల భాగస్వామ్యం లేని ప్రజావేదిక

కూలీలు లేకుండానే ఉపాధిహామీ రికార్డుల పరిశీలన

రెండు గ్రామపంచాయతిల్లో తేలిన

రూ. 50 వేలు తిరిగి చెల్లించాలి

ప్రజాపక్షం/శామీర్‌పేట :మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో బాగంగా శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో 5వ విడత సామాజిక తనికీలో ఉపాధిహామీ కూలీలు, ప్రజల బాగస్వామ్యం లేకుండానే అధికారులు రికార్డుల తనిఖి చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల బహిరంగ సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం తూతూ మంత్రంగా నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ప్రజలను, ఉపాధి కూలీలను బాగస్వామ్యం చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. ఈ నెల 18న కూలీల బహిరంగ సభను నిర్వహిస్తామని పత్రికా ప్రకటనలు ఇచ్చిన అధికారులు ఆదివారం సెలవు దినం రోజున రికార్డుల తనిఖి చేపట్టారు. దీంతో ప్రజలకు, కూలీలకు సమాచారం లేకపోవడంతో సభకు ఎవరు రాలేదు. కార్యదర్శులు, పిఆర్ ఎఈ, ఉపాధిహామికి చెందిన సిబ్బందితో రికార్డుల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో మమతబాయి మాట్లాడుతూ శామీర్‌పేట మండలంలోని పది గ్రామపంచాయతిల్లో తేది 01/04/2023 నుంచి 31/03/2024 ఈ సంవత్సర కాలంలో ఉపాధిహామీ పథకం పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ పనులకు గాను కూలీలకు రూ.35,64,183 మేరకు ఖర్చయ్యిందని చెప్పారు. ఇట్టి కూలీల డబ్బులు కూలీల ఖాతాల్లోకి జమ అయ్యిందా లేదా అనే విషయాలపై అధికారులు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారని చెప్పారు. లాల్‌గడిమలక్‌పేట, యాడారం గ్రామాల్లో ఉపాధి హామీ జాబ్‌కార్డులు ఒకరిపై ఉంటే మరొకరిపై రికార్డు చేయడంతో జరిగిన తప్పును రికార్డుల్లో గుర్తించి రూ. 50,662 లు గ్రామపంచాయతి కార్యదర్శులు చెల్లించాలని ఇట్టి విషయం రికార్డుల తనిఖిల్లో తేలిందని కార్యదర్శులను అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అనితలాలి, ఓంబెడ్స్‌మెన్ గోపాల్‌కిషన్‌రావు, ఈసి సూర్య, టిఎలు ఖాదీర్, పద్మ, కార్యదర్శి శ్రీనివాస్, పిఆర్‌ఎఈ శ్రీనివాస్‌రెడ్డి, బిల్ కలెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అదనంగా సిటీ బస్సులు

కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: ప్రయాణీకుల సౌకర్యార్థం నాచారం పారిశ్రామిక ప్రాంతాలతో పాటు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంతాలకు అదనంగా సిటీ బస్సులను అందుబాటులోకి తీసుకొని వచ్చామని కుషాయిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్రకాంత్ తెలిపారు. నాచారం పారిశ్రామిక ప్రాంతాలలో పని చేసే ఉద్యోగులు, కార్మికుల సౌకర్యం కోసం 117M నంబరుతో నూతన రూట్ ప్రతి రోజు కుషాయిగూడ నుండి ఉదయం 6.10 నిమిషాలకు ప్రారంభమై మల్లాపూర్, మానిక్‌చంద్ పోస్ట్ ఆఫీస్ మీదుగా ఉప్పల్ చేరుకొంటుందని, మరియు ఉప్పల్ నుండి ఇదయం 6.10 నిమిషాలకు అదే రూట్‌లో బయలు దేరి కుషాయిగూడ చేరుకొంటుందని, ఈ సర్వీసులు ప్రతి 20 నిమిషాలకు ఒక సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. దీంతో పాటు ఈసిఐఎల్ నుండి అంతాయిపల్లిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొనే ప్రయాణీకుల కోసం 242DM నంబరుతో మరో సర్వీసును అదనంగా ప్రారంభిస్తున్నామని డిపో మేనేజర్ తెలిపారు. ఈ సర్వీసు ఈసిఐఎల్ నుండి ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు, 3 గంటలకు అదనంగా బండ్లగూడ కీసర, యాద్గార్‌పల్లి క్రాస్ రోడ్, తిమ్మాయిపల్లి మీదుగా కలెక్టర్ కార్యాలయం చేరుకొని అక్కడి నుండి దొంగల మైసమ్మ వరకు నడుస్తాయన్నారు. ఇదే రూట్‌లో తిరుగు ప్రయాణంగా మధ్యాహ్నం 2, 4 గంటలకు దొంగల మైసమ్మ ప్రాంతం నుండి బయలు దేరి ఈసిఐఎల్ చేరుకొంటుందన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/మల్కాజిగిరి: మౌలాలి డివిజన్‌లోని భరత్‌నగర్‌లోని అతి పురాతన మహంకాళి అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణ పనుల నిమిత్తం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ తమ వంతు రెండో దఫా సాయంగా మరో రూ.50 వేల నగదును దేవాలయ కమిటీ సభ్యులు రాజేష్ యాదవ్ తదితరులకు ఆదివారం అందచేసారు. కార్పొరేటర్ కుటుంబం గతంలో ఆలయ పునర్నిర్మాణం కోసం మొదటి దఫాగా రూ. 77 వేలు అందించారు.

కాప్రాలో మెగా మెడికల్ క్యాంపు

ప్రజాపక్షం/చర్లపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా ఏఎస్ రావు నగర్ ఆధ్వర్యంలో కాప్రా నేతాజీ నగర్ అశోక్ ఎన్‌క్లేవ్ వద్ద ఉచిత మెగా హెల్త్ క్యాంపును క్లబ్ అధ్యక్షులు కంతేటి విజయకుమార్ ప్రారంభించారు.ప్లానెట్ ఆప్టికల్స్ వారు కంటి పరీక్షలు, పద్మసాయి డెంటల్ వారు డాక్టర్ దినేష్ దంత పరీక్షలు,డాక్టర్ కాత్యాయిని జనరల్ పరీక్షలు,డాక్టర్ చాముండేశ్వరీ శారీరక పరీక్షలు,ఎస్‌కె డయాగ్నస్టిక్ వారు బిపి,షుగర్,రక్త పరీక్షలు,డాక్టర్ వినీత గైనిక్ పరీక్షలు మొత్తం 150 మందికి పరీక్షలు నిర్వహించారు.10 మందికి ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్యాంపు అథ్లెటిక్ నందిని,క్లబ్ సభ్యులు వరప్రసాద్,చందన రాజు,ఆర్‌పి సేథ్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన కందుల శ్రీనివాస్

ప్రజాపక్షం/శామీర్‌పేట : శామీర్‌పేట మండలం అలియబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మేడ్చల్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఆదివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కైర యాదగిరి, అల్లం శ్రీనివాస్‌ల ఆద్వర్యంలో ఈటెల నివాసానికి తరలిన నాయకులను ఎంపి ఈటెల రాజేందర్ సాదరంగా ఆహ్వానించారు. బిజెపి కండవా కప్పి బిజెపిలో చేరినందుకు కందుల శ్రీనివాస్‌ను ఈటెల అభినందించారు. తుమ్మ వివేకానంద్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత బాధ్యత ప్రజలదే

కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్

ప్రజాపక్షం/మల్కాజిగిరి: పరిసరాలు, పార్కులు, నివాసిత ప్రాంతాల పరిశుభ్రత కాపాడుకోవటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాల్సిందేనని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ సూచించారు. ఆదివారం నాడు ఆయన ఎంటమాలజీ సిబ్బంది శివ, గురుభూషణ్, అజయ్‌లతో పాటు సఫిల్‌గూడ చెరువు, పార్కు ప్రాంతాలను సందర్శించారు. అక్కడ వాకింగ్ కోసం వచ్చిన సీనియర్ సిటిజన్‌లతో మాట్లాడి సమస్యలేవైనా ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు.అనంతరం చెరువు వద్ద గుర్రపు డెక్క, తీసివేత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము నివసించే పరిసర ప్రాంతాల్లో స్థానికులు చెత్తాచెదారాలను ఇష్టారాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ పడేస్తూ అపరిశుభ్రతకు కారకులవుతున్నారని, చెత్తను తొలగించేది జిహెచ్ఎంసి సిబ్బందే అని అనుకోవటం పొరబాటని సూచించారు. చెత్తాచెదారాలను నిర్ణీత ప్రాంతాల్లో పడేయాలని, ప్రతి ఇంటికి వచ్చే చెత్తను తీసుకొని వెళ్లే సిబ్బందికి అప్పచెప్పాలన్నారు. అదే విధంగా సఫిల్‌గూడ చెరువు, పరిసర ప్రాంతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత తమదే అన్నారు. చెరువు ప్రాంతాల్లో పాడైపోయిన దేవుడి బొమ్మలను పడేయటం తగదన్నారు.

వైద్య చికిత్సల కోసం సిఎం రిలీఫ్ పండ్

ప్రజాపక్షం/మల్కాజిగిరి: ఆర్థిక భారంతో చికిత్సకు నోచుకోలేని ఓ వ్యాధిగ్రస్తుడికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద లక్షన్నర రూపాయల ఆర్థిక సహాయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి బుధవారం అందించారు. మౌలాలి డివిజన్ మారుతీనగర్ ప్రాంతానికి చెందిన శ్రీధర్ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ వైద్యులకు చూపించుకోగా శస్త్ర చికిత్సలకు భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని తెలిపారు. చిన్నా చితకా పనులతో కుటుంబాన్ని పోషించుకొనే అతడి వైద్యం కోసం ఇబ్బందులు తలెత్తడటంతో ఆర్థిక సాయం కోసం స్థానిక ఎమ్మెల్యేను సంప్రదించి సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ధరఖాస్తు చేసుకొన్నాడు. ఈ మేరకు అతడి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1.5 లక్షల రూపాయల చెక్కును బోయనపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహేష్, రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. మల్కాజిగిరి నియోజకవర్గంలో నివసించే ప్రజలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కోసం తనను సంప్రదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

మౌలాలి డివిజన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించాలి

మేయర్‌కు కార్పొరేటర్ వినతి

ప్రజాపక్షం/మల్కాజిగిరి: మౌలాలి డివిజన్‌లో ప్రత్యేక నిధులను కేటాయించటం ద్వారా గతంలో ఆగి పోయిన అభివృద్ధి పనులు కొనసాగించటంతో పాటు కొత్త పనులు చేపట్టాలని మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి కి వినతిపత్రం సమర్పించారు. దీనదయాల్‌నగర్ ప్రాంతంలో వరద నీటి ముంపు సమస్యను పరిష్కరించాలని, ఆర్టీసీ కాలనీ ప్రాంతంలో తవ్వి వదిలేసిన రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరారు. దీంతో పాటు విగ్నేశ్వర్‌నగర్, డీమార్ట్ రోడ్, ద్వారకామయి కాలనీ, పి సూర్య నగర్, ఆండాళ్ నగర్, గాయత్రినగర్, ఎంజె కాలనీ, సాయినాథపురం, షఫీ నగర్ లాంటి పలు ప్రాంతాల్లో 34 అంతర్గత రోడ్లకు నిధులు ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యల కోసం పాటు పడే ప్రజాప్రతినిధులు కోరే సమస్యలకు తాను అన్ని వేళలా సహకరిస్తానని మేయర్ హామీ ఇచ్చారు.

ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/శామీర్‌పేట:మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామానికి చెందిన జడ్‌పి ఉన్నత పాఠశాల 1997/98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కీసర మండలం చీర్యాలలోని శుభం గార్డెన్‌లో పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. అలాగే 2009/2010 విద్యా సంవత్సరంలో ఉద్దెమర్రి జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులు మూడుచింతలపల్లి మండలం కేశవరంలోని సూపర్‌సంగీత్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలో చేసినఅల్లరి చిల్లరి పనులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఇన్ని రోజులుగా కలుసుకోని తమ స్నేహితులు ఒక్కసారిగా చాల ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను గుర్తుచేసుకున్నారు. స్నేహితుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, కిరన్‌రెడ్డి, శంకర్, కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడ

సౌత్ ఆఫ్రికాపై భారత్ ఘన విజయం!

సౌతాఫ్రికాతో సొంతగడ్డపై జరుగుతున్న మూడు వన్డేల సిరీస్లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. బెంగళూరు వేదికగా ఆది వారం జరిగిన తొలి వన్డేలో సమష్టిగా రాణించిన టీమిండియా 143 పరుగుల భారీ తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. బ్యాటింగ్లో స్మృతి మంధాన (127 బంతుల్లో 12 ఫోర్లు, సిక్సో 117) శతక్కొట్టగా.. బౌలింగ్లో స్పిన్నర్లు ఆశా శోభనా(4/21), దీప్తి శర్మ(2/10) నిప్పులు చెరిగారు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. స్మృతి మంధాన శతకానికి తోడుగా దీప్తి శర్మ(48 బంతుల్లో 3 ఫోర్లతో 37 నాటౌట్), పూజా వస్త్రాకర్(42 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. 99 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును మంధాన తన సూపర్ బ్యాటింగ్తో ఆదుకుంది. దీప్తి శర్మతో 6వ వికెట్కు 81 పరుగులు.. పూజా వస్త్రాకర్తో ఏడో వికెట్కు 58 పరుగులు జోడించి భారీ స్కోర్ అందించింది. సౌతాఫ్రికా బౌలర్లలో అయాబోంగా ఖాక(3/47) మూడు వికెట్లు తీయగా.. మసబట క్లాస్(2/51) రెండు వికెట్లు పడగొట్టాడు. అన్నేరీ డెర్క్సెన్, నోంకులెకో మ్లబా, షాంగేస్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన సౌతాఫ్రికా 37.4 ఓవర్లలో 122 పరుగులకు ఆలౌటైంది. సునే లూస్(33), మరిజన్నే కాప్(24), సినాలో జఫ్టా(27 నాటౌట్) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ లారా వోల్వార్డ్(4), తజిమ్ బ్రిట్స్(18), అన్నెక్ బోచ్(5), అన్నేరి డెర్క్సన్(1), షాంగేస్(8) తీవ్రంగా నిరాశపరిచారు. భారత బౌలర్లలో ఆశా శోభనా, దీప్తి శర్మలతో పాటు రేణుకా సింగ్, పూజా వస్త్రాకర్, రాధా యాదవ్ తలో వికెట్ తీసారు.

ఆ ఇద్దరిపై వేటు.. మ్యాచ్ విన్నర్ రీఎంట్రీ!

సూపర్ 8లో ఆడే భారత తుది జట్టు ఇదే!

టీ20 ప్రపంచకప్ 2024లో హ్యాట్రిక్ విజయాలతో సూపర్8కు అర్హత సాధించిన టీమిండియా.. తొలి మ్యాచ్ను అఫ్గానిస్థాన్తో ఆడనుంది. జూన్ 20న బార్బోడస్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. లీగ్ దశలో ఐర్లాండ్, పాకిస్థాన్, అమెరికాను ఓడించిన టీమిండియా గ్రూప్ఏ టాపర్గా సూపర్ 8లోకి అడుగుపెట్టింది. కెనడాతో జరగాల్సిన ఆఖరి మ్యాచ్లో వర్షం కారణంగా రద్దయ్యింది. సూపర్8లో టీమిండియా.. ఆస్ట్రేలియా, అఫ్గానిస్థాన్తో పాటు బంగ్లాదేశ్/నెదర్లాండ్స్తో తలపడనుంది. జూన్ 20న బ్రిడ్జ్టౌన్లోని కెన్సింగ్టన్ ఓవల్ మైదానంలో అఫ్గానిస్థాన్తో తొలి మ్యాచ్ ఆడనుంది. లీగ్ దశలో న్యూయార్క్లో తాత్కలికంగా నిర్మించిన నాసా కౌంటీ క్రికెట్ స్టేడియంలోని డ్రాప్ ఇన్ పిచ్లపై టీమిండియా మూడు మ్యాచ్లు ఆడింది. నాలుగు మార్పులతో టీమిండియా.. బ్యాటింగ్కు ప్రతికూలంగా ఉన్న విక్సె కష్టంగా విజయాలు అందుకుంది. అయితే సూపర్ 8 మ్యాచ్లు వెస్టిండీస్ వేదికగా ఆడనుంది. అక్కడి పిచ్లపై స్పిన్నర్ల ఆధిపత్యం కొనసాగనుంది. ఈ క్రమంలోనే టీమిండియా తమ కాంబినేషన్లో నాలుగు మార్పులు చేసే అవకాశం ఉంది.

స్పిన్నర్లు రాజ్యమేలే బార్బోడస్ మైదానంలో తమ స్పిన్ అస్త్రం కుల్దీప్ యాదవ్ను బరిలోకి దించనుంది. అతను అర్ష్దీప్ సింగ్ లేదా మహమ్మద్ సిరాజ్ స్థానంలో బరిలోకి దిగే అవకాశం ఉంది.

కోహ్లీకి డిమోషన్..

అలాగే ఓపెనర్గా ఆడిన విరాట్ కోహ్లీని మూడో స్థానంలోకి డిమోట్ చేయనుంది. ఓపెనర్గా యశస్వి జైస్వాల్ను బరిలోకి దించనుంది. రోహిత్ శర్మతో కలిసి అతను ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. జైస్వాల్ కోసం రవీంద్ర జడేజా లేదా అక్షర్ పటేల్లో ఒకరు వేటుకు గురికానున్నారు. ఫామ్లో లేని జడేజానే పక్కన పెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గత మూడు మ్యాచ్లో అతను ఒక్క వికెట్ కూడా తీయలేదు. బ్యాటింగ్లోనూ దారుణంగా విఫలమయ్యాడు.

శివమ్ దూబేకు ఛాన్స్..

శివమ్ దూబే మాత్రం తుది జట్టులో కొనసాగనున్నాడు. స్పిన్ బౌలింగ్ను అతను సమర్థవంతంగా ఆడగలడు. మిడిల్ ఓవర్లలో అఫ్గాన్ స్పిన్నర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించేందుకు శివమ్ దూబేను జట్టులో కొనసాగించనున్నారు. అమెరికాతో మ్యాచ్లో అతను కీలక ఇన్నింగ్స్ ఆడిటప్పుడు వచ్చాడు. అంతేకాకుండా అతను ఎక్స్ట్రా బౌలింగ్ ఆప్షన్గా టీమిండియాకు ఉపయోగపడనున్నాడు.

భారత తుది జట్టు(అంచనా) వర్సెస్ అఫ్గానిస్థాన్: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్.

రీల్

అజిత్ 'విడా ముయార్చి'పై

ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చిన అర్జున్!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ చివరిసారిగా యాక్షన్ డ్రామా తునివులో కనిపించాడు. ప్రస్తుతం ఈ స్టార్ నటుడు గుడ్ బ్యాడ్ అగ్లీ షూటింగ్లో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రాన్ని టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యాంక్రోల్ చేస్తోంది. ఈ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల కానుంది. అయితే తమిళ స్టార్ హీరో అజిత్ నటిస్తున్న విడా ముయార్చి విడుదల కావాల్సి ఉంది. యాక్షన్ కింగ్ అర్జున్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం కి సంబందించిన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అజ్బజాన్లో ఈ నెలలో షూటింగ్ను పునఃప్రారంభిస్తామని ఆయన తెలిపారు. విడా ముయార్చి పూర్తిగా భిన్నంగా ఉంటుంది, ప్రస్తుతానికి నేను చాలా విషయాలు వెల్లడించలేను అని అర్జున్ చెప్పాడు. కోలీవుడ్ మీడియాలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ సినిమా ఈ ఏడాది దీపావళికి విడుదల కానుంది. మగిజ్ తిరుమేని దర్శకుడు. ఓటిటి ప్లాట్ఫారమ్ నెట్ఫ్లిక్స్ ఈ అజిత్ నటించిన డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తోంది. రవిచందర్ స్వరాలు సమకూరుస్తున్నారు.

1.5 మిలియన్ వీడియోస్తో

సూసేకి సాంగ్కు సెన్సేషన్ రెస్పాన్స్

ఐకాన్ స్టార్ హీరో అలు అర్జున్ ప్రధాన పాత్రలో, స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ పుష్ప 2 ది రూల్. ఈ చిత్రం ను ఆగస్ట్ 15, 2024 న వరల్ వైడ్గా భారతీయ ప్రధాన భాషల్లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే సూపర్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్, టైటిల్ సాంగ్లకు అద్దిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం నుండి రిలీజైన ది కపుల్ సాంగ్ (సూసేకి) సెన్సేషన్ రెస్పాన్స్ను సొంతం చేసుకుంటుంది. ఈ సాంగ్కి 1.5 మిలియన్కి పైగా రీల్స్ మరియు షారట్స్ వచ్చాయి. ఇది సెన్సేషన్ రెస్పాన్స్ అని చెప్పాలి. పుష్ప ది రైజ్ చిత్రంలోని పాటల మాదిరిగానే, ఈ చిత్రంలోని పాటలకు కూడా ఇదే రేంజ్ రెస్పాన్స్ రావడం విశేషం. సోషల్ మీడియాలో పుష్పరాజ్ ప్రభంజనం కొనసాగుతుంది అని చెప్పాలి. రష్మిక మందన్న హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాసిల్, అనసూయ భరద్వాజ్, ధనంజయ, సునీల్, రావు రమేష్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై గ్రాండ్గా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



'గేమ్ ఛేంజర్' నుండి బిగ్ అనౌన్స్మెంట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా అంజలి అలాగే కియారా అద్వానీ హీరోయిన్స్గా మావెరిక్ దర్శకుడు శంకర్ షేప్ అవుట్ చేస్తున్న అవైటెడ్ భారీ చిత్రం గేమ్ ఛేంజర్. మరి ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రం కోసం అభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తుండగా ఇప్పుడు టాలీవుడ్ లో మారుతున్నా పరిస్థితులతో రిలీజ్ డేట్ కోసం అంతా ఎదురు చూస్తున్నారు. చరణ్ తో ఉన్న ప్రతి టాప్ హీరో సినిమాల రిలీజ్ డేట్ లు కూడా క్లారిటీ వచ్చేసాయి. అంతెందుకు తన ఆర్ఆర్ఆర్ కో స్టార్ ఎన్టీఆర్ నటిస్తున్న దేవర చరణ్ సినిమా కంటే ఎంతో ఆలస్యంగా మొదలైనప్పటికీ అప్పుడే రిలీజ్ డేట్ కూడా ఫిక్స్ చేసేసుకొని వచ్చేస్తుంది. కానీ ఇంకా గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడు అనేది ఎవరికీ క్లారిటీ లేదు. అయితే ఇప్పుడు ఫైనల్ గా ఈ బిగ్ అప్డేట్ అతి త్వరలోనే మేకర్స్ రివీల్ చేస్తున్నట్టుగా వినిపిస్తుంది. ఇక దీనిపై అఫీషియల్ క్లారిటీ త్వరలోనే రానుంది. ప్రస్తుతానికి ఈ చిత్రం అక్టోబర్ లేదా డిసెంబర్ రిలీజ్ అంటూ పుకార్లు వినిపిస్తున్నాయి. మరి చూడాలి ఎప్పుడు వస్తుంది ఏంటి అనేది.

గురితప్పిన అస్త్రాలు.. పనిచేయని శస్త్రాలు..

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో కనీసం 400 స్థానాలను కైవసం చేసుకొని, అద్భుతాలు సృష్టిస్తామనుకున్న బిజెపి, ప్రధాని నరేంద్ర మోదీ ఆశలు నెరవేరలేదు. లోక్సభలో సాధారణ మెజారిటీ కూడా సీట్లను కైవసం చేసుకోలేక, టిడిపి, జెడియు వంటి మిత్రపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో బిజెపి సమీక్షించుకోవాలి. ప్రధాని నరేంద్ర మోదీ తన వైఫల్యాలను సమీక్షించుకొని, సరిదిద్దుకోక తప్పదు. అయితే, గత పదేళ్ల కాలంలో, సర్వం తానే అన్న చందంగా వ్యవహరించి, ఏకపక్ష నిర్ణయాలతో ముందుకెళ్లిన మోదీ తన వైఖరిని మార్చుకుంటారా అన్నది ప్రశ్న. నిజానికి సార్వత్రిక ఎన్నికలకు ముందే 'హ్యాట్రిక్ విజయం'పై ఆయనకు నమ్మకం పోయినట్టు స్పష్టమవుతునే ఉంది. 2014, 2019 లోక్సభ ఎన్నికల్లో కనిపించిన ఉత్సాహం, దూకుడు కనిపించలేదు. అందుకే, నిర్మాణం పూర్తికాకుండానే అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్టను జరిపించేశారు. ఈ చర్యను వివిధ రాజకీయ పార్టీలేకాదు.. వివిధ హిందూ ధార్మిక సంస్థలు సైతం వ్యతిరేకించినప్పటికీ పట్టించుకోలేదు. మరోసారి మత అస్త్రాన్ని ప్రత్యర్థి పార్టీలపైకి విసిరారు. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే, దేశ సంపదను, ఆదాయాన్ని ముస్లింలకు కట్టబెట్టి, హిందువులకు ఉత్తచేతులు చూపుతుందని భయపెట్టే ప్రయత్నం చేశారు. కానీ, ఆ ఆరోపణలు ఏవీ ఓటర్లను ప్రభావితం చేయలేకపోయాయి. మతం కార్డుగానీ, విద్వేష ప్రసంగాలుగానీ గట్టెక్కించలేకపోయాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో మోదీ బృందం పదేళ్ల కాలంలో తిరుగులేని ఆధిపత్యాన్ని చెలాయించింది. హిందూ జాతీయవాద రాజకీయాలు దేశంలో మరింత బలంగా పాతుకుపోయేలా ప్రయత్నించింది. మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొ డుతున్నారని, మానవ హక్కులను కాలరాస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు చాలాకాలంగా ఆరోపిస్తున్నాయి. మీడియాలో సింహభాగాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న బిజెపి ప్రభుత్వం, అసత్యాలను, అర్ధ సత్యాలను విస్తృతంగా ప్రచారం చేసుకుంది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ఆయనను ఆవిష్కరించడంలో 'గోదీ మీడియా' సఫలమైంది. కానీ, వాస్తవాలను మరుగుపరచి, అద్భుతాలు సృష్టిస్తున్నామని ఎంతో కాలం ప్రజలను భ్రమింపచేయడం అసాధ్యమని రుజువైంది. అప్పటి వరకూ ప్రశ్నించిన గొంతుకలను అణచివేస్తూ, ఉద్యమాలను తొక్కిపడుతూ సాగిన పాలనపై అసంతృప్తి జ్వాలలు ఎగసిపడ్డాయి. పరిస్థితిని గమనించిన బిజెపి అయోధ్య రాముడిని ముందుకు తీసుకొచ్చినా ఫలితం లేకపోయింది. ఫైజాబాద్ నుంచి బిజెపి అభ్యర్థి లల్లూ సింగ్పై సమాజ్వాది పార్టీ అభ్యర్థి అవదేష్ ప్రసాద్ 54,567 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయోధ్య ఈ నియోజకవర్గం పరిధిలోకే వస్తుంది. రామాలయం పేరుతో దశాబ్దాల తరబడి రాజకీయ లబ్ధిని పొందిన బిజెపి మరోసారి అదే అస్త్రాన్ని ఎంచుకున్నప్పటికీ, ప్రజలు వాస్తవాన్ని గ్రహించారు. అందుకే 400 లక్ష్యం నుంచి దూరంగా నెట్టేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు టిడిపి, జెడియు వంటి మిత్ర పక్షాల మద్దతు అవసరమైన పరిస్థితులు కల్పించారు. ఈ నైతిక ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటారా? లేక గతంలో మాదిరిగానే మొండిగా ముందుకెళ్లి, మరిన్ని చిక్కులు కొనితెచ్చుకుంటారా అన్నది ఆసక్తి రేపుతున్న అంశం.

అరుంధతి రాయ్, షౌకత్ హుస్సేన్పై కేసు ఎత్తివేయాలి

ఎపి, తెలంగాణ మానవ హక్కుల ఫోరం, జిఎఎస్ఎస్ ఒడిశా డిమాండ్

విశాఖపట్నం: ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్తో పాటు కశ్మీర్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్పై ఉపా చట్టం కింద చర్యలకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతులివ్వడాన్ని మానవ హక్కుల ఫోరం (ఎపి, తెలంగాణ), గణతంత్రిక్ అధికార్ సురక్ష సంఘటన్ (జిఎఎస్ఎస్, ఒడిశా) ఒక ప్రకటనలో ఖండించాయి. ఇద్దరు రచయితలపై కేసును తక్షణమే ఎత్తివేయాలని హెచ్ఆర్ఎఫ్ ఎపి, తెలంగాణ సమన్వయ కమిటీ సభ్యుడు వీఎస్ కృష్ణ, జిఎఎస్ఎస్ ఒడిశా ప్రధాన కార్యదర్శి దేబా రంజన్ డిమాండ్ చేశారు. 2010 నాటి కేసులో అరుంధతి రాయ్, షౌకత్ హుస్సేన్పై ఉపా చట్టంలోని సెక్షన్ 13 కింద చర్యలు తీసుకోవడం కక్షసాధింపు చర్యగా పేర్కొన్నారు. అసంతృప్తి స్వరాల అణచివేత, విమర్శకులను నేరస్తులుగా పరిగణించడం దశాబ్ద కాలంగా కేంద్రప్రభుత్వానికి పరిపాటైందని విమర్శించారు.

సుప్రీంకోర్టు కమిటీతో 'నీట్'పై దర్యాప్తు

కేంద్ర ప్రభుత్వానికి కపిల్ సిబల్ డిమాండ్

న్యూఢిల్లీ: ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన వైద్య విద్యా కోర్సులకు ప్రవేశ పరీక్ష నీట్ యుజిలో చోటు చేసుకున్న అవకతవకలపై సుప్రీం కోర్టు నియమించే బృందంతో దర్యాప్తు చేయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేంద్ర మానవ వనరుల శాఖ మాజీ మంత్రి కపిల్ సిబల్ డిమాండ్ చేశారు. అంతేగాక, భవిష్యత్తులో ఈ పరీక్షను నిర్వహించేందుకు అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చలు, సంప్రదింపులు జరగాలని ఆయన పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్రానికి సూచించారు. నీట్పై ఇంత గందరగోళం నెలకొన్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ స్పందించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నీట్ పరీక్ష పై అన్ని రాష్ట్రాల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో తప్పనిసరిగా ఈ అంశాన్ని సభలో లేవనెత్తాలని అన్ని రాజకీయ పార్టీలను ఆయన కోరారు. అయితే, ప్రస్తుతం ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందువల్ల, నీట్ అంశం చర్చకు రాకపోవచ్చని సిబల్ అనుమానం వ్యక్తం చేశారు. కానీ, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా, పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు అవసరమైన విధివిధానాలపై చర్చ జరిగితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. నీట్ వంటి వివిధ ప్రవేశ పరీక్షలను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఎ) విఫలమైందని, అవినీతి జరిగిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయని సిబల్ అన్నారు. గుజరాత్లో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలు ఎంతో కలవరానికి గురి చేస్తున్నాయని చెప్పారు. ఆ రాష్ట్రంలోని ఒకే సెంటర్లో పరీక్షలు రాసిన ఆరుగురు అభ్యర్థులకు ఆలిండియా నంబర్ వన్ ర్యాంక్ రావడాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తాజా పరిణామాలను గత యుపిఎ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం జరుగుతున్నదని, కొంత మంది ఉద్దేశపూర్వకంగా నిందలు వేస్తున్నారని సిబల్ అన్నారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) ఆధ్వర్యంలోని డైరెక్టర్లు 2010లోనే నీట్ నిబంధనలు రూపొందాయని గుర్తు చేశారు. ఈ సంస్థ కేంద్ర ఆరోగ్యశాఖ పరిధిలోకి రాదన్న విషయాన్ని విమర్శలు చేసే వారు గుర్తుంచుకోవాలని అనాల్సిరు. 'ఎంసిఐ అనేది విద్యాశాఖ కిందకు వస్తుంది. అందుకే, అప్పట్లో హెచ్ఆర్డి మంత్రిగా పని చేసిన నాకు దానితో ఎలాంటి సంబంధం లేదు' అని స్పష్టం చేవారు. ఐఎంసి చట్టం 1956 స్థానంలో, ఎన్ఎంసిఎ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం 2019లో ఆమోదించిందని సిబల్ అన్నారు. అందులోని సెక్షన్ 14లో నీట్ ప్రస్తావన ఉందన్నారు. అక్టోబర్ 29, 2020లో సుప్రీం కోర్టు కూడా ఈ చట్టాన్ని సమర్థించిందని చెప్పారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే, గత యుపిఎ ప్రభుత్వానికి నీట్ పరీక్షా విధానాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమవుతుందని చెప్పారు. నీట్ పరీక్షల్లో అవకతవకలు అనేది ఏ ఒక్క రాష్ట్రానికో పరిమితం కాలేదని, దేశ వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితే నెలకొందని సిబల్ ఆరోపించారు. నీట్పై సిబిఐతో విచారణ జరిపిస్తే, అధికారులకు అనుకూలంగా వ్యవహరించే అవకాశాలు ఉన్నందున, సుప్రీం కోర్టుతో ఒక కమిటీని ఏర్పాటు చేయించి, దర్యాప్తును పూర్తి జరిపించాలని కోరారు.

పరీక్షల్లో అవకతవకలపై కేంద్రం సీరియస్: ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ: 'నీట్ పరీక్షల విషయంలో తలెత్తిన వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించారు. పరీక్షల్లో కొన్ని అవకతవకలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. సుప్రీంకోర్టు సిఫారసు మేరకు 1,563 మంది విద్యార్థులకు తిరిగి పరీక్షలు నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చామన్నారు. రెండు ప్రాంతాల్లో అవకతవకలు వెలుగుచూశాయని, ఈ విషయం ప్రభుత్వం సీరియస్గా తీసుకుంటుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తాను భరోసా ఇస్తునట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తమ పనితీరును చాలా మెరుగుపరచుకోవాల్సి ఉందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఎన్టిఎ ఉన్నతాధికారులు దోషులుగా తేలినప్పటికీ వారిని సైతం విడిచిపెట్టేది లేదని చెప్పారు. దోషులెవరైనా వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. నీట్ పరీక్షను గత మే ఐదో తేదీన దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో నిర్వహించగా, 24 లక్షల మంది హాజరయ్యారు. ఈ నెల 14న ఫలితాలు వెలువడతాయని అంచనా వేసినప్పటికీ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన జూన్ 4వ తే దీన ఫలితాలను ప్రకటించారు. పరీక్ష పేపర్లు దిద్దడం ఇంతకుముందే పూర్తి కావడంతో ఫలితాలను విడుదల చేశారు. అయితే, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రం ముందుగానే లీక్ అయిందని, పలు చోట్లు అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఎంబీబీఎస్, ఇతర కోర్సులలో అడ్మిషన్ కోసం పరీక్షలు రాసిన 1,563 మంది అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం, ఎన్టీఏ గత గురువారం విన్నవించాయి. కాగా, 'నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఇప్పటికే కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పపట్టింది. ఈ విషయంలో మోదీ మౌనాన్ని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఫోరెన్సిక్ దర్యాప్తు మాత్రమే లక్షలాది మంది యువ విద్యార్థుల భవిష్యత్తును కాపాడగలదని పేర్కొంది.

జమ్మూకశ్మీర్లో శాంతిభద్రతలపై ఉన్నతస్థాయి సమావేశం

అధ్యక్షత వహించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదులు తెగబడి, దాడులు చేస్తూ, కాల్పులు జరుపుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం ఆదివారం ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. కేంద్ర ఆర్థిక మంత్రి అమిత్ షా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. జమ్మూకశ్మీర్లో శాంతిభద్రతలను పరిరక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉగ్రవాద అణచివేత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సమావేశం నిర్ణయించినట్టు తెలుస్తోంది. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పిటిఐ ఇచ్చిన వార్తాకథనం ప్రకారం, ఉగ్రవాదం అణచివేతను వేగవంతం చేయడానికి అమిత్ షా మార్గదర్శకాలు జారీ చేశారు. ఈనెల 29 నుంచి అమర్నాథ్ యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించినట్టు తెలుస్తోంది,. లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొననున్న కారణంగా, అక్కడ తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా అమిత్ షా సమీక్ష నిర్వహించారని సంబంధిత వర్గాలు పిటిఐకి తెలిపాయి, అంతర్జాతీయ సరిహద్దుల్లో బలగాల మోహరింపు, చొరబాటు యత్నాలు తిప్పికొట్టడం, ఉగ్రవాద నిర్మూలనా కార్యకలాపాలపై అమిత్ షా అధికారులతో చర్చించారు. గత నాలుగు రోజుల వ్యవధిలోనే, జమ్మూకశ్మీర్లో వరుస ఉగ్రదాడులు జరగడంతో, ఇప్పటికే అమిత్ షా, భారత భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తదితరులతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. దాని కొనసాగింపుగా అమిత్ షా నిర్వహించిన సమావేశంలో అజిత్ ధోవల్, మనోజ్ సిన్హాతోపాటు ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఇలావుంటే, ఇటీవల యాత్రికుల బస్సుపై కాల్పులు జరిపింది తామేనంటూ పాకిస్తాన్కు చెందిన లష్కరే తొయిబాకు బినామీగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) ప్రకటించుకుంది. భవిష్యత్తులో మరిన్ని దాడులు జరుపుతామని హెచ్చరించింది. దీనితో నాలుగు రోజుల వ్యవధిలోనే జమ్మూకశ్మీర్లో వరుస ఉగ్రదాడులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అక్కడి పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ.. హోం మంత్రి అమిత్ షా, ఎన్ఎస్ఏ అజిత్ డోభాల్, జమ్మూకశ్మీర్ ఎల్జీ మనోజ్సిన్హాలతో ఇటీవల సమీక్ష జరిపారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదం నిర్మూలనకు పూర్తి స్థాయిలో శక్తిసామర్థ్యాలను వినియోగించాలని ప్రధాని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు చర్యలను ముమ్మరం చేయనున్నారు. అమిత్ షా అధ్యక్షత జరిగిన సమావేశంలో అజిత్ డోభాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం రోజునే యాత్రికులే లక్ష్యంగా పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడి సంచలనం సృష్టించింది. ఈ దారుణానికి పాల్పడింది తామేనంటూ పాకిస్థాన్కు చెందిన లష్కరే తొయిబాకు ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించుకుంది. భవిష్యత్తులో మరిన్ని దాడులకు పాల్పడతామని హెచ్చరించింది. ఫలితంగా భద్రతా దళాలు అడుగడుగునా పహారా మరింత కట్టుదిట్టం చేసి, గాలింపు చర్యలు చేపట్టాయి.

లోక్సభలో ఆరు దశాబ్దాల కనిష్టానికి ముస్లింల ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ: లోక్సభలో ఈసారి ముస్లింల ప్రాతినిధ్యం ఆరు దశాబ్దాల కాలంలోనే కనిష్టానికి పడిపోయింది. దేశంలో ముస్లిం జనాభా సుమారు 15 శాతం ఉండగా, ప్రస్తుత 18వ లోక్సభలో వారి వాటా కేవలం 4.4 శాతం మాత్రమే. అంటే, 543 మంది సభ్యుల్లో 24 మంది మాత్రమే ముస్లింలు ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం రెండో అతిపెద్ద